తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 10+4 వెల: 6.50




INDOSOL™

Indosol Solar Pvt. Ltd.
A Subsidiary of
SHIRDI SAI ELECTRICALS LTD.

Corporate office: Galaxy by Auro Realty, 16th Floor, A Wing, Opp: IKEA, Rayadurgam, HYDERABAD - 500081, TELANGANA
Email : contact@indosolsolar.com Contact : 091547 13338 www.indosolsolar.com



మంగళవారం కడప మహానాడులో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, అచ్చెన్నాయుడు తదితరులు

# ఎపిలో చోటులేదు

>> రాష్ట్రంలో నేరస్తులకు చోటు ఉండదని, అవినీతిపై పోరాడిన పార్టీ తమదేనన్నారు. తమ పోరాట ఫలితంగానే ఓబులాపురం మైనింగ్‌లో అవినీతికి పాల్పడిన వారికి జైలుశిక్ష పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వ అవినీతిపై పారదర్శకంగా విచారణ జరుగుతోందని, శిక్ష ఆలస్యం కావచ్చు కాని అక్రమార్కులు తప్పించుకోలేరని సిఎం స్పష్టం చేశారు. తమ పార్టీ బిసిలకు ఎప్పటినుంచో వెన్నుదన్నుగా ఉందని వారు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి తాము తీసుకొచ్చామన్నారు. అందువల్లనే అనేక పార్టీలు బిసిలను గుర్తించడం ప్రారంభించాయని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే అనేక కీలక నిర్ణయాలలో తెలుగుదేశం పాత్ర ఉందని, ఆంధ్రప్రదేశ్ ఈ రోజు ఆలోచించే విధానాలు దేశం రేపు ఆలోచిస్తుందనేది అనేక మార్లు రుజువైందని చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలకు నమ్మకం కలిగించామని, అందువల్లనే పెట్టుబడులు భారీగా వస్తాయని సిఎం చెప్పారు.

కార్యకర్తల పోరాటం వల్లే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కేశారని, అంతేకాక అక్రమ కేసులు పెట్టి హింసించారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుజాతి అభివృద్ధి కోసమే టిడిపి పనిచేస్తుందని, కార్యకర్తల కష్టానికి గౌరవం గుర్తింపు ఇచ్చి సంక్షేమాన్ని అందిస్తామని బాబు భరోసా ఇచ్చారు. వాట్సాప్ గవర్నెన్స్ ఒక గేమ్ చేంజర్‌గా సిఎం అభివర్ణించారు. వచ్చే ఆగస్టు 15నుండి మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసిలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని పేర్కొన్నారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం ఉండాలని దీనికి మహానాడు వేదిక కావాలని ఆకాంక్షించారు. లక్ష్యాన్ని సాధించే వరకు రాష్ట్రాన్ని తెలుగు జాతిని నెంబర్ 1గా చేస్తామని అన్నారు. సంక్షోభం తెలుగుదేశానికి కొత్తకాదని ఆయన అభిప్రాయ పడ్డారు. గత ఎన్నికల్లో కడపలో 10కి 7 సీట్లు గెలిచామని వచ్చే ఎన్నికల్లో కడపలో క్లీన్ స్వీప్ చేయాలని నేతలను దిశానిర్దేశం చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, కార్యకర్తలు అధికారులు న్యాయం చేయక పోతే వారికి శాఖాపరమైన చర్యలుతప్పవని హెచ్చరించారు. దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని కేంద్రానికి సూచించినట్లు చంద్రబాబు తెలిపారు. డిజిటల్ కరెన్సీ వచ్చాక పెద్దనోట్ల అవసరంలేదని వాటి రద్దుతోనే అవినీతిని అరికట్టగలమని సిఎం చంద్రబాబుపేర్కొన్నారు. మంత్రులు లోకేష్, హోంమంత్రి అనిత, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పార్థసారధి, సవిత, బిసి జనార్ధన్‌రెడ్డి, కేంద్ర మంత్రులు చంద్రశేఖర్, రామ్మోహన్‌నాయుడు, స్థానిక ఎమ్మెల్యేలు పుత్తా చైతన్యరెడ్డి, మాధవిరెడ్డి తదితరులతో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన



తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన పౌరవిమానయాన శాఖ**

మహానాడు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహానాడులో తొలిసారి డిజిటల్ ఫార్మేట్‌లో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. నందమూరి కుటుంబాలకు సంబంధించిన విషయాలను తెలియజేసే విధంగా పొటోలను ప్రదర్శించారు. అదేవిధంగా యువగళం పాదయాత్ర విషయాలను కూడా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. నందమూరి తారక రామారావు జీవిత చరిత్ర విశేషాలు పుస్తకాలతోపాటు ఆయన అసెంబ్లీలో ప్రసంగించిన ముఖ్యమైన ఘటనలను పుస్తకాలను కూడా ప్రదర్శనలో పెట్టారు. ఎగ్జిబిషన్‌ను తిలకించిన అనంతరం రక్తదాన, వైద్య శిబిరాలను ప్రారంభించి అనంతరం రక్తదానం చేసిన వారి వద్దకు వెళ్లి అభినందించారు.

**కార్యకర్తలక అండగా ఉంటాం : మంత్రి అచ్చెనాయుడు**

పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని, ఆ పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికలో మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు రాష్ట్రాల ప్రగతి కోసం తెలుగుదేశం కృషి చేస్తోందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకే తెలుగు దండు కదం తొక్కిందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ తమ పార్టీ భవిష్యత్తు అని ఆకాంక్షించారు.

**అలుపెరగని శ్రామికుడు సిఎం చంద్రబాబు : పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్**

ముఖ్యమంత్రి అలుపెరగని శ్రామికుడని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కొనియాడారు. మహానాడులో మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నిలబడి ధైర్యంగా పోరాడారని కితాబునిచ్చారు. కార్యకర్తలు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. యుగవళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని కార్యకర్తలకు సూచించారు.

**కడప గడపలో పసుపు తోరణం : కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు**

గత 43 ఏళ్లుగా కార్యకర్తలు పసుపు చొక్కాలు ధరించి పార్టీకి అండగా ఉన్నారని, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అభిప్రాయపడ్డారు. కడప మహానాడులో ఆయన మాట్లాడుతూ 2022 ఒంగోలులో జరిగిన మహానాడు కార్యకర్తలకు ధైర్యం ఇచ్చిందని గుర్తు చేశారు. 2023 రాజమండ్రిలో జరిగిన మహానాడు యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తల నినాదాలతో మారుమోగిందని గుర్తు చేశారు. కార్యకర్తలు కష్టపడి ప్రజలతో మమేకమై దేశచరిత్రలో ఎన్నడూ లేని విధంగా 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని కొనియాడారు. కడప నగరం అంతా పసుపు తోరణంగా మారిందని తెలిపారు.

# తీరు మారాలి

>> జనం ఎలా ఉంటుందన్నారు.

**ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే..?**

టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు సైతం భారీగా ఉండటంపై ఈ సందర్భంగా చర్చించారు. వాస్తవంగా వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఇంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ధరల నియంత్రణ కూడా చేపట్టాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్‌లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోను గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని ఉప ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ధరలు తగ్గితే ప్రేక్షకుల సంఖ్యా పెరుగుతుంది, తద్వారా పన్ను ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ అంశంపై పన్నుల శాఖతో పరిశీలన చేయించాలన్నారు. థియేటర్లలో తాగునీటి ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ అనేవి యజమానులు కనీస బాధ్యతలని, వాటిని పాటించేలా స్థానిక సంస్థలు చూసుకొంటాయన్నారు.

**సినిమా హాళ్ల బంద్ నేపథ్యంపై**

తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం తదితర అంశాలు ఈ కార్యక్రమంలో చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలోకూడా విచారణ చేయించాలని పవన్ కల్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనకగల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్లు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నటులను కావచ్చు, దర్శకులనుకావచ్చు...బెదిరింపు ధోరణిలోదారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగిం చాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని విషయాన్ని తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలికి, నిర్మాతల మండలికి, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, దర్శకుల సంఘాలకు తెలియచేయాలన్నారు. అదే విధంగా ఎపి ప్రభుత్వం తీసుకురాదలచిన కాంప్రహెన్సివ్ ఫిలిం డెవలప్మెంట్ పాలసీలో సినిమా రంగం అభివృద్ధికి సూచనలను కూడా తెలుగు సినిమా రంగంలోని సంఘాలు, మండళ్ల నుంచి స్వీకరించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# నా తెలుగు కుటుంబం పేరిట 6 శాసనాలు

>> మాట అనలేదు. నా తల్లి ఎంత ఆవేదన చెందారో కళ్లారా చూశానని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారు.

సమాజంలో ఆడవాళ్లను చులకనగా మాట్లాడారు. అవమానించిన వారి పరిస్థితి ఎమైంది. అర్థమైందా రాజా అంటూ లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అధికారం కొత్తకాదు, ప్రతిపక్షం కొత్తకాదు. తెలుగుదేశం పార్టీ తెలుగుజాతి కోసం పుట్టిన పార్టీ అన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అన్నారు. తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాంటివన్నారు. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రానికి మంచి చేస్తాం. 2029లో ప్రజలే తీర్పిస్తారన్నారు. ఇందులో భాగంగా ఆయన పార్టీ తరఫున ఆరు శాసనాలను విడుదల చేశారు. వీటిపై చర్చించి మహానాడు చివరి రోజు ఆమోదంచ బోతుందన్నారు. వీటిలో కొన్ని కీలక అంశాలున్నాయన్నారు. టిడిపి అంటేనే పేదల పార్టీ అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరు శాసనాలను ప్రతిపాదించారు. ఇందులో మొదటిది తెలుగుజాతి విశ్వఖ్యాతి, రెండవది యువగళం, మూడోది స్త్రీశక్తి, నాలుగవది పేదల సేవలో సోషల్ రీఇంజినీరింగ్, ఐదవది అన్నదాతకు అండగా, ఆరవది కార్యకర్తలే అధినేత, ఈ ఆరు శాసనాలపై ఇవాళ, రేపు చర్చిస్తారని అనంతరం వీటిని ఆమోదిస్తూ చివర్లో తీర్మానిస్తారని తెలిపారు. జాతి కోసం పుట్టిన ఏకైకపార్టీ తెలుగుదేశం మంత్రి లోకేష్ అన్నారు. తమకు అధికారం కొత్తకాదని, ప్రతిపక్షం కొత్తకాదని కార్యకర్తలకు తెలిపారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ కూడా మారాలన్నారు. 58 మంది మొదటిసారిగా గెలిచిన ఎమ్మెల్యేలు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. మెగా డిఎస్సీ ద్వారా 16347 మంది కొత్త ఉపాధ్యాయులు రాబోతున్నారని విద్యాశాఖ మంత్రి లోకేష్ తెలిపారు. రాజకీయ నేతలు భాష మార్చుకోవాలని లోకేష్ నేతలకు సూచించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి పాడుపడుతుందన్నారు. 2029లో జరగబోయే ఎన్నికలలో ప్రజలు ఎవరిని గెలిపించాలో, ఎవరిని ఓడించాలో వారే నిర్ణయిస్తారన్నారు. రెడ్‌బుక్ పేరు చెబితే చాలా మంది హడల్ పోతున్నాం న్నారు. కొందరు అడవుల్లోకి వెళితే కొందరు బాత్‌రూంలో, మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారన్నారు. విఆర్ఎస్ఎ కంపెనీకి ఎకరం 99 పైసలకు ఇచ్చామని నిరూపిస్తే నా పదవికి రాజీనామా చేస్తానని వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. జగన్ తీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వం పరిశ్రమలను తరిమేస్తే టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చేదానికి తీవ్ర కృషి చేస్తుందన్నారు.

కడపలో స్టీల్ ఫ్యాక్టరీకి జిందాల్ కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. మరికొద్ది రోజుల్లో స్టీల్ పరిశ్రమ పనులు ప్రారంభం అవుతాయన్నారు. టిడిపి జాతీయ అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేసన్ విడుదల చేశామన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ స్వీకరణ జరుగుతుందని, అనంతరం రేపు నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్తం బలం గొప్పదని లోకేష్ అన్నారు. పసుపుజెండా దించకుండా పోరాడే కార్యకర్తలే నాకు స్ఫూర్తి అన్నారు. ముఖ్యమంత్రి పదవికి అంత తొందర లేదని, చంద్రబాబు యంగ్ అండ్ డైనమిక్ అని ఆయన ఇంకా యువనాయకులే అన్నారు. దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరని, సేవ చేసేందుకు పదవులకు సంబంధం లేదన్నారు. అధికారంలోకి వచ్చాము కాబట్టి అంతా బాగుందనడం సరికాదు, క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళితేనే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి లోకేష్ అన్నారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: శ్రీ వణుకూరి త్రిమూర్తులు, తండ్రి : వి. సత్యం, డి.నెం. 15-115, హనుమాన్ నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, ఎన్ఆర్ పేట, ఏలూరు - 534006.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.20-06-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.19-06-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.22,38,108/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ముప్పై ఎనిమిది వేల నూట ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.20.06.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు (చెల్లింపులు ఏవైనా ఉన్నచో మినహాయించబడును) వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.25.08.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.31-08-2023న (సాక్షి : ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు హాన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.20-06-2023 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

ఏలూరు జిల్లా, ఏలూరు డివిజన్, ఏలూరు మండలం, కత్తెవు వీధి, డివిజన్ టి.ఎస్.నెం.1500, మున్సిపల్ సి-వార్డు నెం.11 వద్ద 170 చ॥గ॥ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.6422/2016, తేది.06.07.2016 ప్రకారం శ్రీ వణుకూరి త్రిమూర్తులు, తండ్రి : సత్యం గారికి చెందినది. ఆస్తికి హద్దులు : తూర్పు : దారి స్థలం, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, పడమర : ఖండవల్లి శాంతయ్య & దానం సరళ గార్ల నివాస స్థలం, ఉత్తరం : చిన్నం రాజా రత్నం గారి నివాస స్థలం.

తేది: 23-05-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: శ్రీమతి మైలవరపు వెంకట కనక దుర్గ లక్ష్మి, భర్త : ప్రభాకరరావు, ఇ.నెం. 6బి-270/బి, పోనంగి రోడ్డు, సథరన్ వీధి, పెద్దమ్మవారి గుడి దగ్గర, ఏలూరు, ఏలూరు జిల్లా - 534002. శ్రీ మైలవరపు బెస్టర్ రామ ఈశ్వర్, తండ్రి : ప్రభాకరరావు, ఇ.నెం. 6బి-270/బి, పోనంగి రోడ్డు, సథరన్ వీధి, పెద్దమ్మవారి గుడి దగ్గర, ఏలూరు, ఏలూరు జిల్లా - 534002.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.10-10-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 09-10-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.42,19,887/- (అక్షరాల నలభై రెండు లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.10.10.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు (చెల్లింపులు ఏవైనా ఉన్నచో మినహాయించబడును) వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.15.12.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.21-12-2023న (సాక్షి : ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు హాన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.10-10-2023 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

ఏలూరు జిల్లా, ఏలూరు డివిజన్, ఏలూరు, ఏలూరు మండలం, వెంకటాపురం గ్రామ పంచాయితీ, స్వర్ణాంధ్ర నగర్, రెవెన్యూ గ్రామం, బ్లాక్ నెం.3, ప్లాట్ నెం.57, డి.నెం. 11-58 దగ్గర, ఆర్.ఎస్.నెం.561/1 లోని 286 చ॥గ॥ల విస్తీర్ణంలో క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన నివాస భవనం నిర్మించుటకు ప్రతిపాదించబడినది కానీ ఆర్‌సిసి స్తంభాల వరకు నిర్మాణం పూర్తయినది. ఈ ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.13331/2021, తేది.10.12.2021 ప్రకారం శ్రీమతి మైలవరపు వెంకట దుర్గ లక్ష్మి, భర్త : ప్రభాకరరావు గారికి చెందినది. ఆస్తికి హద్దులు : తూర్పు : ఇతరుల ఆస్తి, దక్షిణం : ప్లాట్ నెం.58, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.56.

తేది: 26-05-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## పరీక్షలను ఎదుర్కొన్న ప్రతిసారి టిడిపి విజేతగానే నిలిచింది -సిఎం చంద్రబాబు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు దేశం మహాపండుగ మహానాడు సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులకు పార్టీ అధినేత"ఎక్స్" వేదికగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తుంగ తరంగంలా ఎగసిపడే ఉత్సాహం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతమన్నారు.. ఉరకలేసే యువత తెలుగుదేశం ఆస్తి. తరతరాల తెలుగు ఖ్యాతిని జగద్విదితం చేయడం తెలుగు దేశం పవిత్ర కర్తవ్యం. ప్రపంచ దేశాల్లో తెలుగు వారు ఎక్కడ ఉన్నా ఆ దేశానికే తలమానికంగా మారాలనేది మన సంకల్పం. అందుకే మనం నిరంతరం శ్రమిస్తున్నాం. తెలుగుదేశం పరీక్షల్ని ఎదర్కొన్న ప్రతిసారి విజేతగానే నిలిచింది. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విశ్వరూపం సందర్శనం చరిత్రలో నిలిచిపోతుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న తొలి మహానాడును కడపలో నిర్వహిస్తున్నాం. మహానాడు సందర్భంగా ప్రజా సేవకు పునరంకిత మవుతూ యువగళంకు ప్రాధాన్యతనివ్వాలని అన్నదాతకు అండగా నిలవాలని కోరుతున్నా. స్త్రీ శక్తికి పెద్దపీట వేయాలని పేదలో సేవలో నిరంతరం శ్రమించాలని తెలుగు జాతి విశ్వఖ్యాతి లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణ ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.



## రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీఆర్ అవార్డు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్స్ రే.. సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్‌కు ఎన్టీ రామారావు అవార్డు లభించింది. మొగల్ రాజపురంలోని ..సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ఈనెల 31 సాయంత్రం అవార్డు బహుకరించనున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరి, బోడి ఆంజనేయ రాజు ఒక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగువారి ఖ్యాతిని నలు దిశలా వ్యాప్తిచేసిన, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి ఉత్సవంలో భాగంగా ఈఅవార్డు బహుకరణ జరుగుతుంది. తెలుగుచలన చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా దక్షిణ భారతంలో రాజేంద్రప్రసాద్ ప్రసిద్ధడు. 1977లో బాపు-రమణ స్నేహం చిత్రంతో చలన చిత్రంతో గుర్తింపు పొందారు. ఎన్టీఆర్‌కు అత్యంత ఆత్మీయంగా ఉన్న రాజేంద్రప్రసాద్ ఈ ఏడాది ఎన్టీఆర్ఎక్స్ రే స్మారకపురస్కారం లభించింది.

**వారం - వర్జ్యం**

తేది : 28-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
విదియ రా.1.57
మృగశిర రా.12.32
వర్జ్యం ఉ.8.18-9.46
దు.ఉ.11.39-12.31
శుభసమయం : ఉ.5.10-6.00
రాహుకాలం - మ.12.00-1.30

**వార్తాఫలం**

**మేషం :** పాతమిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. దూర ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు.

**వృషభం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావన వుంటుంది. వస్తుసేకరణ.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన విషయాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**సింహం:** భూవివాదాలలో తొందర పాటు వద్దు. ధనవ్యయం. ఋణ వత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి.

**కన్య :** మిత్రులే శత్రువులుగా మారి సమస్యలు సృష్టిస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వ్యయ ప్రయాసలు.

**తుల :** శ్రమ పెరుగుతుంది. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధనవ్యయం పెరుగుతుంది.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం. వస్తు సేకరణ.

**ధనుస్సు:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మకరం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దైవ దర్శనాలు. సోదరుల కలయిక.

**మీనం :** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కాలు దువ్వితే బుద్ధిచెబుతాం

>> ఉన్న డ్యామ్‌ల నుంచి ఇసుకను తీసివేసేందుకు కూడా అనుమతులు లేని విధంగా ఒప్పందం కుదర్చుకున్నట్లు ఆరోపించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేసి, మన డ్యాముల్లో నీటి సామర్థ్యాన్ని పెంచుతుంటే, పాకిస్థానీలు ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌ను 1947లోనే సర్దార్ వల్లభాయ్ పటేల్ తమ ఆర్మీతో వెనక్కి తీసుకోవాలని భావించారన్నారు. 2014లో తమ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో భారత దేశం 11వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఉండేదన్నారు. కానీ ఇప్పుడు మన దేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక దేశంగా మారిందన్నారు. ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్‌ను దాటేసినప్పుడు సంతోషంగా ఫీలయ్యామని, ఎందుకంటే ఆ దేశం మనల్ని పాలించిందని, ఎప్పుడు 3వ స్థానానికి వెళ్లాలన్న వత్తిడి ఇప్పుడు దేశంపై ఉందన్నారు. పొరుగు వాళ్లు కూడా సంతోషంగా ఉండాలన్న భావన ఉందని, కానీ మన సామర్థ్యాన్ని సవాల్ చేస్తే, అప్పుడు భారత్ హీరోలకు నిలయంగా మారుతుందని ప్రధాని మోదీ తెలిపారు. మన శరీరం ధారుఢ్యంగా ఉన్నా ఒక చిన్న ముల్లు గుచ్చుకున్నా దాని వల్ల నొప్పి ఉంటుందని, మనకు నొప్పిని కలిగిస్తున్న ఉగ్రవాదం అనే ఆ ముల్లును శాశ్వతంగా పీకేస్తామని ప్రధాని మరోసారి స్పష్టంచేసారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రదానం

>> అందుకున్నవారిలో సినీనటిశోభన పద్మభూషణ్ పురస్కారం అందుకోగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిక పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కెఎల్ కృష్ణలు పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంతనాగ్ స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, జైశంకర్, కిశన్‌రెడ్డి, ధర్మేంద్రప్రధాన్, ప్రహ్లాద్‌జోషి పలు రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జిల బదలీ

>> హైకోర్టు జడ్జి సుజయ్ పాల్ కల్‌కత్తా హైకోర్టుకు బదలీ కొలీజియం సిఫారసు చేసింది. కర్నాటక హైకోర్టుకు చెందిన జస్టిస్ వి. కామేశ్వరరావు ఢిల్లీ హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జమీర్ కలకత్తా హైకోర్టుకు, గౌహతి హైకోర్టుకు చెందిన జస్టిస్ మనాష్ రంజన్ పాఠక్ ఒడిశా హైకోర్టుకు, బాంబే హైకోర్టుకు చెందిన జస్టిస్ నితిన్ వాసుదేయో సాంబ్రే ఢిల్లీ హైకోర్టుకు బదలీ చేయాలని ప్రతిపాదించింది. అలహాబాద్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాకు చెందిన పంజాబ్-హర్యానా హైకోర్టుకు, గౌహతి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమన్ శ్యామ్‌ను బాంబే హైకోర్టుకు, పంజాబ్-హర్యానా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ప్రకాశ్ శర్మ రాజస్థాన్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ చౌదరి ఢిల్లీ హైకోర్టుకు, కేరళ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ కర్నాటక హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ మధ్యప్రదేశ్ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఓం ప్రకాశ్ శుక్లా ఢిల్లీ హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖర్ బాంబే హైకోర్టుకు, పంజాబ్-హరియానా హైకోర్టు న్యాయమూర్తి సుధీర్ సింగ్ పట్నా హైకోర్టుకు, రాజస్థాన్ హైకోర్టుకు చెందిన జస్టిస్ అరుణ్ కుమార్‌ను ఢిల్లీ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జయంత్ బెనర్జీ కర్నాటక హైకోర్టుకు బదలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

## లక్ష్మీపేట దళితుల హత్య కేసు విచారణపై హైకోర్టు స్టే

>> ఇవ్వకపోవడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని స్పష్టంచేసింది. సాక్ష్యం ఇచ్చేందుకు ప్రత్యేక కోర్టు మరోసారి అవకాశం ఇచ్చి ఉండాల్సిందని అభిప్రాయపడింది. దళితుల హత్య కేసుతోపాటు మరో కేసునూ కలిపి విచారించాలన్న హైకోర్టు ఆదేశాలకు ప్రత్యేక కోర్టు న్యాయాధికారి కట్టుబడి వ్యవహరించలేదని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో లక్ష్మీపేటలోని ప్రత్యేక కోర్టులో విచారణను జూన్ 16 వరకు నిలుపుదల చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై. లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. భూమి సాగు విషయమై 2012 జూన్ 12న తలెత్తిన ఘర్షణలో ఓ సామాజిక వర్గానికి చెందిన వారు చేసిన దాడిలో శ్రీకాకుళం జిల్లా వంగర మండలం లక్ష్మీపేటకు చెందిన ఐదుగురు దళితులు మృతిచెందగా మరికొందరు క్షతగాత్రులయ్యారు. ఈ కేసు విచారణ కోసం ప్రభుత్వం లక్ష్మీపేటలో ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసింది. ప్రస్తుతం అక్కడ సాక్షుల విచారణ జరుగుతోంది. ఈ దశలో దళిత బాధితుల సీహెచ్ గంగయ్య మరో ఐదుగురు హైకోర్టులో పిటిషన్ వేశారు. తమ సాక్ష్యాలను మూసివేస్తూ మే 19న ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి. సాక్ష్యం ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# రాష్ట్రాన్ని తాకిన 'నైరుతి'

>> నాలు ప్రవేశించాయి. సోమవారం అరేబియా సముద్రంలో అనేక ప్రాంతాలు,కర్ణాటకలో బెంగుళూరు, మహారాష్ట్రలో ముంబై వరకూ,తమిళనాడులో మిగిలిన భాగం,తెలంగాణాలో కొద్ది ప్రాంతం, బంగాళాఖాతంలో అనేక ప్రాంతాలు,ఈశాన్య భారంతో త్రిపుర,నాగాలాండ్,అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయాలలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించాయి. రానున్న మూడు రోజుల్లో అరేబియా సముద్రం,కర్ణాటకలో మిగిలిన ప్రాంతం, మహారాష్ట్ర, తెలంగాణ, ఏపీలో కొన్ని ప్రాంతాలు, బంగాళాఖాతం, ఈశాన్య భారతంలో మిగిలిన ప్రాంతాలు,పశ్చిమ బెంగాల్ వరకూ రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా మే చివరి వారంలో రోహిణి కార్తె ప్రారంభమై జూన్ తొలివారం వరకూ కొనసాగుతోంది.ఆ సమయంలో గాడ్పుల ప్రభావం,వర్షాలు లేకపోవడంతో పంటలపై ప్రభావం చూపిన సందర్భాలున్నాయి. రుతుపవనాలు ఆలస్యమైతే మెట్ట పంటల సాగు,వరి నాడుమడులు పోసుకోవడంలో జాప్యం,మరోవైపు వడగాల్పుల తీవ్రత కొనసాగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారు. ఈ ఏడాది అందుకు భిన్నంగా మేలో రాష్ట్రంలో రోజు ఎక్కడో ఒక చోట వర్షం కురుస్తుండటం, చివరి వారం రుతుపవనాలు రావడంతో ఖరీఫ్ పంటలు వేగంగా సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని వాతావరణ నిపుణులు వ్యాఖ్యానించారు. ఇక ఐఎండి సమాచారాన్ని అనుసరించి మహారాష్ట్ర, కర్ణాటక పరిసరాల్లో భూ ఉపరి తలంపై ఉన్న అల్పపీడనంగా బలహీనపడి మరట్వాడా పరిసరాల్లో కొనసాగుతోంది. ఇది మరింత బలహీనపడి ఉపరితల ఆవర్తనంగా మారి తెలంగాణ,కోస్తాంధ్ర మీదుగా పశ్చిమ బంగాళాఖాతంలో ప్రవేశించనుంది. దీని ప్రభావంతో మంగళ లేదా బుధవారం పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. అది ఒడిశా తీరానికి ఆనుకొని ఉత్తర వాయువ్యంగా తర్వాత ఉత్తరంగా పయనిస్తుందని, ఈ ప్రభావంతో రుతుపవనాలు ఉత్తర కోస్తా,ఒడిశా మీదుగా తూర్పు భారతం వరకూ విస్తరించనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇంకా తూర్పు మధ్య అరేబియా సముద్రం నుంచి కొంకణ్,మరట్వాడా,తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకూ ఉపరితలద్రోణి విస్తరించింది. రుతుపవనాలు,ద్రోణి ప్రభావంతో కోస్తా,రాయలసీమల్లో ఎక్కువ చోట్ల వర్షాలు కురిసాయి. రానున్న మూడు రోజుల్లో కోస్తా,రాయలసీమల్లో పలు చోట్ల వర్షాలు,అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ,విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిందని తెలిపింది. కోస్తా తీరం వెంబడి 50-60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నందున మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published fromTadepalligudem, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

28-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 116 పేజీలు: 10+4 వెల: 6.50



రాజేంద్రప్రసాద్‌కు ఎన్టీఆర్ అవార్డు 2లో

కృష్ణాబోర్డుకు ఎపి జలవనరుల శాఖ లేఖ


# నేరస్తులకు ఎపిలో చోటులేదు



మంగళవారం కడపలో జరిగిన టిడిపి మహానాడుకు అసంఖ్యాకంగా హాజరైన అభిమానులు




## అధికార వేడుకగా ఎన్టీఆర్ జయంతి

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా ఎన్టీఆర్ జయంతిని ప్రకటించింది. ఇక నుండి ప్రతీ సంవత్సరం మే 28 తేదీన ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకగా నిర్వహించాలని అన్ని ప్రభుత్వ శాఖల విభాగాధిపతులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ 1983లో తొలి కాంగ్రెసేత ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.1982 టిడిపి పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లో అధికారం లోకి వచ్చారు.1984,1985 ఏడాదుల్లో ఆయన ఏపీ ముఖ్యమంత్రిగా చేసారు.1994 నుంచి 1995 వరకు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పనిచేసారు.400 చిత్రాల్లో ఆయన కథానాయకునిగా నటించారు. ఆయన పౌరాణిక చిత్రాలను హేతువాద ఆలోచన విధానంలో నిర్మించి ప్రసిద్ధులయ్యారు. చరణదాసిచిత్రంలో తొలిసారి రామునిగానటించిన రామారావు లవకుశతో ఆయన రాముని పాత్రలో ఉన్న చిత్రాలను పూజించే స్థితికి ఎదిగారు. రామారావు జయంతి రాష్ట్రం ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది.



## నా తెలుగు కుటుంబం పేరిట 6 శాసనాలు

### కడపలో ఉక్కు ఫ్యాక్టరీకి 'జిందాల్' ముందుకొచ్చింది : మంత్రి లోకేష్

**కడప మే 27, ప్రభాతవార్త ప్రతినిధి:** నగరం వేదికగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల జరుగు మహానాడు ఘనంగా ప్రారంభమైంది. మంగళవారం టిడిపి జాతీయ అధ్యక్షుని హోదాలో చంద్రబాబు ఆరంభ ఉపన్యాసం చేశారు. అనంతరం మంత్రి లోకేష్ కీలక ప్రసంగం చేశారు. గత ప్రభుత్వం అసెంబ్లీసాక్షిగా తల్లులను అవమానించారు. మేము జగన్ కుటుంబాన్ని ఒక్క >>2

**కడప మే 27, ప్రభాతవార్త బ్యూరో:** గత ఏడాది అధికారం చేపట్టాక తెలుగుదేశం పార్టీ మొదటగా కడపలో తలపెట్టిన మహానాడు గురువారం కడప గడపలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఆ పార్టీ అతిరథ మహారథులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర నేతలు హాజరు కాగా మొదటి రోజు సభ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందన్న వారి పనిఅయిపోయిందే తప్ప తమపార్టీ జెండా రెపరెపలాడుతూనే ఉందన్నారు. గత ఎన్నికల్లో బిజెపి, జనసేన పార్టీలతో కలిసి ఘన విజయాన్ని అందుకున్నామని చెప్పారు. అన్నదాత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. హంద్రీనావా ఈ ఏడాదిలో పూర్తి చేయడంతోపాటు పోలవరం బనకచర్ల ప్రాజెక్టును పూర్తి చేసి సీమకు సాగునీరు అందించి ఇక్కడి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్ అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి ప్రతి ఏడాది మూడు విడతల్లో రైతులకు అన్నదాత సుఖీభవ కింద జమ చేస్తామని తెలిపారు. >>2

## అవినీతిపై పోరాడిన పార్టీ టిడిపి

### పెద్దనోట్లను రద్దు చేయడం అవసరం

### పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కలిగించాం

### సీమను హార్టీకల్చర్ హబ్‌గా చేస్తాం

### కడప మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు



## రాష్ట్రాన్ని తాకిన 'నైరుతి'

### కావలిదాకా విస్తరణ

### రెండు, మూడు రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. తొలుత అండమాన్‌కు వచ్చిన రుతుపవనాలు కేరళను తాకాయి. అనూహ్యంగా రాయలసీమ ప్రాంతంలోకి 16గంటల ముందుప్రవేశించాయి. వాతావరణ శాఖ అంచనాలకు భిన్నంగా 10 రోజుల ముందే తొలకరి పలకరించడంపైసర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం రుతుపవనాలు సీమలో ఎక్కువ ప్రాంతాలు, దక్షిణ కోస్తాలో కావలి వరకూ విస్తరించాయి. సాధారణంగా జూన్ ఐదో తేదీ నాటికి రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో రుతుపవనాలు ప్రవేశించాల్సి ఉంది. అయితే ఈఏ డాది అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో అనుకూల వాతావరణం నెలకొనడంతో పదిరోజుల ముందుగానే వచ్చాయి. గత ఏడాది జూన్ రెండో తేదీన రాయలసీమ, దక్షిణ కోస్తాలోకి రుతుపవ >>2



## ఎపికి ఒకరు తెలంగాణకు ముగ్గురు హైకోర్టు జడ్జిల బదలీ

### 'సుప్రీం' కొలీజియం సిఫారసు

**న్యూఢిల్లీ, మే27:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తుల బదలీకి సుప్రీంకోర్టు కొలీ జియం సిఫారసు చేసింది. 11 హైకోర్టులకు చెందిన 21 మంది జడ్జిల బదలీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని కొలీజియం మంగళవారం ప్రతిపాదించింది.

మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఎపి హైకోర్టుకు బదలీ చేసేం దుకు కొలీజియం ప్రతిపాదించింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సి.సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటి తెలంగాణ హైకోర్టుకు బదలీ ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అన్నిరెడ్డి అభిషేక్‌రెడ్డి తెలంగాణ హైకోర్టుకు బదలీచేయాలని, తెలంగాణ >>2

## థియేటర్ల తీరు మారాలి

### ప్రేక్షకులకు మెరుగైన సేవలందించాలి

### టికెట్ ధరల పెంపు సంప్రదింపులు ఇక ఛాంబర్‌ద్వారానే

### రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలనే నా తపన

### 'బంద్' వెనుక జనసేన నేతలుంటే వారిపైనా చర్య

### - డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని స్పష్టంచేశారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరలపెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి సంబంధించినవారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కందుల దుర్గేష్, ఇతర అధికారులతో ఆయన సినిమా రంగానికి సంబంధించి వర్చువల్‌గాను.అందుబాటులతో ఉన్న అధికారులతో సమాలోచన చేసారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష సినిమాలు హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉపముఖ్యమంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పలు కీలక సూచనలు చేశారు. టికెట్ ధరల పెంపు కావచ్చు, సినిమాహాళ్ల నిర్వహణ విషయం కావచ్చు.. ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను, పర్యవేక్షణనుపకడ్బందీగా చేయాలన్నారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు సైతం టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని... ఇందులో తనమన బేధాలు పాటించవద్దు అని స్పష్టంగా చెప్పారు. తానె వ్వరిని బెదిరించను, ఉన్నదున్నట్లుగా చెబుతానన్నారు. ఎపిలో చలనచిత్రపరిశ్రమ బాగుండాలని, ఇక్కడే షూటింగులు జరిగే పరిస్థితులుండాలన్నదే తమ ప్రభుత్వ తపన అన్నారు.తన మాటల్లో ఆవేదన తప్ప బెదిరింపులు,అదిరింపులు ఉండవన్నారు. అలాచేయడంవలన ప్రయో >>2

## మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిపై సిఐడి కేసు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత ఆళ్ల రామకృష్ణరెడ్డిపై సిఐడి కేసు నమోదు చేసింది.తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్లపై సిఐడి పోలీసులు విచారణానంతరం కేసు నమోదు చేసినట్లు కీలక సమాచారం.ఈ దాడి కేసులో ఆళ్ల పేరును 127వ ముద్దాయిగా సిఐడి పోలీసులు చేర్చారు.ఆళ్లతో ఇదే కేసులో మరి కొందరిని అరెస్ట్‌కు సిఐడి రంగం సిద్దం చేసింది.. ఇప్పటికే వైఎస్సార్సీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన కొందరు కార్పొరేటర్లు, నేతలు కార్యకర్తలను కూడా అరెస్టు చేసేందుకు సిద్ధం చెయ్యాలనీ రాష్ట్ర టిడిపి నేతలు సిఐడి అధికారులనుకోరినట్లు సమాచారం.

## లక్ష్మీపేట దళితుల హత్య కేసు విచారణపై హైకోర్టు స్టే

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వంగర మండలం లక్ష్మీపేట గ్రామంలో దళితుల హత్య కేసులో విచారణపై హైకోర్టు జూన్ 16 వరకు స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. సాక్షులకు అవకాశం ఇవ్వకుండా లక్ష్మీపేటలో ప్రత్యేక కోర్టు హడావుడిగా విచారణను మూసివేయడాన్ని హైకోర్టు తీవ్రంగా పరిగణిం చింది. సహేతుమైన సమయం >>2

## కాలు దువ్వితే బుద్ధిచెబుతాం



### పాక్‌ను హెచ్చరించిన ప్రధాని మోడీ

### దాయాది కదలికలు అనుమానాస్పదంగానే ఉన్నాయి

### పదేళ్లలో 11 నుంచి 4వ స్థానానికి వచ్చాం

**గాంధీనగర్(గుజరాత్),మే 27:** ఉగ్రవాదం పరోక్ష యుద్ధం కాదు అని, ఇది యుద్ధ వ్యూహంగా మారిందని, పాకిస్థాన్ మనపై యుద్ధానికి దిగుతోందని ప్రధాని మోదీ ఆరోపించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ మే 6వ తేదీ తర్వాత జరిగిన ఆపరేషన్‌లో మృతిచెందిన వారికి పాకిస్థాన్ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టిందని, దీన్ని ప్రాక్సీ వార్‌గా గుర్తించలేమని అన్నారు. ఉగ్రవాదుల మృతదేహాలపై పాకిస్థాన్ జాతీయ జెండాలను పరిచిందని, వాళ్లకు పాక్ మిలిటరీ కూడా సెల్యూట్ చేసిందని ఆయన చెప్పారు. దీని ద్వారా ఉగ్రవాద చర్యలను పరోక్ష యుద్ధంగా పరిగణించరాదని, ఇది కావాలని చేస్తున్న యుద్ధ వ్యూహంగా భావించాల్సి వస్తుందని, ఒకవేళ వాళ్లు యుద్ధానికి దిగగే, అప్పుడు మన సమాధానం కూడా ఆస్థాయిలోనే ఉంటుందని ప్రధానిహెచ్చరించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరిగిన గుజరాత్ అర్బన్ గ్రోత్ స్టోరీ 20వ సంబరాల్లో ప్రధాని మోదీ పాల్గొని మరోసారి పాకిస్తాన్‌వైఖరిపై ధ్వజమెత్తారు. దేశ విభజన సమయంలోనే ముజాహిదీన్‌లు ఏర్పడ్డారని, వాళ్లను అప్పుడే ఖతం చేస్తే ఈ సమస్య ఉండేది కాదు అని ప్రధాని పేర్కొన్నారు. కశ్మీర్‌లోకి ప్రవేశించిన ముజాహిదీన్‌లను 1947లోనే అంతం చేస్తే,ఇప్పుడు ఈ సమస్య ఉత్పన్నం అయ్యేది కాదన్నారు. సింధూ నదీ జలాల విషయంలో కుదిరిన ఒప్పందంలో చాలా లోపాలు ఉన్నాయని, సరైన రీతిలో ఆ నదీ జలాల పంపకంపై చర్చలు జరగలేదన్నారు. కశ్మీర్‌లో >>2



కృష్ణమాదిగకు అవార్డు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## కృష్ణమాదిగకు పద్మశ్రీ ప్రదానం

### సినీనటులు అనంతనాగ్, శోభనలకు పద్మభూషణ్

**న్యూఢిల్లీ, మే 27:** పద్మపురస్కారాలు రెండో విడత ప్రధానోత్సవం రాష్ట్రపతిభవన్‌లోఘనంగా జరిగింది. మంగళవారం సాయంత్రం జరిగిన ఈ ప్రత్యేకకార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము విభిన్న రంగాల్లో విశిష్టసేవలందించిన పలువురికి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందచేసారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం రోజున ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలనుప్రకటించింది. వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వరరెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి గతనెల 28వ తేదీ పురస్కారాలు ప్రధానంచేయగా తాజాగా మంగళవారం మరికొందరికి ప్రధానంచేసారు. రెండోవిడత పురస్కారాలు >>2

## గ్రూప్-1 అక్రమాల కేసు

## విచారణకు సహకరించని పిఎస్ఆర్ ఆంజనేయులు!

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూపు - 1 అక్రమాల కేసులో ప్రధాన నిందితుడు ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి పీఎఆస్ ఆర్ ఆంజనేయులు రెండో రోజల విచారణలో అన్నింటికి బదులివ్వకుండా ముక్తసరిగా వ్యవహరించారని పోలీసు వర్గాల సమాచారం..దాటవేత దోరణి ప్రదర్శించారని ఆయన ఏ ఒక్క ప్రశ్నకు నేరుగా సమాచారం తెలపలేదంటున్నారు. ఎక్కడ తప్పు జరగలేదని నిబంధనల మేరకే నడుచుకున్నానని చెప్పేందుకు ప్రయత్నించారు.

పీఎస్ఆర్‌కు సోమవారం దాదాపు 25 ప్రశ్నలు సంధించగా పది ప్రశ్నలకు అసలు సమాధానమే ఇవ్వలేదు. ఏ2 మధుసూదన్‌ను సుమారు 14 ప్రశ్నలు అడిగి కీలకమైన విషయాలు రాబట్టారు. మాన్యువల్ మూల్యాంకనం చేయకుండానే చేశామని అనడం వెనుక ప్రధానంగా ఎవరున్నారు. ఏ1, ఏ2 మద్యంసంబంధం పరిచయం తదితర అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఇద్దరీని వేర్వేరు గదుల్లో ఉంచి ఇంటరాగేషన్ చేశారు. మొదటి రోజు సరిగా సమాధానం చెప్పని ప్రశ్నలను రెండో రోజు అడిగారు. మధ్యాహ్నం 3 గంటలకు రెండు రోజులకస్టడీ ముగియడంతో ఇద్దరినీ వైద్య పరీక్షల నిమిత్వం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి కోర్టుకు తీసుకొచ్చారు. న్యాయాధికారి ఆదేశాలమేరకు విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు. నిందితులను కేసు దర్యాప్తి అధికారి, నందగామ ఏసీపీ తిలక్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం ప్రశ్నించింది. మధ్యాలో విజయవాడ నగర పోలీసు కమీషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు కూడా వచ్చి నిందితుల ఇద్దరినీ వేర్వేరుగా దాదాపు 30 నిమిషాల పాటు ఇంటరాగేట్ చేశారు. సీపీ ప్రశ్నలకూ పీఎస్ఆర్ సూటిగా సమాధానాలివ్వలేదని తెలిసింది. హాయలాండ్‌లో ఏర్పాటుచేసిన మాన్యువల్ మూల్యాంకన శిబిరానికి ఎటువంటి అర్హత లేని దాదాపు 40 మందిని క్యామ్‌సైన్ సంస్థ తీసుకొచ్చింది. వారిలో కొందరి వివరాలు గల్లంతు కావడంపై మదును గుచ్చిగుచ్చి ప్రశ్నించారు. వారిని తమ సంస్థలోని రఘు అనే ఉద్యోగి తీసుకొచ్చారని విచారణలో ఆయన వెల్లడించారు. దాంతో పోలీసులు అతడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.


వైఎస్ జగన్ పొదిలి పర్యటన వాయిదా! 2లో

అభిప్రాయాలను మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.

-ఎడ్వర్డ్

# ప్రాణాలు తీస్తున్న 'నకిలీ'లు

జనారోగ్యమే జాతిమహాభాగ్యమనే ఆశయం, లక్ష్యంకోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని, పాలకులు ఇంతగా చెబుతున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షలకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగానే ఉందని చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేది ఇప్పటికీ కనుచూపుమేరలో కన్పించడం లేదు. నేటికీ భారత్‌లో దాదాపు నలభైఏడు కోట్ల మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా దేశంలో దిగువ, మధ్యతరగతి పెట్టే ఖర్చులో దాదాపు డెబ్బై శాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. ప్రధానంగా మందుల్లో నాసిరకం, నకిలీవి కూడా జనారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. దేశ వ్యాప్తంగాసుమారు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో అనధికారికంగా చెలామణి అవుతున్నాయి. నకిలీ, నాణ్యత లేని మందులు విచ్చల విడిగా సరఫరా చేస్తున్నారు. ప్రజారోగ్యాన్నిగుల్లచేస్తున్న ఈనకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడు తున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. గతంలో ముంబాయిలో ఇలాంటి నకిలీ మందులు వాడడంతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయి వరకు ఆరోగ్య, ఔషధవిభాగాల్లోని లొసుగులను వైఫల్యాలను, అవినీతిని ఎత్తి చూపుతూ జస్టిస్‌లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టం చేశారు. ఆ నివేదికలు చేసిన ప్రతిపాదనలను పట్టించుకోలేదనేచెప్పొచ్చు. నకిలీమందుల వల్ల కలిగే దుష్ప్రభావాలు అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడివైఫల్యమా, ఉపయోగించిన మందులు కారణమా అర్థంకాక, వైద్యులు మళ్లీ మళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగాలపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. అసలు వైద్య ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందు చూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. దేశంలో ఇటీవల కాలంలో విస్తరిస్తున్న విషజ్వరాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధానంగా డెంగ్యూవ్యాధి ప్రబలిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి మానవాళిపై పంజా విప్పుతున్నది. యేటా దాదాపు నలభైకోట్ల మందికిపైగా ఈ వ్యాధిబారినపడుతున్నారని, అందులో నలభైవేల మందికి పైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది ఎక్కువగా విస్తరిస్తున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కూడా అన్ని రాష్ట్రాల్లోనూ విస్తరిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో డెంగూ వ్యాధిని సకాలంలో గుర్తించలేకపోతున్నారు.ఫలితంగా అదిముదిరి ప్రాణాలకు ముప్పు తెస్తున్నది. ముఖ్యంగా డెంగ్యూవ్యాధికి ఇప్పటికీ ఔషధం, టీకా లేకపోవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇంకా ఈవ్యాధితోపాటుస్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యాలాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనే చెప్పొచ్చు. దారిద్ర్యరేఖకు దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు కనీస వైద్యం కూడా అందుబాటులో ఉండడం లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణిఅవుతూ మందులుఇచ్చేవారు కూడా తక్కువ సంఖ్యలోలేరు. మొన్న నల్గొండ జిల్లాలో జరిగిన వైద్య అధికారుల ఆకస్మిక తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏమాత్రం అనుమతులు, అర్హతలు లేకుండానే ఆస్పత్రులు నడుపుతున్నట్లు బయటపడింది. కొన్నిప్రాంతాల్లో కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అర్హత లేని వైద్యులుచేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితి అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించేఅంశం. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. వర్షాకాలం వస్తుం దంటేనేవారి పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుంది. అందు బాటులో ఉన్న నాటు వైద్యం, పసర్లు, వేర్లతోనే వైద్యం చేసుకుంటున్నారు. గిరిజనప్రాంతాల్లో డాక్టర్లను,సిబ్బందిని నియమించినా అక్కడికి వారిని పంపడంలో పాలకులు విఫలమవుతున్నారనే ఆరోపణలువస్తున్నాయి. వీటన్నింటిని మించి మందులు, సిబ్బంది కొరత తీవ్రంగానే ఉంది. ప్రపంచఆరోగ్య సంస్థ గతంలో విడుదలచేసిన నివేదికప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభైఏడు శాతానికిపైగా అర్హతులు లేవని బయటపడింది. అలాగే వైద్యులుగా చెలామణి అవుతున్న వారిలో 18.8శాతంమంది మాత్రమే అర్హత ఉన్నట్లు వెలుగు చూసింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యూనాని, సిద్ధ, యోగా, విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభై మంది మాత్రమే ఉన్న వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు ముప్పైఆరు శాతం మాత్రమే. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్ట పరిస్థితి ఎదుర్కోబోతున్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమయాత్తం కావాలి.



ఏకాగ్రత యుద్ధంలో బలానికి రహస్యం. ఇదే మాట మనుషుల అన్ని వ్యవహారిక పోరాటాలకీ వర్తిస్తుంది.

ఎమర్సన్



ప్రపంచంలోని మేధావులందరికన్నా ఒక మంచి అంతరాత్మ గల వ్యక్తి గొప్పవాడు.

బల్వర్‌లిటన్

## ప్రజావాక్కు



### రైలు ప్రయాణం సులభతరం

**కొవ్వూరు** రాజమండ్రిల మధ్య గోదావరి నదిపై దాదాపు మూడు కిలోమీటర్లు పొడవు కలిగిన రైల్ కమ్ రోడ్ బ్రిడ్జిని 1974లో అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్‌ఆలీ అహ్మద్ ప్రారంభోత్సవం చేసి ఈ నవంబరుకు యాభైఏళ్లు పూర్తి అయింది. దీనివల్లరైళ్ల రాకపోకలుక్రమబద్ధీకరణ జరిగింది. అంతకు ముందు బ్రిటిష్ వారు దాదాపు 150 ఏళ్లక్రితం కొవ్వూరు గోదావరి స్టేషన్ల మధ్య నిర్మించిన హావలాక్ బ్రిడ్జిని మూసివేసిన తరువాత బాణం ఆకారంలో కట్టిన బ్రిడ్జ్‌వల్ల రైలు ప్రయాణం మాత్రమే చేయవలసి వచ్చేది. రైల్‌కమ్ రోడ్డుబ్రిడ్జివల్ల ప్రయాణాలు ఇంకా సులభతరం అయింది. ఇంతకు ముందు రావులపాలెంద్వారా రాజమండ్రి వైపువెళ్లవలసి వచ్చేది. ప్రతీ ఏటా వీటి నిర్వహణ తప్పక చేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### తల్లిదండ్రులు ఆలోచించండి

**యూ ట్యూబ్‌లు** ఇంస్టాగ్రామ్‌లు మనుషులనెలా ప్రభావితం చేస్తున్నాయో చెప్పడంలో మంచి కన్నా చెడు ఎక్కువ అనే మాట వినిపించడం చూస్తున్నాం. కుటుంబాల వీడియోలు కూడా ఎంతో అసభ్య పదజాలాలతో చెత్త డైలాగ్స్‌తో ఇంస్టాగ్రామ్‌లో పెట్టేస్తున్నారు. ఆడపాదడపా ఏవో కొన్ని తప్పా. పెద్దలే ఇటువంటి ఇంస్టాలు పెట్టేసి ఆనందం పొందుతుంటే ఇక యవ్వనంలో అడుగిడిన యువకులు, విద్యార్థుల మానసిక అల్లకల్లోలం ఎంతటి శారీరక మానసిక దౌర్బల్యానికి దారితీస్తుందో సంఘం ఊహిస్తోందా. ఇటువంటి వాటిని మీడియాలో రానివ్వకుండా ఒక స్పెషల్ సెల్ ఏర్పాటు చేసి సెన్సార్ చేసే కట్టుదిట్టాలు రావాలి. లేదా త్వరలో ఫోర్న్ మూవీస్ రావడంలో సందేహం లేదు. దిగజారిపోయేది పిల్లలే. తల్లిదండ్రుల్లారా ఆలోచించండి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ధరలను తగ్గించాలి

**ఇవాళ** ప్రతి వస్తువుల ధరలు పెరిగిపోతూనే ఉన్నాయి. అన్నింటిపై పన్నుల భారం పెంచుతూనే ఉన్నారు. ఇలా అన్నింటిపై ధరలు పెంచుకుంటూపోతే సామాన్యుడు ఎలా బతకాలో ఎవరూ ఆలోచించడం లేదు. పెరుగుతున్న ధరలను అదుపులో ఉంచడానికి ఏ మార్గాలు లేవా? పాలకులు మేధావులు ఆలోచించాలి.

-ఎస్. లక్ష్మీనారాయణ, కరీంనగర్

### ట్రాఫిక్ సమస్యలను అధిగమించాలి

**చాలా** ఏళ్ల కిందట ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి తార్నాక కూడలివద్ద ఒక సన్న ఫ్లైఓవర్ కట్టింది. ఇది మెట్టుగూడా నుండి హబ్సిగూడ వెళ్లే బళ్లు కూడలి దగ్గర ఆగకుండా వెళ్లడానికి అవకాశం వుంది. దీని వల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లాలాపేట వెళ్లే బళ్లు ఫ్లైఓవర్ కిందనుంచి నేరుగా వెళ్ళుచ్చు. కానీ ఈ బళ్ళని తిన్నగా వెళ్లనివ్వట్లేదు. ఉస్మానియా నుంచి లలాపేట వెళ్ళే బళ్లు మెట్టిగూడ వెపు వెళ్లి మెట్రో స్టేషన్ తరువాత గీ టర్న్ తీసుకుని తిరిగి కూడలి వద్దకు వచ్చి లాలపేట వెళ్ళాలి. దీనితో టర్నింగ్ పాయింట్ వద్ద ట్రాఫిక్ జామ్‌ఎంతో అమూల్యమైన పెట్రోల్ వృధా. ట్రాఫిక్ పోలీసులు దీనిని గమనించి ఫ్లైఓవర్ కింద నుంచి బళ్ళను నేరుగా వెళ్లేందుకు అనుమతించాలి.

- నరసింహ, లాలాపేట

### పాత పద్ధతులే మేలు

ప్రైవేట్, కార్పొరేట్ టీచర్ల కంటే ప్రతిభ ఎక్కువ నైపుణ్యాలున్న ప్రభుత్వ పాఠశాల టీచర్లు తెలుగు మీడియం ప్రోత్సహించడం దురదృష్టకరం. ప్రపంచం ఎలా పరుగులు పెడితే మనం అలా పరుగులు పెట్టాల్సిందే. ఆ రోజుల్లో కూడా స్కూల్ అవర్స్ అయిపోయిన తర్వాత విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుల ఇల్లలోనే ఉండేవారు. ప్రైవేట్ చెప్పడానికి టీచర్లు గ్రామాల్లో ఉండేవారు. విద్యార్థినీ విద్యార్థులు రాత్రి పడుకోవడానికి మాత్రమే గ్రామాల్లో ఇళ్లకు చేరుకునేవారు. ప్రతి సబ్జెక్టు వంద మార్కులకు ఉండాలి. పాస్‌మార్క్ కనీసం నలభైశాతం కావాలి. చూసిరాతవిధానాలను ప్రోత్సహించకూడదు. లాంగ్వేజ్‌లకు సంబంధించి మూడులాంగ్వేజ్‌లు కూడా పాత పద్ధతిలో కాంప్రహెన్షన్, కాంపొజిషన్‌తోపాటు బైహార్ట్ చేసేటటువంటివి ఉండాలి.

-వీరగంట భాస్కర్ రావు, హైదరాబాద్

### పింఛను పంపిణీలో మార్పు రావాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ఏకారణం చేతనయినా ఒక నెల వితంతు పింఛను స్వయంగా తీసుకొనకపోతే మరుసటి నెలలో బాకీ పడిన దానికి తీసుకునే అర్హతను కోల్పోతారు. రెండు నెలలు ఏకారణం చేతనయినా తీసుకోనట్లయితే మూడవ నెలలో మొత్తం ఇస్తామని సిఎం చెప్పినట్టు గుర్తు. ఏ కారణం చేతనైనా ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చి ఆ నెల పింఛను తీసుకోలేని పరిస్థితులో ఉంటే మరుసటి నెల పింఛను మాత్రమే ఇస్తున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్పందించాలి.

- ఎన్.నాగరాజు, విజయవాడ

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# ఫీజుల పెంపుపై నియంత్రణేది?

*విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వ పరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజు రోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు. ఫీజుల నియంత్రణ, టీచర్ల నియామకం, డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిన వాటిని పాటించడం చాలాప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడంలేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యానిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000నుండి రూ.50,000 వరకు జరిమానావిధించేలా చట్టంలో ప్రొవిజన్స్ ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యాహక్కు చట్టంలో ఉంది. కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి.*

డాక్టర్ మోటె చిరంజీవి

ప్రైవేటు బడి ఫీజు భారమైంది. అక్షరాలు దిద్దించడానికే లక్షలు దాటింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5శాతం దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95శాతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈ ఆర్థిక భారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు సర్వాత్రా ఇదే పరిస్థితి. ముఖ్యంగా గత మూడేళ్లలో స్కూల్ ఫీజులు అనేక రెట్లు పెరిగాయని స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా పాఠశాల ఫీజులు మూడు ఏళ్లలోనే 50 నుంచి 80 శాతం పెరిగాయని తాజా జాతీయ సర్వే సైతం నిర్ధారించింది. స్కూల్ ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకపోవడంతో ప్రైవేట్ స్కూల్ యాజమన్యాలు ఇష్టారీతిగా యేటా ఫీజులు పెంచుకుంటూ వెళ్తున్నారు. దీంతో పిల్లలను చదివించడానికి తల్లింద్రులకు తడిసి మోపెడవుతుంది. కమ్యూనిటీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 44శాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలలో గత మూడేళ్లలో ఫీజులు 50 నుంచి 80 శాతం పెరిగాయని చెప్పినట్లు సర్వే నివేదిక వెల్లడించింది. దేశ వ్యాప్తంగా ఉన్న 309జిల్లాల్లోని 31 వేల మంది స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో పాల్గొన్న దాదాపు 93శాతం మంది తల్లిదండ్రులు పాఠశాలల అధిక ఫీజుల నియంత్రణపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలను అవకాశంగా మలుచుకున్న ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు వివిధ పేర్లతో బురిడీ కొట్టిస్తున్నాయి. దీంతో అత్యాశకు పోయి లక్షలు కుమ్మరిస్తూ భారం భరిస్తున్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా స్కూల్ ఫీజులు గణనీయంగా పెరిగాయి. 5 శాతం దాటని ధనవంతుల సంగతి పక్కనపెడితే మిగతా 95శాతం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఈఆర్థికభారం మోయలేక పిల్లలకు మంచి చదువులు చెప్పించలేక మనోవేదనకు గురవుతున్నారు. ఒకప్పుడు గ్రామర్, కాన్సెప్ట్ స్కూళ్లు అంటేనే అదేదో బ్రహ్మ పదార్థంలా చూసేవారు. ఇప్పుడు కాన్సెప్ట్ పోయి టాలెంట్, టెక్నో, ఈటెక్నో, డీజీ, మోడల్ స్కూల్, ఐఐటీ, జేఈఈ, సివిల్స్ ఫౌండేషన్ అంటూ తల్లిదండ్రులను ఊహాలోకంలోకి తీసుకెళ్లేందుకు పాఠశాల యాజమాన్యాలు ప్రయత్నిస్తున్నాయి. ఎలాంటి అనుమతి లేకుండా ఏటా 20 నుంచి 30 శాతం ఫీజులను యాజమాన్యాలు యథేచ్ఛగా పెంచుతూ వెళ్తున్నాయి. జీవో నెంబర్ 91 ప్రకారం దరఖాస్తు రుసుం రూ.100, అడ్మిషన్ ఫీజు రూ.500 మాత్రమే తీసుకోవాలి. పాఠశాలలో పుస్తకాలు, విద్యా సామగ్రిని కొనుగోలు చేయాలన్న నిబంధనలు పెట్టరాదు. సెక్షన్ 8(1) ప్రకారం విద్యాసంస్థ పేర్లకు ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలింపియాడ్, కాన్సెప్ట్, ఈటెక్నో వంటి పదాలను చేర్చకూడదు. జీవో 88 ప్రకారం 200 మంది విద్యార్థులు చదివే పాఠశాలలో 700 చదరపు మీటర్ల విస్తీర్ణంలో క్రీడా మైదానం ఉండాలి. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. అగ్నిమాపక సామగ్రిని అందుబాటులో ఉంచాలి. కానీ ఏ ఒక్క కార్పొరేట్ విద్యాసంస్థల్లో అగ్నిమాపక సామగ్రిని పెట్టడం లేదు. కనీసం నోటీసు బోర్డుపై ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తామో కూడా చెప్పకుండా పరిమితి లేకుండా ఫీజులను వాళ్లే నిర్ణయించేస్తున్నారు. చాలా పాఠశాలల్లో ఎత్తయిన గోడలు, ఏసీ తరగతి గదులు, ప్రత్యేకమైన టేబుళ్లు, కుర్చీలు, ఏసీ బస్సులు, డిజిటల్ బోర్డులు, డిజిటల్ మెటీరియల్ చూపి, భారీగా ఫీజులు



వసూలు చేస్తున్నారు. సాధారణంగా, టైర్ 1, టైర్ 2 నగరాల్లో, ప్రైవేట్ స్కూళ్ల ట్యూషన్ ఫీజులు ప్రతి నెలా రూ. 2,500 నుండి రూ. 8,000వరకు ఉంటాయి. కొన్ని స్కూళ్లు వార్షిక ఫీజులు కూడా విధిస్తాయి, ఇవి ఒక్కో స్కూల్‌కి ఒక్కో విధంగా ఉంటాయి. ఉదాహరణకు, ముస్సోరీలోని వుడ్‌స్టాక్ స్కూల్ భారతదేశంలో అత్యంత ఖరీదైన పాఠశాలలలో ఒకట. వార్షిక ఫీజులు రూ.18 లక్షలకు చేరుకుంటున్నాయి. ప్రైవేట్ స్కూల్‌ఫీజులు తల్లిదండ్రులకు ఒక ప్రధాన అంశం. ఫీజులు చాలా ఎక్కువగా ఉండటం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చేర్చడానికి వెనకడుగు వేస్తున్నారు. కొన్ని రాష్ట్రాలు, నగరాలు ఫీజులను నియంత్రించడానికి చట్టాలు, నిబంధనలు తీసుకువచ్చాయి. కానీ రాష్ట్రంలో విద్యా కమిషన్ వున్న స్కూల్ ఫీజులలో ఎటువంటి మార్పు లేదు. విద్యార్థుల నుండి తీసుకున్నటువంటి ఫీజులో పాఠశాల నిర్వహణ, విద్యుత్, అద్దె ఖర్చులు, 15 శాతం స్కూల్ అభివృద్ధికి ఉపయోగించాలి. 15 శాతం ఫీజును స్కూల్ సిబ్బందికి బీమా, భవిష్యనిధి కోసం కేటాయించాల్సి ఉంటుంది. 2008 జీవో నెం.90, 91, 92 ప్రకారం ఫీజు నిర్ణయించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి, ఓ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, విద్యార్థి సంఘాలు, ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధితో కమిటీని ఏర్పాటు చేయాలి. దీనికి కలెక్టర్ చైర్మన్‌గా ఉండాలి. ఈ కమిటీ పాఠశాలను పరిశీలించి మౌలిక సదుపాయాలు, పరిస్థితి చూసి ఎంత ఫీజులు వసూలు చేయాలనే విషయమై నివేదిక ఇస్తుంది. దీనిపై విద్యా సంవత్సరం ఆరంభానికి ముందే ప్రభుత్వ పరంగా ఓ ప్రకటన విడుదల చేయాలి. జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజులను పెంచాలంటే జిల్లా ఫీజ్ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తీసుకోవాలి. రోజు రోజు ఫీజులు పెంచుతున్నారు తప్ప తగ్గించడం లేదు. ఫీజుల నియంత్రణ, టీచర్ల నియామకం, డొనేషన్ల వసూలు వంటి అంశాల్లో విద్యా హక్కు చట్టం చాలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిన వాటిని పాటించడం చాలాప్రైవేట్ పాఠశాలల్లో కనిపించడంలేదు. చట్టాన్ని ఉల్లంఘిస్తే భారీగా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని విద్యానిపుణులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల పేరుతో డొనేషన్లు వసూలు చేస్తే రూ. 25,000నుండి రూ.50,000 వరకు జరిమానావిధించేలా చట్టంలో ప్రొవిజన్స్ ఉన్నాయి. అంతేకాకుండా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో కనీసం 25 శాతం సీట్లు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలన్న నిబంధన విద్యా హక్కు చట్టంలో ఉంది. కానీ దీనిపై కూడా పర్యవేక్షణ లేదు. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. చట్టాన్ని ఉల్లంఘించే స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా విద్యావ్యవస్థను నడిపే దిశగాచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 12 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ 12 ప్రకారం టీచర్ విద్యార్థుల నిష్పత్తి 1:20 కి మించరాదు. చట్టం ప్రకారం ప్రతి ప్రైవేటు యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. ఇవే కాకుండా పాఠశాలల్లో మున్సిపాలిటీ పరిధిలో అయితే 1000 చదరపు మీటర్ల ఆట స్థలం, గ్రామీణ ప్రాంతాల్లో అయితే 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలలు దేన్నీ పాటించడంలేదు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం, విద్యావేత్తలు, మేధావులు, అధికారులు సభ్యులుగా ఉన్నటువంటి ఫీ రెగ్యులేషన్ కమిటీ ఫీజులను నియంత్రణ చేసే నియంత్రణ వ్యవస్థ ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను ధిక్కరించిన సంస్థలపై చర్యలు తీసుకునేలా ప్రభుత్వం కఠిన చట్టాలు రూపొందించాలి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు చిన్న విద్యాసంస్థల యాజమాన్యాలు కూడా ఉద్యమం చేపట్టినటువంటి బాధ్యత ఉంది. ఈ విధంగా చేసినట్లయితేనే అధిక ఫీజులను వసూలు చేయకుండా ఉంటుంది. ఫీజులను కొంతమేరకు నియంత్రించవచ్చు. ●

# రైతు కాడివదిలితే దేశ భవిత ప్రశ్నార్థకం!

పులి రాజు

డెబ్బైఏడేళ్ల స్వతంత్ర భారతదేశంలో పండించిన పంటలకు ధరల పైన స్వతంత్రం రాని ఒకే ఒక వ్యక్తి రైతు. ఆదాయ భద్రత లేని ఏకైక రంగం వ్యవసాయ రంగం. వ్యవసాయదారుడు అంటేనే సమాజంలో ఒక చిన్న చూపు. ఆదాయం మాట పక్కన పెడితే కనీసం పెట్టిన పెట్టుబడి రాకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను చూసి నేటి యువతరం వ్యవసాయం చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదు. వ్యవసాయంలో ఉన్న యువతరం వ్యవసాయాన్ని వదిలి వేరే మార్గాన్ని వెతుక్కుంటున్నారు. ఇప్పటికే వ్యవసాయానికి అత్యంత ప్రధానమైన నాగలి, ఎడ్లు, కొడవలి లాంటివి ఇప్పటి తరానికి తెలవకుండా పోయిన సంగతి తెలిసిందే! భవిష్యత్తులో పై వాటిని, రైతులను మ్యూజియంలో చూసే పరిస్థితి వచ్చేటట్లు ఉంది. భారత వ్యవసాయం సంక్షోభంలో లేదు, కానీ రైతు మాత్రమే సంక్షోభంలో ఉన్నాడు. మన దేశంలో ప్రతి అర్ధగంటకు ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రతిరోజు సుమారు 2 నుండి 3 వేల మంది రైతులు వ్యవసాయ రంగాన్ని వదిలి ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. ఇంకా 40 శాతం మంది రైతులు వ్యవసాయం అంటే ఇష్టం లేకున్నా, నష్టాలను మూటగట్టుకుంటున్నా కూడా వ్యవసాయం ఎందుకు చేస్తున్నారంటే భార్య, పిల్లలను, తల్లిదండ్రులను, ఊరును, బంధువులను వదిలిపెట్టలేక వ్యవసాయం చేస్తున్నారు. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం భారతదేశంలో 1995 నుండి 2022 వరకు 3,97,540 మంది రైతులు, తెలంగాణలో 33,325 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారిక లెక్కలు వివరిస్తున్నాయి. దేశ జనాభాకు సరి పోయే ఆహారాన్ని ఉత్పత్తిచేస్తున్న వ్యవసాయ రంగంబాగానే ఉంది. కానీ ఆ ఉత్పత్తికి మూల కారణమైన వ్యవసాయ దారుడు మాత్రం అప్పుల ఊబిలోకి నెట్టబడి దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్న దృశ్యాన్ని మనం



నిత్యం చూస్తూనే ఉన్నాం. భూమి అనేది ఆకలి తీర్చే కన్న తల్లి లాంటిది. ఆ భూమి భవిష్యత్ తరాలకు వారసత్వ సంపద! రైతు అంటే ప్రభుత్వాలు నిర్వచనం ప్రకారం పట్టా పాస్ బుక్ ఉంటే రైతు. ఒకప్పుడు భూమి అంటేపంటలు పండించే ఒక ప్రధాన సాధనం, ఒక బతుకు దెరువు, ఆ కుటుంబానికి వారసత్వ సంపద, ఒక భరోసా! ఆ గ్రామస్తుల ఆస్తి కానీ ఇప్పుడు భూమి అంటే పంటలు పండించే సాధనం కాదు. భూమి అంటే సామాజిక హోదాకు ప్రతిరూపం. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న రైతు బీమా, రైతు బంధు/ రైతు భరోసా, పన్నుల మినహాయింపు లాంటి పథకాలను ఉపయోగించుకోవడాకి ఐదుగుంటల నుండి వందల ఎకరాలలో కొనుగోలు చేస్తున్నారు. మాకు భూమి ఉంది అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నారు. సాధారణ ఉద్యోగి నుంచి మంత్రుల స్థాయి వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వందల ఎకరాలు కొని ఫామ్ హౌస్ కట్టుకొని సెలవు రోజులలో ఎంజాయ్‌చేయడానికి ఉపయోగపడుతున్న పంట పొలాలు. ఇవాళ రైతుల చేతిలో భూమిలేదు. భూమి పట్టా ఉన్నవారు రైతులుకారు. తెలంగాణలో భూమి పట్టాదారుల సంఖ్య2018 -19 లో 50,23,861, 2024-25 లో 70,60,000. పట్టా దారులు పెరుగుతున్నారు కానీ రైతులకు తగ్గుతున్నారు. భూమి ఉండాలి కానీ ఆ కుటుంబం వ్యవసాయం చేయదు. వ్యవసాయం చేసే యువకులకు పిల్లను ఇవ్వడానికి ముందుకు రావడం లేదంటే అతిశయోక్తి కాదు. సిద్ధిపేట జిల్లా, వర్గల్ మండలం, తునికి ఖల్సా గ్రామంలో గ్రామస్తులకు 1133ఎకరాలుంటే ఇతరులకు 1203ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. నేటి యువతరం సెక్యూరిటీ గార్డ్ గానైనా పనిచేయడానికి సిద్ధపడుతున్నారు కానీ వ్యవసాయం చేయడానికి ఇష్టపడడం లేదు. యువతరాన్ని వ్యవసాయం వైపు మళ్లించాలంటే కొన్నిసూచనలు. మనం వ్యవసాయదారులను గౌరవించాలి. వ్యవసాయం బతుకులపైన భరోసా కల్పించాలి. పెట్టిన పెట్టుబడులను తిరిగి రాబట్టుకునేటట్టు ఉండాలి. పండిన పంటలకు లాభసాటిధరలుండాలి. రుణసౌకర్యం కల్పించాలి. రైతు బీమాతో పాటు పంటల బీమాలు కచ్చితంగా అమలుచేయాలి. రైతుల పిల్లలకు రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలి. అభివృద్ధి పేరు మీద రైతుల దగ్గర నుండి బలవంతంగా పంటపొలాలను తీసుకోదదు. ●

# అంతర్జాతీయ గుర్తింపునకు బలూచిస్థాన్ నిరీక్షణ

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

బలూచిస్థాన్, కఠినమైన పర్వతాలు, విశాలమైన ఎడారులతో కూడిన ఈ భూమి, ఎప్పటికప్పుడు అణచివేతకు వ్యతిరేకంగా తిరగబడిన ప్రాంతం. స్వంత సంస్కృతి, చరిత్రతో గుర్తింపు పొందిన బలూచి ప్రజలు, పాకిస్థాన్ చేతిలో దశాబ్దాలుగా వ్యవస్థాపిత అణచివేతను, క్రూరత్వాలను ఎదుర్కొంటున్నారు. స్వతంత్ర బలూచిస్థాన్ డిమాండ్ ఒక ఆకస్మిక తిరుగుబాటు కాదు. బ్రిటిష్ వలస పాలన తర్వాత పాకిస్థాన్ రాష్ట్రం చేతిలోని శతాబ్దాల పోరాటం ఫలితం. ఈ ఉద్యమాన్ని అర్థం చేసుకోవడానికి, బలూచిస్థాన్ భౌగోళిక స్థితి, చారిత్రక నేపథ్యం, సామాజిక ఆర్థిక పరిస్థితులు స్వాతంత్ర్య డిమాండ్‌కు కారణమైన దమనవిధానాలను తెలుసుకోవాలి. భౌగోళికంగా, బలూచిస్తాన్ పాకిస్థాన్‌లో అంతర్భాగం. భూభాగం పరంగా అతిపెద్ద విశాలమైన ప్రాంతం. కానీ, జనసాంద్రత చాలా తక్కువ. ఇరాన్, అఫ్ఘానిస్థాన్ సరిహద్దులు అలాగే అరేబియన్ సముద్ర తీరం ఉండటం వల్ల ఇది భూరాజకీయంగా (జియో పాలిటిక్స్‌కి స్ట్రాటజిక్)ముఖ్యమైన ప్రాంతం. ఇక్కడి ఎడారుల క్రింద సహజవాయు వనరులు, బంగారం, రాగి వంటి ఖనిజాలు ఎన్నో ఉన్నాయి. ఈ వనరులు సంపదను తెచ్చి పెట్టాల్సినవి, కానీ అది శాపంగా మారింది. పాకిస్థాన్ ప్రభుత్వం, విదేశీ పెట్టుబడిదారులతో కలిసి, ఈ వనరులను దోచుకుంటోంది. కానీ బలూచి ప్రజలు బీభత్సమైన పేదరికంలో మగ్గుతున్నారు. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సేవలు విస్మరించబడ్డాయి. నిరుద్యోగం అధికం. బలూచిస్తాన్ నుండి సంపద ఇస్లామాబాద్‌కు ఇతర విదేశీ కంపెనీలకు వెళ్తుంది కానీ, స్థానికులకు ఏమీ లభించదు. చారిత్రకంగా, బలూచిస్థాన్ 1948లో పాకిస్థాన్‌తో బలవంతంగా కలిపేముందు స్వతంత్ర రాజ్యంగా ఉండేది. కలాత్ ఖాన్ (స్వతంత్ర పాలకుడు) సైనిక బెదిరింపులతో పాకిస్థాన్‌లో విలీనానికి అంగీకరించాల్సి వచ్చింది. ఈ నిర్ణయాన్ని బలూచి ప్రజలు ఎప్పటికీ అంగీకరించలేదు. అప్పటి నుండి, ప్రతి తిరుగుబాటును క్రూరమైన సైన్యదాడులతో అణిచివేసారు. 1970లలో, ఎన్నికైన బలూచిస్థాన్ ప్రభుత్వాన్ని



రద్దు చేసిన తర్వాత పూర్తి స్థాయి తిరుగుబాటు జరిగింది. దానితో సైన్యం హింసాత్మకంగా ప్రతిస్పందించి, వేలాది మందిని చంపింది. ఈ రోజుకూడా ఇదే విధానం కొనసాగుతోంది. బలవంతపు అదృశ్యాలు, న్యాయవిధానం లేని హత్యలు, సామూహిక స్థానభ్రంశం అనేవి రోజువారీ సంఘటనలు. పాకిస్థాన్ సైన్యం ఏ విధమైన శిక్ష లేకుండా కార్యకలాపాలు చేస్తోంది. హక్కులు లేదా స్వయం ప్రభుత్వం గురించి మాట్లాడే కార్యకర్తలు, పత్రికా సంపాదకులు, విద్యార్థులను కూడా అత్యాచారాలు చేస్తోంది. 'కిల్ అండ్ డంప్' విధానం క్రింద యువకులను గుట్టుగా కిడ్నాప్ చేసి, చంపి గోతిలో పాతిపెడతారు. ఆ శవాలు ఎప్పుటి కో దొరుకుతాయి. ప్రజల్లో అలాంటి భయాన్ని పాకిస్థాన్ ఆర్మీ పెంచి పోషించింది. కానీ బలూచి ప్రజల ధైర్యాన్ని అణచివేయలేకపోయింది. సామాజికంగా ఆర్థికంగా, బలూచిస్థాన్ ఉద్దేశపూర్వకంగా వెనుకబడిన ప్రాంతంగా ఉంచేశారు. అక్షరాస్యత రేటు పాకిస్థాన్తో పోలిస్తే అత్యంత తక్కువ. ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో లేవు. పాకిస్థాన్ విధానాలు బలూచి గుర్తింపును అణచివేయడానికి నాన్ బలూచి వలసదారులను ఇక్కడికి తెచ్చి జనాభా నిర్మాణాన్ని మార్చడానికి ప్రయత్నిస్తోంది. ప్రజల సాంస్కృతిక జీవనాన్ని కూడా అణచివేస్తుంది. బలూచి భాషను అణచివేస్తున్నారు, బలవంతంగా ఉర్దూ భాషను వారిపై రుద్దుతున్నారు. వారి సంప్రదాయాలను 'వెనుకబడినవి' అని తిరస్కరిస్తున్నారు. మీడియాపై నియంత్రణ విధించారు. అంతర్జాతీయ ప్రేక్షకులను ఈ అత్యాచారాలను డాక్యుమెంట్ చేయడానికి అనుమతించరు. పాకిస్థాన్ ప్రచారం బలూచి జాతీయవాదులను "తీవ్రవాదులు' గా చిత్రీకరిస్తుంది, కానీ నిజానికి వారి పోరాటం రాష్ట్రస్పాన్సర్ చేయబడిన అణచివేతకు వ్యతిరేకంగా జీవిత పోరాటం చేస్తున్నారు. ఆర్థికంగా, బలూచిస్థాన్ దోపిడీకి గురైన ప్రాంతం. చైనా, పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ) వంటి బహుళ బిలియన్ డాలర్ ప్రాజెక్టులు బలూచి భూముల్లోకి ప్రవేశిస్తున్నాయి. కానీ ప్రజలకు ఏమీ లాభంలేదు. బదులుగా, వారి భూములు జప్తు చేయబడుతున్నాయి. పర్యావరణ నాశనం జరుగుతోంది. చైనా పాకిస్థాన్ మిలిటెంట్లు మాత్రం వారిని క్రూరంగా హింసించే వారు. అనేక తిరుగుబాట్లు జరిగాయి. అందుకే ఇప్పుడు పాకిస్థాన్ మిలిటరీ పై తిరుగుబాటు చేసి, స్వాతంత్ర్య ప్రకటన చేశారు. వారి సరిహద్దులతో కూడిన మ్యాప్ రూపొందించి, జాతీయ జెండాను ఎగురవేశారు నెట్‌లో అదృశ్యాలను పోస్ట్ చేశారు. భారతదేశాన్ని, ఐక్యరాజ్యసమితిని తమ రిపబ్లిక్ బలూచిస్తాన్‌ను గుర్తించమని కోరుతున్నారు. ●

# రాష్ట్రపతిపాలన సైతం మణిపూర్‌లో విఫలం



## గవర్నర్‌ను వెంటనే రీకాల్‌చేయాలి

**ఇంఫాల్, మే 27:** ప్రభుత్వరంగ సంస్థ ఆధ్వర్యంలోనడుస్తున్న బస్సులపై రాష్ట్రంపేరును తుడిచేస్తే అడిగే దిక్కులేదని, రాష్ట్రపతి పాలన విధించినప్పటికీ మణిపూర్‌లో శాంతియుత వాతావరణం ఏర్పడలేదని,రాష్ట్రం, కేంద్రం రెండూ కూడా విఫలం అయ్యాయని మణిపూర్ పిసిసి చీఫ్ కీషమ్ మేఘచంద్ర ఆరోపించారు. రాష్ట్రంలో శాంతినెలకొల్పడంలో రాష్ట్రపతి పాలన పూర్తిగా విఫలం అయిందన్నారు. గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లాను వెంటనే కేంద్రం రీకాల్‌చేయాలని డిమాండ్‌చేసారు. ఫిబ్రవరి 13న కేంద్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించింది. ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్ రాజీనామాచేయడం, సుదీర్ఘకాలంగా రాష్ట్రంలో హింస అట్టుడికిపోవడంతో కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. రాష్ట్ర అసెంబ్లీ కాలపరమితి 2027 వరకూ ఉన్నప్పటికీ సస్పెండ్‌చేసి రాష్ట్రపతి పాలన విధించారు. తన సోషల్‌మీడియా పోస్టులో కీషమ్ మాట్లాడుతూ డబుల్ ఇంజిన్‌ప్రభుత్వం మణిపూర్‌లో ఇప్పటికే రెండేళ్లుగా విఫలం అయిందని, రాష్ట్రపతి పాలనలో కూడా కేంద్రం మణిపూర్‌లో విఫలం అయిందన్నారు. వాంగ్‌ఖెమ్ ఎమ్మెల్యేకూడా అయిన పిసిసి చీఫ్ ప్రధానిమోడీ సైతం మణిపూర్‌పై దృష్టిపెట్టలేదని, ఇప్పటివరకూ పర్యటించలేదని హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామాచేసి మణిపూర్ గవర్నర్‌ను రీకాల్ చేయాలని డిమాండ్‌చేసారు. గడచిన కొన్ని రోజులుగా రాష్ట్రంలో నిరసనలు వెల్లువెత్తడంతో పిసిసి చీఫ్ స్పందించారు. గతవారం ఒక ప్రభుత్వ బస్సు ముందుభాగంలో ఉన్న రాష్ట్రం పేరును తొలగించడంతో హింస మళ్లీ ప్రజ్వరిల్లింది. 20వ తేదీ జరిగిన ఈసంఘటనపై గవర్నర్ క్షమాపణలు చెప్పాలని ఆందోళనకారులు డిమాండ్‌చేస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది గ్వాల్టాబి చెక్‌పోస్టువద్ద బస్సును నిలిపివేసారు. డిఐపిఆర్ సిబ్బందిని ఆ బస్సు పైభాగంలో ఉన్న రాష్ట్రం పేరును తెల్లకాగితంతో మూసేయాలని ఆదేశించారు. ఉఖ్రుల్ జిల్లాలోని షిరూయి లిలీ వేడుకలకు వెళుతున్న జర్నలిస్టుల బస్సుపై సెక్యూరిటీసిబ్బంది నిర్బంధంగా రాష్ట్రం పేరుతొలగించారన్నారు. గవర్నర్ స్వయంగా మణిపూర్ పదం తొలగించాలని సూచించడం వల్లనే ప్రభుత్వ రవాణా బస్సుపై ఈ పేరు తొలగించారని వారు తీవ్రనిరసన తెలిపారు. ఆరుకిలోమీటర్లమేర మానవహారం నిర్మించి తమ నిరసనను తెలిపారు. ఇంఫాల్ ఎయిర్‌పోర్టు నుంచి కీసమ్‌పట్‌వరకూ ఈ మానవహారం రిగింది. గవర్నర్ హెలికాప్టర్‌పై రాజ్‌భవన్‌కు వెళ్లడంపైనా పిసిసిచీఫ్‌ఘాటు విమర్శలుచేసారు.



## రక్షణరంగానికి అధునాతన
# ఐదోతరం యుద్ధవిమానం

### 2030నుంచి తయారీకి ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ రెడీ

**న్యూఢిల్లీ, మే 27:** భారత్ రక్షణరంగంలోకి ప్రతిష్టాత్మకమైన ఐదోతరం యుద్ధవిమానం వస్తోంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ వివిద పారిశ్రామికసంస్థల భాగస్వామ్యంతో ఈ అధునాతన యుద్ధవిమానాన్ని తయారుచేసింది. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉంచేలా ఈ అధునాతన మధ్య తరహా యుద్ధ విమానం (ఎఎంసిఎ)ను రూపొందించాలని అనుమతించారు. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ(ఎడిఎ)ఈరంగ పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ యుద్ధవిమానం రూపొందిస్తున్నట్లు రక్షణరంగ అధికారులు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లోకూడా వీటి తయారీకి అనుమతివ్వాలని రక్షణశాఖ భావిస్తోంది. కంపెనీలు స్వతంత్రంగాను, లేదా జాయింట్ వెంచర్లు, లేదా కన్సార్టియమ్‌ల తరహాలో రూపొందించుకోవచ్చని, బిడ్డరు మాత్రం భారతీయ కంపెనీ అయిఉండాలని, భారత చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటుందని రక్షణశాఖ తెలిపింది. ఏరోస్పేస్ రంగంలో ఆత్మనిర్భర్‌భారత్‌ను సాధించే దిశగా ఈ యుద్ధ విమానం తయారీ ఉంటుందని రక్షణరంగం భావిస్తోంది. ఎడిఎ ఇందుకోసం ముందు ఆసక్తి ఉన్న పార్టీల దరఖాస్తులను కోరుతూ నోటిఫికేషన్ జారీచేస్తుంది. రక్షణమంత్రిత్వశాఖలో ఎడిఎ ఒక స్వతంత్ర ప్రతిపత్తికలిగిన వ్యవస్థ కావడం, యుద్ధవిమానాల తయారీలో నైపుణ్యం ఉండటంతో ఈ సంస్థ ఆధ్వర్యంలోనే కొత్త 5వ జెన్ యుద్ధవిమానం రూపొందుతోంది. అధునాతన ఆయుధాలను సైతం తీసుకెళ్లే సామర్థ్యంతో ఈ యుద్ధవిమానం ఉంటుంది. భారతీయ వాయుసేన అవసరాలకు తగినట్టుగా నిర్మిస్తారు. 2030 తర్వాతనుంచి ఈ విమానాల తయారీ ప్రారంభిస్తారు. మెరుపుదాడులు, అతిసమీపంనుంచి దాడులు, స్వింగ్‌రోల్ వంటివి ఈ విమానం ప్రత్యేకతలు. అంతేకాకుండా భావితరం క్షిపణులు కూడా ఈ విమానంలో తీసుకెళ్లేవిధంగా ఏర్పాట్లు ఉంటాయి. కేవలం అమెరికా, రష్యా,చైనాలు మాత్రమే ఇప్పటి వరకూ ఐదోతరం యుద్ధవిమానాలు రూపొందించాయి. ఈ విమానం రెండి ఇంజన్ల మధ్యతరహా మల్టీరోల్ ఎయిర్‌క్రాఫ్ట్‌గా పనిచేస్తుంది. 25 టన్నుల బరువుతో అధునాతన శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో రూపొందుతుంది.



## భారత్‌తో శాంతి చర్చలకు
# పాకిస్థాన్ సిద్ధమే

### ఇరాన్ పర్యటనలో పాక్‌ప్రధాని షెహబాజ్

**టెహ్రాన్, మే 27:**పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తదితర పరిణామాలతో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ మరోసారి శాంతిచర్చలు ప్రస్తావించారు. భారత్‌తో శాంతి చర్చల గురించి ప్రస్తావిస్తూ కశ్మీర్, ఉగ్రవాదం, వాణిజ్యం, జల వివాదం వంటి దీర్ఘకాలిక సమస్యలపై భారత్‌తో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నాలుగు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు వెళ్లారు. ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో సమావేశమయ్యారు. ఈ క్రమంలో సంయుక్త విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మా పొరుగు దేశంతో (భారత్) శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నాం. వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కూడా ఇండియాతో మాట్లాడటానికి మేము సిద్ధం. పాక్ శాంతిని కోరుకుంటున్నదని శాంతి చర్చల ద్వారా ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తాం. భారత్ నిజంగా శాంతియుత వాతావరణాన్ని కోరుకుంటున్నట్లైతే శాంతి చర్చల ప్రతిపాదనలకు అంగీకరించాలని షెహజాజ్ షరీఫ్ అన్నారు. కాగా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తమకు అప్పగిస్తేనే పాకిస్థాన్‌తో చర్చలు జరుపుతామని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. అయినప్పటికీ ఇతర సమస్యల కోసం శాంతి చర్చలకు షెహబాజ్ పిలుపునివ్వడం గమనార్హం. భారత్, పాకిస్థాన్ మధ్య శాశ్వత కాల్పుల విరమణకు ఇరాన్ మద్దతును ప్రకటించిదని ఆ దేశ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తెలిపారు.

## పహల్గాంలో సిఎం ఒమర్ అబ్దుల్లా
# కేబినెట్ సమావేశం



**శ్రీనగర్, మే 27:** పహల్గాంలో అమాయక పర్యాటకులపై ఉగ్రమూకలు జరిపిన దాడి తర్వాత జమ్ముకాశ్మీర్ పర్యాటక రంగానికి విఘాతం కలిగింది. ప్రత్యేకించి పహల్గాంకు యాత్రీకులు పూర్తిగా రావడం మానేసారు. దీనితోపాటు కాశ్మీర్‌లోని దాల్‌లేక్ ఇతర పర్యాటక ప్రాంతాలన్నీ కూడా మూతపడుతున్నాయి. పర్యాటక రంగమే ప్రధాన జీవనాధారంగా కొనసాగే కాశ్మీర్‌లో ఈరంగం పరిపుష్టంచేసేందుకు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రత్యేక కసరత్తులు చేపట్టారు. దక్షిణకాశ్మీర్‌లోని పహల్గాంలోనే తన కేబినెట్ సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించారు. తద్వారా కాశ్మీర్‌లో పర్యాటకులకు పూర్తి రక్షణ ఉంటుందని, భద్రత కల్పిస్తారన్న నమ్మకం పెంచేందుకే ఈచర్యలు తీసుకుంటున్నట్లు ఆయన సన్నిహితులు చెపుతున్నారు. పహల్గాంలోని పర్యాటక వ్యాపారంచేసేవారితోకూడా ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు కలిసిచర్చలుజరిపారు. ఏప్రిల్ 22 దాడి తర్వాత లోయలో పర్యాటకం ఎలా వృద్ధిచేయాలన్న అంశంపై వారినుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. మంగళవారం కేబినెట్ సమావేశం నిర్వహించడం ద్వారా కాశ్మీర్‌లో పర్యాటకులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందన్న విశ్వాసం పెంపొందించినట్లవుతుందని ఒమర్ మంత్రివర్గం భావిస్తోంది. ఇప్పటివరకూ శ్రీనగర్, జమ్ముల్లో మాత్రమే జరిగే కేబినెట్ సమావేశాలు మొట్టమొదటిసారి బయటి ప్రాంతం అయిన పహల్గాంలో జరుగుతోంది. పహల్గాంలో దాడి తర్వాత పర్యాటకులందరూ ఎవరిప్రాంతాలకు వారు వెళ్లిపోయారు. శ్రీనగర్ ఇతరప్రధాన ప్రాంతాల్లో హోటళ్లు ఖాళీ అయిపోయాయి. దక్షిణకాశ్మీర్, సోనామార్గ్, గుల్మార్గ్ వంటి ప్రాంతాల్లో ఆతిథ్యరంగం పూర్తిగా అడుగంటిపోయింది. మంగళవారం కేబినెట్ సమావేశం తర్వాత బుధవారం ఉత్తరకాశ్మీర్‌లోని గుల్మార్గ్‌లో అత్యున్నత స్థాయిసమావేశం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి, కేబినెట్‌మంత్రులు, సిఎం సలహాదారు, ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వశాఖల అధిపతులు, సీనియర్ సివిల్ పోలీస్ అధికారులు ఈసమావేశంలో పాల్గొంటారు. ఇలాంటి సమావేశం వల్ల కొంతమేలు జరుగుతుందని అక్కడి వ్యాపారులు చెపుతున్నారు. సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే తన్వార్ సాదిక్‌మాట్లాడుతూ ప్రజలవద్దకే ప్రభుత్వం అన్న రీతిలో ఈసమావేశాలు నిర్వహిస్తున్నారనిదీనివల్ల ప్రజల్లో మరింతనమ్మకం పెరుగుతుందన్నారు.

## జార్ఖండ్‌లోఎన్‌కౌంటర్.. మావోయిస్టు కీలకనేత హతం

**రాంచి, మే 27:** జార్ఖండ్‌పరిధిలోని పలాము మహుదానంద పంచాయితీపరిధిలో 12 గంటలపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు టాప్ నాయకుడు తులసి భూయాన్‌ను భద్రతా దళాలు మట్టుపెట్టారు. రాత్రి ఏడుగంటలకు ఆ కాల్పులు ప్రారంభించారు. సోమ, మంగళ వారాల్లోకూడా కొనసాగాయి. మావోయిస్టు నాయకుడి మృతదేహంతోపాటు సెల్ఫ్‌లోడింగ్ రైఫిల్ కూడా అక్కడ రికవరీచేసుకన్నారు. 15 లక్షల రివార్డు ఉన్న మావోయిస్టునేత నితేష్ యాదవ్‌కు కూడా బుల్లెట్ గాయాలయినట్లు పోలీసులు గుర్తించారు. సుమారు ఆరుడజన్ల కేడర్లకు నితీష్ యాదవ్ నేతృత్వం వహిస్తు న్నాడు. సంజయ్ గోద్రామ్‌కూడా వీరిలో ఉన్నాడు. ఆతని తలపైనా 10 లక్షల రివార్డుఉంది. ఇపుడు నితేష్ జార్ఖండ్, బీహార్ పోలీసు లకు సవాల్‌గా మారడంతో పోలీసులు నిరంతర గాలింపుచేపట్టారు. గడచిన 15ఏళ్లనుంచి ఆతనికోసం వేట ప్రారం భించారు. నితేష్‌యాదవ్ ఆతని స్క్వాడ్ మహుదానర్‌పికెట్ వద్ద ఉన్నట్లుతేలింది. మేజర్ మావోయిస్టు కార్యాకలాపాలకు శ్రీకారంచుట్టారని తెలియడంతోనే పలాము ఎస్పీ రిష్మారమేషన్‌గాలింపు ముమ్మరం చేసారు. జార్ఖండ్ జాగ్వార్ సిఆర్‌పిఎఫ్‌లతో జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. గాలింపులో బలగాలకుతారసపడిన మావోయిస్టులు కాల్పులు జరపడంతో ఎదురుకాల్పులు ప్రారంభించారు. రెండు రోజులపాటుజరిగిన ఈ కాల్పుల్లో తుల్సిభూయాన్ అనే సీనియర్‌నేత హతమయినట్లు ప్రకటించారు. ఎన్‌కౌంటర్ తర్వాతకూడా గాలింపు చేపట్టారు. ఇపుడు ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం మావోయిస్టులకు సురక్షిత హాబ్‌గా కొనసాగుతోంది. దీనిసమాచారం పూర్తిగా తెలుసుకున్నదళాలు ఆప్రాంతంచుట్టుముట్టాయి. బీహార్, జార్ఖండ్‌లకు సరిహద్దుల్లో ఉన్న ఈప్రాంతంలో నక్కిన మావోయిస్టులు పలాములో ఆపరేషన్ పూర్తిచేసి ఇక్కడే దాక్కునేవారని తేలింది.

## ఆపరేషన్ సిందూర్‌పై బిఎస్‌ఎఫ్ విడియో

### 2.2 కిలోమీటర్లు దూసుకుపోయి ధ్వంసంచేసాం: బిఎస్‌ఎఫ్ ఐజి శశాంక్ ఆనంద్

**శ్రీనగర్, మే 27:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను త్రివిధదళాలు సమన్వయంతో ధ్వంసం చేశాయి. కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించి ఉగ్రమూకల పనిపట్టాయి. ఇక ఆపరేషన్‌కు సంబంధించిన దృశ్యాలను మన బలగాలు గత కొన్ని రోజులుగా ఎక్స్ వేదికగా షేర్ చేస్తున్నాయి. తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ శత్రుదేశాలకు స్ట్రాంగ్ మెసేజ్ ఇస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ వివరాలను వివరిస్తూ.. తాజాగా బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కూడా ఆ తరహా విడియోని పంచుకుంది. అందులో మూడు టెర్రర్ లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసినట్లు చూపించింది. ఈ మేరకు పాక్‌లో 2.2 కిలోమీటర్ల దూరం చొచ్చు కెళ్లి ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు ఖచ్చితమైన దాడులను నిర్వహించారు. పాక్ ఆర్మీ పోస్టులపై కూడా దాడిచేసి ధ్వంసం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలను జమ్ము ఫ్రాంటియర్ బీఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శశాంక్ ఆనంద్ విడుదలచేసారు. మే 9, 10 తేదీల మధ్య రాత్రి సరిహద్దు సమీపంలో లష్కరే తోయిబాకు చెందిన లూని ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ను నాశనం చేశాం. ఆర్‌ఎస్ పురా సెక్టార్‌కు ఎదురుగా ఉన్న మస్త్‌పూర్ అనే మరో లాంచ్‌ప్యాడ్‌ను కూడా ధ్వంసం చేశాం. భారత దళాల దాడులతో పాక్ రేంజర్లు అక్కడి నుంచి పారిపోయారని జమ్ము ఫ్రాంటియర్‌లోని బీఎస్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అన్నారు.

## కర్ణాటకలో ఇద్దరుబిజెపి ఎమ్మెల్యేలపై
# బహిష్కరణ వేటు



**బెంగళూరు, మే 27:** ఇద్దరు బిజెని ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు పడింది. పార్టీ నియమాలను ఉల్లంఘించారనే కారణంతో బిజెపి వారిపై వేటు వేసింది. కర్ణాటకకు చెందిన ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలు ఎస్టీ సోమశేఖర్, ఎ శివరామ్ హెబ్బర్ ఆరేసి ఏళ్లపాటు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీకి చెందిన కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఈ ఏడాది మార్చి 25న ఆఇద్దరు ఎమ్మెల్యేలకు పార్టీ షాకాజ్ నోటీసులు ఇచ్చిందని, ఆ నోటీసులకు వారు సమాధానాలు ఇచ్చారని, వారిచ్చిన సమా ధానాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతనే వారిపై బహిష్కరణ వేటు వేశామని బిజెపి కేంద్ర క్రమశిక్షణ కమిటీ తెలిపింది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా వారు పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటు వేశారని, దానిపై షాకాజ్ నోటీసు ఇచ్చినా వారి నుంచి సరైన సమాధానం రాలేదని, అందుకే ఆ ఇద్దరిపై బహిష్కరణ వేటు వేశామని పేర్కొంది.

## పాక్‌వైపునుంచి పేలుడు సామగ్రిని తీసుకోబోయి
# అనుమానిత బబ్బర్‌ఖల్సా సానుభూతిపరుడు మృతి

**అమృత్‌సర్, మే 27:** పాకిస్తాన్ కేంద్రంగాపనిచేస్తున్న బబ్బర్‌ఖల్సాతో లింకులు ఏర్పాటుచేసుకుని డ్రోన్లద్వారా వచ్చే పేలుడు పదార్థాలను స్వాధీనంచేసుకునే యత్నంలో సామగ్రి పేలి ఒక వ్యక్తిచనిపోయాడు. మజీతారోడ్డు బైపాస్‌లోని డీసెంట్ అవెన్యూకాలనీలో ఈసంఘటన జరిగింది. పోలీసులకు ముందుగానేసమాచారం అందడంతో ఆతని ఆచూకీతోపాటు మరికొందరు ఆతని సన్నిహితులకోసం గాలింపు చర్యలు చేపట్టారు. పాకిస్తాన్ మద్దతు ఉన్న ఉగ్రగ్రూపుతో మృతునికి సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నారు. పోలీస్, ఫోరెన్సిక్ సిబ్బంది ఈ పేలుడు పదార్థం తీవ్రతను మదింపుచేస్తున్నారు. పేలుడు తీవ్రతకు మృతుడి రెండుచేతులు కూడా భుజాల వరకూ కాలిపోయాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ఈ ప్రాంతంలో భారీ పేలుడు శబ్దం వినిపించిందని, దీనితో స్థానికులంతా ఆప్రాంతానికి వెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. సదర్ పోలీస్‌స్టేషన్ నుంచి సిబ్బంది, బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌లు ఆప్రాంతానికి వెళ్లాయి. సిసిటివి ఫుటేజిని కూడా స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించినా ఫలితంలేదు. చనిపోయినట్లుధృవీకరించారు. అమృత్‌సర్ రూరల్ ఎస్‌ఎస్‌పి మణీందర్‌సింగ్ మాట్లాడుతూ తీవ్ర గాయాలకులోనయి ఈ వ్యక్తి వివరాలను ప్రస్తుతం ఆరాతీస్తున్నట్లు చెప్పారు. డ్రోన్లద్వారా వచ్చిన పేలుడు సామగ్రిని తీసుకునేందుకు వచ్చి ఉంటాడని,ఆ సామగ్రిని తీసుకోవడంలో అజాగ్రత్తవల్లపేలిపోయి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నామని, అయితే ఈ కన్‌సైన్‌మెంట్ పాకిస్తాన్‌నుంచే వచ్చిందని కూడా ఆయన సందేహం వ్యక్తంచేసారు. బోర్డర్‌రేంజ్ డిఐజి సతీందర్‌సింగ్‌మాట్లాడుతూ ఐఎస్‌ఐ మద్దతున్న బబ్బర్‌ఖల్సా ఈ సంఘటన వెనుక ఉన్నట్లు తెలుస్తోందని, ప్రాంతంలో శాంతికి భగ్నం కలిగించే కుట్రలుచేస్తోందని తెలిపారు. ఈ సంఘటనలో గ్యాంగ్‌స్టర్లు, ఉగ్రవాదుల ప్రమేయం లేదని, ఈ వ్యక్తి తుక్కు వ్యాపార డీలర్‌అని పాత బాంబు మెటల్ వేస్ట్‌ను నిర్వీర్యం చేసే క్రమంలో కూడా ఇలాంటివి జరుగుతాయన్నారు.


## బీహార్ సరిహద్దుల్లో
# నేపాల్ డ్రోన్లు

### హై అలర్ట్‌ప్రకటించిన ప్రభుత్వం



**పాట్నా, మే 27:** భారత్‌నేపాల్ సరిహద్దు జిల్లాల్లో డ్రోన్లు ప్రవేశించడంతో బీహార్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. సుమారు 15 నుంచి 20 వరకూ డ్రోన్లు నేపాల్ గగనతలం నుంచి బీహార్‌లోకి ప్రవేశించి ముందురోజు రాత్రి చక్కర్లు కొట్టాయి. కమల్లా సరిహద్దు పోస్టుపరిసరాల్లో సుమారు 40 నిమిషాలపాటు ఈ డ్రోన్లు చక్కర్లుకొట్టాయి. మధుబని జిల్లాలో నేపాల్‌సరిహద్దు ఉంది. 15నుంచి 20 డ్రోన్లు కొంత సామగ్రితో వస్తున్నట్లుగా కనిపించాయని, కమ్లా సరిహద్దు చెక్‌పోస్టువద్ద రాత్రి 7.30 నుంచి 8 గంటలప్రాంతంలో తిరుగాడినట్లు ఎస్పెస్పీ వివేక్ ఒఝూ చెప్పారు.మళ్లీ తిరిగి నేపాల్‌వైపు వెళ్లిపోయాయయని, బీహార్‌లో తిరిగిన తర్వాత నేపాల్ సరిహద్దుల్లో పశ్చిమ, తూర్పు ప్రాంతాలకు ఇవి వెళ్లినట్లు గుర్తించామన్నారు. దీనితో దర్భంగా ఎయిర్‌ఫోర్స్, ఢిల్లీ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లకు సమాచారం అందించామని, వెంటనే హై అలర్ట్‌కూడా ప్రకటించినట్లు తెలిపారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి హైఅలర్ట్ కొనసాగుతున్నదన్నారు. ఈడ్రోన్లు నిత్యంజరిగే విన్యాసాల్లో భాగంగా వచ్చాయా అన్నదానిపై ఆరాతీస్తున్నారు.ఇదే విషయమై సమగ్ర దర్యాప్తు ప్రారంభించామని డిప్యూటి కమాండెంట్ ఒఝూ తెలిపారు. సరిహద్దుల్లో తీవ్రస్థాయి తనిఖిలుచేస్తున్నామని ఎస్‌హెచ్‌ఒ రాకేష్‌కుమార్ తెలిపారు. పోలీస్ జాగిలాలను కూడా ప్రవేశపెట్టామని, స్కానింగ్‌మెషిన్లకూడా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# జ్యోతి మొబైల్స్‌నుంచి 12 టెరాబైట్ల డేటా రికవరీ



**న్యూఢిల్లీ, మే 27:** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఇక ఈ కేసు దర్యాప్తు ముమ్మురంగా కొనసాగుతోంది. ఇప్పటికే ఆమె ఫోన్లు, ల్యాప్‌టాప్‌ను దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో డిలీట్ అయిన సమాచారాన్ని దర్యాప్తు అధికారులు రికవరీ చేస్తున్నారు.సుమారు 12 టెరా బైట్ల డేటాను రికవరీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జ్యోతి మల్హోత్రాకు చెందిన మూడు ఫోన్ల నుంచి 12 టెరా బైట్ల డేటాను స్వాధీనం చేసుకున్నాం. రికవరీ చేసిన డిజిటల్ డేటాను పరిశీలిస్తున్నాము. ఆమె ల్యాప్‌టాప్‌లోని డేటాను ఇంకా పరిశీలించాల్సి ఉందని సీనియర్ పోలీసు అధికారిని ఊటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వచ్చాయి. అదే విధంగా జ్యోతి మల్హోత్రా నాలుగురు పాకిస్థానీ నిఘా ఏజెంట్లతో నేరుగా సంప్రదింపులు జరిపినట్లు కూడా తేలింది. వీరిలో ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌ను సందర్శించినప్పుడు పరిచయమైన డానిష్, అహ్సన్, షాహిద్ ఉన్నారు. దీంతో పాక్ భద్రతా సంస్థలో వీరి పాత్ర గురించి అధికారులు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా పాక్ కోసం గూఢచర్యం చేసిందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాకు సంబంధించి కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. పాకిస్థాన్ పర్యటనలో అక్కడి అధికారులు ఆమెకు రాచమర్యాదులు చేసారు. లాహోర్‌లోని అనార్కలీ బజార్‌ని సందర్శించిన సమయంలో యూట్యూబర్‌కు ఏకంగా ఆరుగురు గన్‌మెన్లు ఏకే 47తో భద్రత కల్పించినట్లుగా తేలింది. స్కాట్లాండ్‌కు చెందిన ఓ యూట్యూబర్ వీడియోతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జ్యోతికికల్పించిన సెక్యూరిటీని చూసి స్కాట్లాండ్ యూట్యూబర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'కాలమ్ అబ్రాడ్' అనే యూట్యూబర్ స్కాటిష్ పౌరుడు కాలమ్ మిల్ గత మార్చి నెలలో పాక్‌లో పర్యటించారు. లాహోర్‌లోని ప్రసిద్ధ అనార్కలీ బజార్‌లో తిరుగుతుండగా.. అక్కడ కొందరు తుపాకులతో కనిపించారు. వారి చొక్కాలపై 'నో ఫియర్' అని రాసి ఉంది. స్కాటిష్ యూట్యూబర్ విడుదల చేసిన తాజా వీడియోలో ఆయన పాకిస్థాన్‌లోని అనార్కలి బజార్‌లో జ్యోతి మల్హోత్రాతో మాట్లాడుతున్నారు. ఇందులో ఆమె 'మొదటిసారి పాకిస్థాన్ వచ్చారా' అంటూ కల్లమ్‌ను ప్రశ్నిస్తున్నది. 'లేదు ఇది ఐదోసారి' అంటూ ఆయన సమాధానమిచ్చారు. తాను ఇండియన్‌ను అంటూ ఆమె పరిచయం చేసుకుంది. అయితే పాకిస్థాన్ ఆతిథ్యం గురించి జ్యోతిని కల్లమ్ ప్రశ్నించగా గొప్పగా ఉందంటూ ఆమె సమాధానమిచ్చింది. అయితే ఆమె వెంట ఆరుగురు సాయుధులైన పోలీసులు ఉండడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన చెప్పుకొచ్చాడు.

# కారులోనే కుటుంబం ఆత్మహత్య!

### కోట్ల రూపాయల్లో అప్ప, వ్యాపారంలో నష్టాలు



**చండీఘర్, మే 27:** కోట్లరూపాయల్లో అప్పులు పేరుకుపోవడం, వ్యాపారంలో నష్టాలు పెరిగిపోయి ఒక కుటుంబం మొత్తం కారులోనే ఆత్మహత్యకు పాల్పడింది. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌కు చెందిన కుటుంబం హర్యానాలోని పంచకుల వద్ద రాత్రివేళ ఈ ఆత్మహత్యకు పాల్పడింది.

కుటుంబంమొత్తం విషరసాయనాలు సేవించి కారులోనే ఆత్మహత్యచేసుకున్నారు. పంచకుల సెక్టార్ 27వద్ద పార్కుచేసిన కారులో మొత్తం అందరూ విగతజీవులై పడి ఉన్నారు. వెనుక అద్దాలను ఒక టవల్‌తో కవర్‌చేసారు. కారును లోపలినుంచే లాక్‌చేసారు. ఆరోడ్డున పోయే పాదచారులు అనుమానం వచ్చి తొంగిచూస్తే లోపల స్పృహతప్పి పడి ఉన్న వ్యక్తులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తక్షణ స్పందన వాహనాలు వెంటనే స్పాట్‌కు వచ్చాయి. కారులో ఏడుగురు ఉన్నట్లు గుర్తించి వారంతాకూడా స్పృహలో లేనట్లు గుర్తించారు. సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

పంచకులలో భాగేశ్వర్‌ధామ్ ఏర్పాటుచేసిన హనుమాన్‌కథను వీక్షించేందుకు వారంతా బయలుదేరినట్లు తేలింది. కార్యక్రమం ముగిసాక వారంతా డెహ్రాడూన్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలోనే ఈ ఆత్మహత్యలకు పాల్పడినట్లు తేలింది.

42 ఏళ్ల ప్రవీణ్ మిట్టల్; తండ్రి దేశ్‌రాజ్ మిట్టల్, ఆయన భార్య, ప్రవీణ్ భార్య,మరో ముగ్గురుచిన్నారులు, ఇద్దరుటీనేజి కుమార్తెలు, ఒక కుమారుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తేలింది. ఈ కుటుంబానికి టూర్స్ ట్రావెల్స్ బిజినెస్ ఉంది. ఈవ్యాపారం విపరీత నష్టాల్లో ఉన్నట్లు తేలింది. పోలీసులువచ్చిన తర్వాత కూడా వారిలో మిట్టల్ ఒక్కటే కొన ఊపిరితో ఉన్నాడు. తీరా ఆసుపత్రికి తీసుకెళ్లాక చనిపోయినట్లు తేలింది. చేతిరాతతో రాసిన లేఖను కారునుంచి స్వాధీనంచేసుకున్నారు. పంచకుల డిప్యూటి కమిషనర్ హిమానరది కౌశిక్, లా అండ్ ఆర్డర్ డిసిపి అమిత్ దహియాలు ఆ ప్రాంతానికిచేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

ఆరుగురిని ఓజాస్ ఆసుపత్రికితీసుకెళ్లారు. అయితే అప్పటికే వారు చనిపోయినట్లు ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. మరో వ్యక్తిని సివిల్ ఆసుపత్రికే తీసుకెళ్లారు. ఆతడిని కూడా చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రాథమికంగా ఇదొక ఆత్మహత్యకేసుగా నిర్ధారించారు. ఆర్థిక సమస్యలే ఈ ఆత్మహత్యకు కారణమని గుర్తించారు. పంచకులలో నివసిస్తూ వ్యాపారం నిర్వహించారు.

తొలినాళ్లలో ఆర్థికంగా సజావుగానే సాగిన తర్వాత డెహ్రాడూన్‌కు వెళ్లిన తర్వాతనుంచి వ్యాపారం నష్టాల్లో నడించింది. దీనితో కోట్లరూపాయలు అప్పు పేరుకుపోయింది. మృతదేహాలను సివిల్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# పంటలు పండక...., సాగునీరు అందక..,

## బ్రతుకు భారమై పోతుందంటున్న నిర్వాసితులు,



**జీలుగుమిల్లి, మే-27 ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసాం, గతం ఎంతో ఘనం అన్నట్టు, ఉన్న ఊరు కన్న తల్లి లాంటి తమ గ్రామాలలో వర్షాధారం మీద ఆధారపడకుండా భూముల్లో బోర్లు వేసుకొని రెండు పంటలు పండిస్తూ జీవనం సాగించేవారుమని మండలంలో పూచికపాడు తెల్లవరం నిర్వాసిత గిరిజనులు పేర్కొంటున్నారు. ఇప్పుడు తమ జీవన విధానం అంతా తారుమరైపోయిందని, ప్రభుత్వం ల్యాండ్ టు ల్యాండ్ కింద 150 కుటుంబాలకు ఒక 70 ఎకరాలు తమకు కేటాయించిందని, ఈ భూములకు సాగునీరు లేక అవస్థలు పడుతున్నామని గ్రామానికి చెందిన నిర్వాసితులు యండపల్లి రాజు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఏక కరువు పెడుతూ..,

**ప్రైవేటు చెరువు క్రింద భూములు:-**
తమ కాలనీకి కేటాయించిన భూములు మొత్తం ప్రైవేటు



చెరువు కింద ఉన్నాయని వాపోయాడు. ఈ చెరువు కింద గత సంవత్సరం వరి మొక్కజొన్న పంటలు సాగు చేస్తే అధిక వర్షాలకు చెరువుకు గండ్లు పడి పడి పంటలు మొత్తం కొట్టుకుపోయి ఆర్థికంగా నష్టపోయామన్నారు. తమ సొంత గ్రామాలలో బోరు నీటితో సంవత్సరానికి రెండు పంటలు తీసేవాడిని, నీటికి ఇబ్బంది ఉండేది కాదని, ఇప్పుడు ఇక్కడికి వచ్చాక నిర్వాసితులందరూ నీరు లేక, సాగు లేక అప్పుల బారిన పడ్డామని అన్నారు. వ్యవసాయం లేక పిల్లలను చదివించుకోలేక, కుటుంబ పోషణ కూడా కష్టతరంగా మారిందన్నారు.

**సొంత నిధులతో చెరువు మరమ్మతులు:-**
గత సంవత్సరం ఈ చెరువుకు అధిక నాలుగు గండ్లు పడటంతో పంటలు కోల్పోయామని నిర్వాసితులు తెలిపారు. దీంతో రూ.4.50 లక్షల సొంత ఖర్చులతో నిర్వాసితులంతా కలిసి గండ్లు పూడ్చామన్నారు. చెరువు విస్తీర్ణం బాగానే ఉన్నా, అది మరొకరి చేతిలో ఉండడంతో దాని అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రస్తుతం ఈ చెరువు ఆయకట్టు క్రిందే తమ భూములు ఉన్నాయన్నారు.

**ప్రభుత్వం తక్షణం బోర్లు మంజూరు చేయాలి:-**
మండలంలోని పూచికపాడు తెల్లవరం నిర్వాసితులు తమ



భూములకు బోర్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. కనీసం బోర్లైన వేస్తే రెండు పంటలు పండించుకుని ఆర్థికంగా ఎంతో కొంత ఆర్థికంగా నిలబడతామని తెలిపారు. ఇప్పటికే ఈ కాలనీకి వచ్చి నాలుగేళ్లు దాటిపోతుందని అన్నారు. తమ సొంత గ్రామాల్లో సంవత్సరం అంతా అటవీ ఉత్పత్తుల మీద, చేపలు వేట మీద, వ్యవసాయంలో రెండు పంటలు పండిస్తూ హాయిగా జీవితం గడిపేవారమన్నారు. ఇప్పుడు తమ సాంప్రదాయ జీవితానికి దూరమై ఉన్న భూమికి కనీసం సాగు నీరు కూడా లేకపోవడంతో రైతులంతా ఉపాధి పనులకు వెళున్నామని తెలిపారు. ఈ పనులు కూడా పూర్తయితే తమ ఉపాధి కూడా కరువేనని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇతర సమస్యలు ఎలా ఉన్నా తమ భూములలో బోర్లు వేసి తమ పంటలను సస్యశ్యామలం చేయాలని తెల్లవరం నిర్వాసితులు కోరుతున్నారు.

# తాడేపల్లిగూడెం రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం మే 27 ప్రభాతవార్త : తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని రైల్వే సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం భీమవరంలోని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ను ఆయన నివాసంలో కలిసి సమావేశమయ్యారు. తాడేపల్లిగూడెం ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మూడవ ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ఎల్.సి. నెం. 374 వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి (%=శీదీ%), నియోజకవర్గ పరిధిలోని ఐదు రైల్వే క్రాసింగ్‌లపై %=శీదీ%ల నిర్మాణం, ఒక అండర్ పాస్ ఏర్పాటు, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధుల మంజూరు, మరియు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లు, వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ ఏర్పాటు తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు అందజేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని రైల్వే సంబంధిత సమస్యలను రైల్వే శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా తాను పూర్తిస్థాయిలో కృషి చేస్తానని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ హామీ ఇచ్చారు. గతంలో తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లో వందే భారత్ తోపాటు పలు ముఖ్యమైన ఎక్స్ప్రెస్ రైళ్ల ను నిలుపుదల చేయాలని రైల్వే ఉన్నతాధికారులను కలిసి కోరడం జరిగిందని, తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.



# రోగానికి పైసా ఖర్చు లేని మందు యోగ...


**ఆకట్టుకున్న పడవల్లో యోగ - యోగాను క్రమం తప్పకుండా సాధనచేస్తే ఆరోగ్యానికి బంగారుబాట.**

**జూన్ 21వ తేదీ పశ్చిమ గోదావరి జిల్లాలో 10 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.**

**నరసాపురం ప్రభాతవార్త :** వశిష్టగోదావరిలో పడవల మీద, సాగర సంగమం వద్ద యోగాభ్యాసంలో ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, జెసి టి.రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్వో యం.వెంకటేశ్వర్లు సంయుక్తంగా పాల్గొని యోగా ఆసనాలు చేశారు మంగళవారం స్థానిక వశిష్ట గోదావరిలో పడవులు, వలందర రేవు వద్ద యోగాభ్యాసంలో పాల్గొని ప్రభుత్వ విఫ్, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా అందరితో కలిసి యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్, స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ఛాలెంజిగా తీసుకుందని అందుకు అనుగుణంగా విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరూ ముందుకు అడుగులు వేయాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుతో యోగాంధ్ర కార్యక్రమాలు కన్నులు పండుగగా జరుగుతున్నాయన్నారు. కరోనా వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, ఎంతో మంది వీధిన పడ్డారని అన్నారు. యోగా కార్యక్రమాలు వలన మానవునికి చక్కని ఆరోగ్యం, దేహాదారుఢ్యంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున మన భారత ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నంలో పాల్గొనుట శుభపరిణామం అన్నారు. వశిష్ట గోదావరి మహా పుణ్యక్షేత్రం అని, యోగా అభ్యాసన కార్యక్రమం ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు.



యోగాను క్రమం తప్పకుండా సాధనచేస్తే శారీరక, మానసిక, భావోద్వేగ శ్రేయస్సును సాధించడానికి దోహద పడుతుందన్నారు. వశిష్ట గోదావరి పడవల మీద,గట్టున యోగా అభ్యాసన కార్యక్రమంలో పాల్గొనుట అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. జీవితంలో మంచి తీపి జ్ఞాపకంగా పదిలంగా ఉంటాయని అన్నారు.మనతో పాటు మరో ముగ్గురిని యోగా అభ్యాసన కార్యక్రమంలో పాల్గొనేలా చూడవలసిన సామాజిక బాధ్యతను తీసుకోవాలన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు పర్యాటక కేంద్రాలు, మహా పుణ్యక్షేత్రాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పర్యాటక రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చి యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామని ప్రభుత్వ విఫ్ బొమ్మిడి నాయకర్ అన్నారు. జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ టూరిజం ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలు చేసుకుంటే అంతర్జాతీయ గుర్తింపు, స్ఫూర్తి కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు





నాయుడు పిలుపుమేరకు పశ్చిమ గోదావరి జిల్లాలో కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. వశిష్ఠగోదావరి సాగర తీరంలో యోగా అభ్యాసన కార్యక్రమం జరుపుట ముఖ్య ఉద్దేశం అన్నారు. వశిష్ట గోదావరి అందాలను, పకృతి సౌందర్యాలను చూపించడం ఆ ఫొటోస్, వీడియోలు, కవరేజీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు చేరాలని అన్నారు. మీడియా సోదరులు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాలు మారుమూల పల్లెల సయితం మంచి స్ఫూర్తిని అవగాహన పెంపొందించాలని ఈ సందర్భంగా మీడియా సోదరులను కోరారు. అందరికీ మంచి స్ఫూర్తి ,మంచి సందేశాన్ని అందించిన వాళ్ళము అవుతామని అన్నారు.వశిష్ఠ గోదావరిలో రెండు పడవలలో యోగా అభ్యాసన కార్యక్రమం పెద్ద హైలెట్ గా నిలిచిందన్నారు. యోగా ఒక్కరోజు కార్యక్రమం కాదని నిరంతర ప్రక్రియ అని

7వ పేజీలో

# తణుకులో వృద్ధురాలికి కోవిడ్ లక్షణాలు? ప్రైవేటు ఆసుపత్రిలో చేరిక, రాజమండ్రి తరలింపు

## ఆందోళన వద్దన్న డి ఎం అండ్ హెచ్ ఓ గీతా భాయ్.

**తణుకు, మే 27(ప్రభాత వార్త):** కోవిడ్ లక్షణాలతో ఒక వృద్ధురాలు తణుకులోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. తణుకు మండలం పైడిపర్రుకు చెందిన 60 ఏళ్ల వృద్ధురాలు ఇటీవల చార్‌ధామ్ యాత్రలకు వెళ్లి పది రోజుల అనంతరం రెండ్రోజుల క్రితం తణుకు చేరుకున్నారు. అయితే వచ్చిన నాటి నుంచి జ్వరం తగ్గకపోగా మంగళవారం తెల్లవారుజామున ఆయాసంతో ఇబ్బంది పడుతుండటంతో కుటుంబ సభ్యులు తణుకులోని శ్రీనిధి ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తోపాటు కోవిడ్ లక్షణాలు ఉన్నాయని ఏలూరు లేదా రాజమండ్రి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు అంబులెన్సు వాహనంలో రాజమండ్రిలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసికెళ్లారు. దీనిపై జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గీతాబాయి వివరణ ఇస్తూ బాధితురాలు కోవిడ్ లక్షణాలతో బాధపడుతూ తణుకులోని ప్రైవేటు ఆసుపత్రిలో చేరారని అయితే పూర్తిస్థాయిలో కోవిడ్ నిర్ధారణ కాలేదని చెప్పారు. బాధితురాలి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

# జూన్ 9న జరగబోవు యోగ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు కుస్థలం పరిశీలన

**మొగల్తూరు మే 27(ప్రభాతవార్త)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు జరుగుతున్న యోగా శిక్షణా తరగతులలో భాగంగా జూన్ 9న జరగబోవు యోగా శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయుటకు, మంగళవారం పేరుపాలెం బీచ్ నందు స్థలంను నిర్ధారించుకొనుటకు, శ్రీయుత, రెవిన్యూ డివిజన్ అధికారి, నరసాపురం వారు పర్యవేక్షించి ఉన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో, దాసిరాజు, ఎంపీడీవో, సిహెచ్ త్రిశూలపాణ, మండల తాసిల్దార్, కే రాజ్ కిషోర్, ఈఓపిఆర్డి, మేడిద నవీన్ కిరణ్, ఆర్ ఐ, ముచ్చర్ల నిరంజన్, తదితరులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



# విద్యుత్ వైరు తగిలి గీత కార్మికుడు మృతి

**కైకలూరు మే 27 (ప్రభాతవార్త) :** విద్యుత్ వైర్ తగిలి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన కలిదిండి మండలం కొందూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.స్థానికుల కథనం మేరకు మండలంలోని కొందూరు గ్రామానికి చెందిన కట్టా రంగారావు (65) అనే వ్యక్తి తన వృత్తిలో భాగంగా మంగళవారం ఉదయం ఓ చెరువు గట్టుపై ఉన్న కొబ్బరి చెట్టు మట్టలను కొట్టడానికి వెళ్ళగా, ప్రక్కనే ఉన్న కరెంటు వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న కలిదిండి ఎస్ఐ సంఘటన స్థలాన్ని చేరుకుని కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# హీల్ సంస్థ సేవలు అభినందనీయం.

## అడిషనల్ డైరెక్టర్ నాగేశ్వరరావు.

**ఆగిరిపల్లి మే 26 ప్రభాతవార్త :** వందలాది మంది ఇబ్బందులలో వున్న బాలబాలికలకు ఉచిత విద్య, వసతి కల్పించడంతో పాటు, అంధ విద్యార్థులకు సాధారణ విద్య, బ్రెయిలీ లిపి, కంప్యూటర్ విద్య, సంగీత శిక్షణలందించడమే కాక, పుట్టుకతో గానీ, ప్రమాదం వలన గానీ అంగవైకల్యం పొందిన దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందచేయడం ద్వారా సమాజంలోని అట్టడుగు స్థాయి పేదలను స్వయం శక్తి గలవారిగా చేయుటకు కృషి చేస్తున్న హీల్ సంస్థ సేవలు అభినందనీయమని రాష్ట్ర అకడామిక్ మానిటరింగ్ కార్యాలయం అడిషనల్ డైరెక్టర్ కె.నాగేశ్వరావు అన్నారు. మండలం లోని తోటపల్లి లో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో ప్రముఖ సంఘసేవకులు చుండూరి మధుసూదనరావు అందించిన విరాళాముతో గుంటూరుకు చెందిన కుప్పగిరి గాంధీ కి కృత్రిమ కాలును అందచేసిన సందర్భముగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హీల్ సి. ఈ. ఓ. కూరపాటి అజయ్ కుమార్, సీనియర్ టెక్నీషియన్ కె. చిన్నా తదితరులు పాల్గొన్నారు.



# బంగారు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత.

**ఆగిరిపల్లి మే 27 ప్రభాతవార్త. :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా పేదల అభివృద్ధికి చేపట్టిన పి 4 పథకంలో మార్గదర్శి అయిన నూజివీడు సీడ్స్ మండల ప్రభాకర్ రావు బంగారు కుటుంబంలో బోనం లక్ష్మీ దుర్గ కు 50000 నక్కన బోయిన వెంకటరావుకు 75000 చెక్కు అందజేయడం జరిగింది. 50 వేల తో లక్ష్మీ దుర్గ షాపు పెట్టుకోవడం కోసం, వెంకట్రావు గేదె కొనుగోలు కోసం 75000 ఉపయోగిస్తున్నట్టు లబ్ధిదారులు తెలిపారు. పి ఫోర్ పథకంలో దత్తత చేసుకున్న ప్రభాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ ప్రతినిధులు వారి తల్లిదండ్రులు సబ్ కలెక్టర్ ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



# పోష్ చట్టంపై అవగాహన సదస్సు

**ఏలూరు చింతలపూడి.... ప్రభాత వార్త :**రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ఈరోజు చింతలపూడి కోర్టు ప్రాంగణము నందు పోష్ (ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ అఫెన్సెస్ ఎట్ వర్క్ ప్లేస్) చట్టం



పైన అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పనిచేసే ప్రదేశాల్లో మహిళల పైన లైంగిక దాడులను నిరోధించే భాగంగా ఈ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని, ప్రతి సంస్థలలో మహిళల సమస్యలను పరిష్కరించడానికి కమిటీలను ఏర్పాటు చేసి ఆ వివరాలను సంస్థలందు బహిరంగంగా పొందుపరచాలని సూచించారు అలాగే అసంఘటిత కార్మికులకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీలు ఉంటాయని ఆయా జిల్లాలకు సంబంధించిన మహిళలకు సమస్యలు ఎదురైనప్పుడు ప్రత్యక్షంగా ఫిర్యాదు చేసుకోవచ్చుని, అలాగే ఫిర్యాదు దారిని వివరాలను గోప్యంగా ఉంచుతారని తెలియజేశారు. చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలల పైన అత్యాచారాలు పెరిగిపోయాయని వీటిని నిరోధించడానికి సమాజంలో ప్రతి పౌరులు నిబద్ధతతో



పనిచేయాలని సూచించారు బాలలపై ఎటువంటి అఘాయిత్యము జరిగిన వెంటనే దగ్గరలోని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు బాధితులకు వైద్య సదుపాయాల నిమిత్తం తక్షణ పరిహారాన్ని అందిస్తారని తెలియజేశారు, అలాగే సాక్షుల వివరాలను గోప్యంగా ఉంచుతారని కావున ప్రజలు ఈ సమస్యను పరిష్కరించడానికి చట్టానికి సహకరించాలని సూచించారు.

# ఏటా 96 వేల మంది పిల్లలు అపహరణకు గురవుతున్నారు....

## ఈ సమస్యపై న్యాయస్థానాల దృష్టి... ఫణికర్

**నరసాపురం ప్రభాతవార్త :** , అంతర్జాతీయ తప్పిపోయిన బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపురం మండల న్యాయ సేవాధికారా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక గ్రేడ్ -1 జిల్లా గ్రంథాలయం నందు నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమానికి లీగల్ సర్వీసెస్ సభ్యులు వై. డి ఫణికర్ పాల్గొని మాట్లాడుతూ 1983 లో ప్రారంభమైన ఈ ప్రత్యేక దినాన్ని ప్రతి సంవత్సరం మే 25న జరుపుకోవడం పరిపాటి. ప్రతి సంవత్సారం దాదాపు 96 వేల పిల్లలు అపహరణకు గురవుతున్నారని, అందుకే పిల్లల ను రక్షించడానికి రక్షణ చట్టం పై తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించాలని ఉన్నత న్యాయస్థానాలు ప్రత్యేక దృష్టి పెట్టింది. చిన్న పిల్లలు ఎక్కువగా అపహరణ కు గురై ఇతర దేశాలకు సరఫరా చేసి వారిని వివిధ అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు. అందుకే తల్లిదండ్రులకు చెప్పకుండా, ఒంటరిగా ఎక్కడకు వెళ్ళకూడదు. తెలియని వారితో పరిచయం , తిండి పదార్థాలు తీసుకోవడం చేయకూడదు. ప్రస్తుతం పిల్లలు ఎక్కువగా సోషల్ మీడియా కు ప్రభావితులై తల్లిదండ్రులకు చెప్పకుండా పారిపోతున్నారు. చిన్నతనం నుండి పిల్లలు మంచి, చెడు పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలి. ఒంటరిగా ఎవరైనా పిల్లలు అనుమానాస్పదంగా కనిపిస్తే 1098 కి కాల్ చేస్తే శిశు గృహ డిపార్ట్మెంట్ వారికి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అధికారి కె . జె.ఎస్.ఎల్ కుమారి, సెక్రటరి



ఎం. శేఖర్ బాబు, ఇతర ప్రముఖులు ప్యానెల్ లాయర్ వెంకటేశ్వరరావు, పి.ఎల్.వి విజయకుమార్ పాల్గొన్నరు.

కడప మహానాడు సభలో పాల్గొని మంత్రి నారా లోకేష్ ని కలిసిన నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామరాజు. నరసాపురం ప్రభాతవార్త



# రీ సర్వేపై రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## - జాయింట్ కలెక్టర్.ధాత్రిరెడ్డి - రైతుల నుండి వినతులను స్వీకరించిన జేసీ



చాట్రాయి, మే, 27 ప్రభాతవార్త :రీ సర్వే లో రైతుల నుండి వచ్చిన అభ్యంతరాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. చాట్రాయి మండలం కొత్తగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో రైతుల సమస్యలను జాయింట్ కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రీ సర్వే అనంతరం భూ విస్తీర్ణంలో పట్టాదారు పాస్ పుస్తకం లో విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణం నకు ఏదైనా వ్యత్యాసం ఉన్నదని ఫిర్యాదు చేస్తే వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించి నిబంధనల ననుసరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, తహసీల్దార్ ఈశ్వర్, రెవిన్యూ , సర్వే శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎమ్ కార్యక్రమం.

అత్తిలి – మే 27 ( ప్రభాత వార్త ): ఈ నెల 28 నబుధవారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు డయల్ యువర్ డి. యమ్. ప్రోగ్రామ్ జరుగుతుందని ఆర్టీసీ తణుకుడిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ , తిరుపతి, విజయవాడ సర్వీస్ లపై తమ సూచనలు ఫిర్యాదులు తెలియపరచాలని కోరారు. తణుకు డిపో పరిసర ప్రాంత ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు,99592 25484 నెంబర్ కి ఫోన్ చేసి మరింత మెరుగైన సేవలు అందించే నిమిత్తం సలహాలు, సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధి కి సహకరించాలని డిపో మేనేజర్ గిరిదర్ కుమార్ కోరారు.

# యోగా ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుకోవచ్చు, ఇంచార్జ్ ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్

జీలుగుమిల్లి, మే-27, ప్రభాతవార్త: ప్రతీరోజు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుకోవచ్చని జ ఇంచార్జ్ జీలుగుమిల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిఖిల్ మధు చరణ్ తెలిపారు. మంగళవారం మండలంలోని పి. అంకంపాలెంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన చెరువు పనులు చేస్తున్న పనిప్రదేశంలో ఉపాధి శ్రామికులకు యోగ ద్వారా లభించే శారీరక, మానసిక ఆరోగ్య జీవన విధానంపై అవగాహన కలిగించి యోగా సాధన చేయించినట్లు తెలిపారు. యోగా ఒక ఆరోగ్యకరమైన జీవన విధానమని, ప్రతీ రోజు యోగా అభ్యాసం చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చన్నారు. జూన్, 21 వతేదీన దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రపంచ యోగా దినోత్సవాన్ని మన రాష్ట్రంలో నిర్వహించడం నిజంగా మనకు



గర్వకారణమన్నారు. యోగా ను ప్రతీ ఒక్కరూ తమ దినచర్యగా చేసుకొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉ పాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

# కిషోరి బాలికలకు సైబర్ నేరాలపై అవగాహన

పెనుమంట్ర, మే-27, ప్రభాతవార్త: మండలంలోని పొలమూరు, ఓడూరు, నత్తా రామేశ్వరం గ్రామాలలో సైబర్ నేరాలు మరియు ఆన్లైన్ భద్రత గురించి కిషోరి వికాసం వేసవికాల శిక్షణా కార్యక్రమంలో భాగంగా బాలికలకు అవగాహన కల్పించడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు ఫోన్లు ఎక్కువగా ఉపయోగించరాదని తెలిపారు. చదువుకు అవసరమైన సమాచారం కొరకు మాత్రమే వినియోగించుకోవాలని తెలిపారు. వ్యక్తులతో చాటింగ్ చేయరాదని చిరునామా ఫోన్ నెంబరు పాఠశాల అడ్రస్ ,ఇంటి అడ్రస్ వంటి వ్యక్తిగత వివరాలు అపరిచితులతో షేర్ చేసుకోరాదని తెలిపారు. మొబైల్ ఫోన్లో నుండి బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన పాస్వర్డు షేర్ చేయరాదని తెలిపారు. వ్యక్తిగత సమాచారం షేర్ చేయడం వల్ల ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు. సోషల్ మీడియాలో గోప్యతను పాటించాలని అన్నారు. సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి 1930 నంబర్ కు కాల్ చేయాలని



తెలిపారు. ఆన్లైన్లో అసభ్య పదజాలం మరియు ఇతరులను కించపరిచే పోస్టులు పెట్టరాదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు ఎస్.వెంకటలక్ష్మి, టి పోసమ్మ, పి వరలక్ష్మి, ఎంకేఎస్ స్ లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సహాయకులు పాల్గొన్నారు.

# కడప గడపకు తెలుగు తమ్ముళ్లు

వేలేరుపాడు, మే 27, ప్రభాత వార్త : టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహానాడు కావడంతో పసుపు పండగకు కడప జిల్లాలోని సీకే దిన్నే లో జరిగే మహానాడు కార్యక్రమానికి తెలుగు తమ్ముళ్లకు ఆహ్వానం రావడంతో మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించే మహానాడులో పాల్గొనటానికి వేలేరుపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. మహానాడుకి తరలి వెళ్లిన వారిలో తెదాపా మండల పార్టీ మాజీ అధ్యక్షులు చీమల వెంకటేశ్వర్లు, సావిల ఆనంద్ రావు, లోకేష్ టీం సురేష్ బుడిపిటీ, యాళ్ళ శంకరం,



గిల్లా వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య కుంజ,కారటం సీతయ్య మరియు తెలుగుదేశం కార్యకర్తలు తరలి వెళ్లారు.

# సైబర్ నేరాలపై అవగాహన

పోడూరు, మే-27, ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాలలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా బాలికలకు సైబర్ నేరాలు-ఆన్లైన్ భద్రతపై అవగాహన కల్పించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మొబైల్ ఫోన్లలో మీ వ్యక్తిగత సమాచారాన్ని తల్లిదండ్రులకు, సంరక్షకులకు తప్ప మరి ఎవరికి బదిలీ చేయొద్దని వివరించడం జరిగింది. సోషల్ మీడియాలో గోప్యతపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలుపై 1930 అను టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఎంఎస్కేలు, వివోలు, ఆశాలు పాల్గొన్నారు.



## ఒక రోజు ముందే పెన్షన్లు పంపిణీ ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణ వెల్లడి

మొగల్తూరు మే 27 (ప్రభాతవార్త) మండ ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం నిర్వహించిన సమావేశంలో, ఎంపీడీవో, సిహెచ్, త్రిశూలపాణ, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ పెన్షన్ల కార్యక్రమం, ప్రతినెల 1వ తారీఖున ప్రారంభమవుతుంది, కావున జూన్ ఒకటో తారీకు ఆదివారం సెలవు రోజు కాబట్టి, మండలంలోని ఎన్టీఆర్ పెన్షన్ల కార్యక్రమం, ఒకరోజు ముందు శనివారం పంపిణీ చేస్తున్నట్లు, మొగల్తూరు మండలంలో 17 గ్రామాల యందు మొత్తం 10,412 మంది పెన్షన్ దారులకు, నాలుగు కోట్ల, 38 లక్షల, 99 వేల 500 రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు, ఆయన తెలియజేశారు



## శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో సంస్కృతిక కార్యక్రమం నిర్వహణ

మొగల్తూరు వే 27( ప్రభాత వార్త) ముత్యాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వెలసి ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు పురస్కరించుకుని, మంగళవారం రాత్రి అమ్మవారి ఆలయం ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సాగర్ ఈవెంట్స్ ఈవెంట్స్ మరియు, డీ షో మరియు జబర్దస్త్ టీం, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రజలు పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమం తిలకించారు



## మామిడిపండ్ల అలంకరణలో శ్రీ అభయాంజనేయ స్వామి దర్శనం



పెనుమంట్ర, మే-27, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు జెడ్ వంతెన దగ్గర వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి మంగళవారం మామిడి పళ్ళు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తెల్లవారు జాము నుండి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శనం చేసుకొన్నారు. హనుమాన్ యువజన సంఘము స్వామివారిని మామిడి పండ్లతో చక్కగా అలంకరించింది. అర్చకులు విజయ గోపాల చార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు.

## మావుళ్ళమ్మఆలయం లో చండీ హెూమం



భీమవరం మే 27 ప్రభాతవార్త: శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయములో అమావాస్య సందర్భంగా మంగళవారం ఆలయ అర్చకులు వేద పండితులు చండి హెూమం నిర్వహించినారు .45 మంది దంపతులు ఈ హెూమం లో పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి తెలిపారు.

## ఐశ్వర్య దుర్గకు అర్చనలు..



అత్తిలి – మే 27 ( ప్రభాత వార్త ): అత్తిలి శివారు రామన్న పేటలో గల ఐశ్వర్య దుర్గ అమ్మవారి ఆలయంలో వైశాఖమాసం అమావాస్య సందర్భంగా ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చేబోలు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం , కుంకుమ పూజలు నిర్వహించారు. విశేషంగా అలంకరించారు. భక్తులు పాల్గొని తీర్ధ ప్రదదాలు స్వీకరించారు.

## రోగానికి పైసా ఖర్చు లేని మందు యోగ...

ప్రతి రోజు కొంత సమయం కేటాయించి సాధనచేయడం వల్ల హృదయ సంబంధ ఫిట్ నెస్ పెరగడం, రక్తపోటు సాధారణీకరణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయన్నారు. అధికారులు, ఉద్యోగులు యోగాను చేసుకుంటే ఒత్తిడిని నియంత్రించు వచ్చునని, చేస్తున్న వృత్తిలో మంచి ఫలితాలు సాధించి సంతృప్తిని పొందవచ్చునన్నారు.ఇందులో భాగంగా ఈరోజు వశిష్ట గోదావరి వలందర రేవు వద్ద ఆహ్లాదకరంగా, ఉల్లాసంగా యోగాభ్యాసం కార్యక్రమం విజయవంతం అగుట శుభ పరిణామం అన్నారు. 27వ తేదీ (ఈ రోజు) వశిష్ట గోదావరి వలందర రేవులో జరుపుకున్నామని, జూన్ 03 వ తేదీ పెనుగొండ అమ్మవారి దేవస్థానం, 09వ తేదీ మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్,16వ తేదీ భీమవరం అల్లూరి సీతారామ రాజు స్మృతి వనం, 19వ తేదీ భీమవరం డియన్ఆర్ కాలేజీ, నరసాపురం వైయన్ యం కళాశాలలో 5 వేలు మందితో యోగాంధ్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. ఈ యోగా అభ్యాసన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో దాసిరాజు, డియస్పి డా.జి.శ్రీ వేద, ట్రైనీ డియస్పి కె.మానస, జిల్లా టూరిజం అధికారి ఏ.వి.అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, ఆయుష్ జిల్లా అధికారి డా.ఏ.హరి శ్రీనివాసు, కో-ఆర్డినేటరు డా.ఏ.శ్రీరామ్, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటరు డా.కె.కీర్తి కిరణ్, మున్సిపల్ కమీషనరు బి.అంజయ్య, తహశీల్దారు అయితం సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, మున్సిపల్ కౌన్సిలర్సు, యోగా ట్రైనర్సు కలిగొట్ల గోపాలశర్మ, పి.యస్.డి. భవాని, యం. గోవింద రావు, ఏ.సునీత, మోహన్ కృష్ణ, విజయ, అనంత లక్ష్మీ,రోహిణి, వ్యాఖ్యాత చక్రాఅవధానులు రెడ్డప దవేజి, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ , వీరేశలింగం వర్ధంతి.

అత్తిలి – మే 27 ( ప్రభాత వార్త ): భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ , ప్రముఖ సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం వర్ధంతి ని అత్తిలి శాఖా గ్రంధాలయంలో నిర్వహించారు. నెహ్రూ, వీరేశలింగం చిత్రపటాలకు గ్రంధాలయాధికారి డి. కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించారు. నీతి కథలు చదివించారు. రిసోర్స్ పర్సన్ కె. కోమలి శతక పద్యాలు ,యోగా పై అవగాహనా కల్పించారు. పోటీలు నిర్వహించారు. పి . వెంకటేశ్వరరావు , ఆర్. దాన కృష్ణ ,వై. ప్రసాద్, సి హెచ్ లలిత ,ఎం. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## మద్ది లో బారులు తీరిన భక్తులు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెం లోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని మ్రొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజాము నుండి ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రభాత సేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు.

## చేనేత చీర కట్టు పోటీలు - ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు



నరసాపురం ప్రభాత వార్త :ఆర్వి క్రియేషన్స్ భాగస్వాములైనటువంటి రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మరియు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి మరియు జై ఆర్కవ్ ప్లే స్కూల్ కొమ్మూరి వాణి ఆధ్వర్యంలో సాంప్రదాయ చేనేత చీరకట్టు పోటీలు నర్సాపురం తెలగా కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన డా. చినిమిల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతూ నేత చీర ఆరోగ్య ప్రదాయిని





అన్నారు. ఇంత వరకు నర్సాపురంలో ఎవరూ చేయని ఈ కార్యక్రమాన్ని చేయడం అభినందనీయమన్నారు. డా. రాజ్యలక్ష్మి విజేతలకు శుభాకాంక్షలందచేశారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా నందుల రమణి, గంధం శోభనా లక్ష్మి, అరుణ వ్యవహరించారు. మిస్ నర్సాపురం మొదటి విజేత అలేఖ్య, రెండవ విజేత శాంతి మిసెస్ నర్సాపురం మొదటి విజేత జయదీపిక, రెండవ విజేత గ్రంధి రూప ఈ కార్యక్రమంలో సంజూస్ ఆర్ట్స్ ఆత్మూరి రమ, డా. స్వామి , తన్మయి శ్రీనివాస్ , దివి సత్యన్, భవానీ రెడిమేడ్స్ విజయ్ కుమార్, జక్కం బాబ్జీ బండి స్వర్ణలత , గంటా జాన్సీ, రేకపల్లి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి విజ్ఞాన శిబిరంలో

## గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శేఖర్ బాబు

ప్రభాతవార్త నర్సాపురం : నర్సాపురం ప్రధమ శ్రేణి శాఖ గ్రంధాలయం లో వేసవిజ్ఞాన తరగతులు ను పశ్చిమగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఎం శేఖర్ బాబు సందర్శించి పిల్లలు నేర్చుకుంటున్న విషయాలు ఒక్కొక్కరిని అడిగి స్తెలుసుకున్నారు వారు చాలా ఉత్సాహంగా సంతోషం గా నేర్చుకుంటున్న విషయాలు చెప్పారు. సమ్మర్ క్యాంపులో సహకరిస్తున్న....రిసోర్స్ పర్సన్స్ ను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను హాజరైన విద్యార్థులను , గ్రంథాలయ అభివృద్ధి కమిటీ,రీడర్స్ ఫారం వారిని లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారిని అభినందించారు పుస్తకాలు ఎక్కువగా చదవాలని పుస్తక పఠనం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం..అని జీకే విషయాలు ఎక్కువగా తెలుసుకోవాలని"చినిగిన చొక్కా అయిన తొడుక్కో కానీ మంచి పుస్తకం కొన కొనుక్కోవాలి" కందుకూరి వీరేశలింగం పంతులు గారి మాటలు గుర్తు చేశారు.తదుపరి మండల న్యాయ సేవా కమిటీ నరసాపురం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నందు ఎమ్ ఎల్ ఎస్ సి నెంబర్ వై డి ఫణీంద్ర మరియు ప్యానెల్ లాయర్ వెంకటేశ్వరరావు పాల్గొని చట్టాలపై అవగాహన



కల్పించారు. పుస్తక పఠనము, కథలు చెప్పడం ,వినిపించడం జరిగింది. పాల్గొన్న66 మంది విద్యార్థులకు 13వ వార్డ్ కౌన్సిలర్ తోటఅరుణ కుమారి స్నాక్స్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో తోట సురేస్ బొమ్మిడి కృష్ణమూర్తి సూర్య కుమారి కృష్ణవేణి అరుణ సూర్య కుమారి డాక్టర్ అమ్మాజీ, సుధీర్ మోహన్, విజయ్ కుమార్ ,శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాలను గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కేజే ఎస్ ఎల్ కుమారి పర్యవేక్షించారు .

# యోగ పై అవగాహన పెరగాలి

చాట్రాయి, మే 27, ప్రభాతవార్త : యోగ పై ప్రతి ఒక్కరు లో అవగాహన పెరగాలని యోగా వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని విజయలక్ష్మి చెప్పారు. చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో యోగ పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగా పై అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలందరికీ యోగా తోనే ఆరోగ్యం ఆ విషయాన్ని తెలియజేసేందుకు చేపట్టిన కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, పలు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే నెల నుండి రేషన్ దుకాణాల వద్దే నిత్యం అవసరాలు పంపిణీ, తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్

పోడూరు, మే-27, ప్రభాతవార్త: వచ్చేనెల జూన్-01వ తేదీ నుండి 15వ తేదీ వరకు బియ్యం ఇతర నిత్యవసర వస్తువులన్ని చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయబడునని పోడూరు తాసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక దుకాణాలు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 04 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉండాలని అన్నారు. నిత్యవసర వస్తువులు పంపిణీలో డీలర్లు పారదర్శకంగా, జవాబుదారిగా ఉండాలన్నారు. బియ్యం ఉచితంగాను, అంత్యోదయ కార్డులకు కిలో రూ. 13.50, మిగిలిన కార్డులకు అర కిలో రూ. 17.00 చొప్పున చొప్పున పంపిణీ చేయబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని కార్డుదారుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తాడినాడలో వందేళ్ళ తాతకు శత జన్మదిన వేడుకలు

కైకలూరు మే 26 (ప్రభాతవార్త) : శతమానం భవతి శతాయుః పురుష షతేంద్రియే ఆయుషేవేంద్రియే ప్రతితిష్ఠతి అంటే నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా జీవించమని దీని అర్థం. కానీ అలా నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించిన వాళ్ళు చాలా అరుదుగా ఉంటారు. అలా నూరేళ్ల వయసు వచ్చిన సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తున్న ఓ తాత మూడుతరాల మనవళ్ళు, మనవరాళ్ల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అది ఎక్కడో కాదండోయ్ ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం తాడినాడ గ్రామంలో అల్లూరి వెంకటరామరాజు (రాజబాబు) 100 వ పుట్టినరోజు వేడుకలు అల్లుడు బుట్టో బంగారు రాజు నివాసం వద్ద కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ముందుగా మూడు తరాల మనవళ్ళు, మనవరాళ్ల సమక్షంలో కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకోగా.. కుటుంబ సభ్యులందరూ కలిసి అల్లూరి వెంకటరామరాజు సతీమణి సత్యవతి ఆశీర్వాదాలు తీసుకుని తీపి గుర్తుగా ఒక ఫోటో దిగారు. దీంతో ఆ ఇంట పండుగ వాతావరణంగా మారింది. అనంతరం బంధువులందరితో కలిసి ఆత్మీయ విందు చేశారు. అల్లూరి వెంకటరామరాజు 1925 మే 26 తేదీన జన్మించారు. ఈయనకు 1945వ సంవత్సరంలో సత్యవతితో వివాహం జరిగింది. వీరికి కుమార్తె అల్లూరి విజయలక్ష్మి బాల ఉండగా గ్రామానికి చెందిన అల్లూరి బుట్టో బంగార్రాజు కి ఇచ్చి వివాహం చేయగా ఇరువురు కుమార్తెలు జన్మించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు




మాట్లాడుతూ అల్లూరి వెంకటరామరాజు 100వ పుట్టినరోజు వేడుకలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి ఆధునిక కాలంలో మనం ఎన్ని ఆరోగ్య నియమాలు పాటించినా ఈ కాలంలో అరవై, డెబ్బై ఏళ్లు కూడా బతుకుతామని చెప్పడానికి గ్యారంటీ లేదు. కానీ ఇలాంటి తరుణంలో ఆ దంపతులు ఏకంగా వందవ జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారంటే అందరూ ఆశ్చర్యపోవాల్సిందేనన్నారు. ఆయనకు మాంసాహారం తినడం అంటే ఇప్పటికీ చాలా ఇష్టమని,ఇప్పటివరకు ఆయన అనారోగ్యం కారణంగా ఎప్పుడూ ఆస్పత్రికి వెళ్లలేదన్నారు. ఎల్లప్పు డూ సంతోషంగా ఉంటారని,తన రోజువారీ కార్యక్రమాలను తానే చేసుకుంటారని చెప్పారు. ఈ వేడుకల్లో కుమార్తెలు కునాదిరాజు పద్మావతి, గొట్టుముక్కల గీతా భవాని, అల్లుళ్లు కొండూరు మాజీ సర్పంచ్ గొట్టుముక్కల దుర్గాప్రసాద్ మూర్తి రాజు, కునాదిరాజు శ్రీనివాసరావుల తోపాటు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# జనసేన పార్టీ అభివృద్ధికి అందరూ సహకరించాలి

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: చింతలపూడి నియోజకవర్గంలో అత్యధికంగా 596 సర్వే సభ్యత్వాలు చేయించిన 4వ వార్డు కౌన్సిలర్ వలవల తాతాజీని చింతలపూడి జనసేన పార్టీ ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య అభినందించారు. జంగారెడ్డిగూడెం పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన స్థానిక నాలుగో వార్డ్ ఇందిరానగర్ కాలనీ కౌన్సిలర్ తాతాజీ కార్యాలయం వద్ద జనసేన సభ్యత్వ నమోదు కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేకా ఈశ్వరయ్య పాల్గొని కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న వారందరూ పార్టీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ కన్వీనర్ చింతల నాని మాట్లాడుతూ తాతాజీ అత్యధికంగా సభ్యత్వాలు జాయిన్ చేసి చింతలపూడి నియోజకవర్గంలో ఉన్నందులకు అభినందనలు తెలిపారు. వలవల తాతాజీ మాట్లాడుతూ తన కౌన్సిలర్ గా ఉన్న వాలంటీర్ గా అత్యధిక



సభ్యత్వాలు చేయించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. పదవులు శాశ్వతం కాదు అభిమానంతో పార్టీకి సహకరించడానికి కష్టపడతారన్నారు. సభ్యత్వ సేకరణలో ద్వితీయ స్థానంలో ఉన్నందుకు జిల్లా జాయింట్ సెక్రెటరీ గురుజు ఉమామహేశ్వరిని కూడా ఈశ్వరయ్య అభినందించారు. వీర మహిళలకు ఉమామహేశ్వరి, మేరీ సుశీల అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ పీరు, కొసగాని రామారావు,బసవరాజు రేణు,పెదవేగి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న అంతరాష్ట్ర ముఠా అరెస్టు

## -13కిలోల గంజాయి స్వాధీనం

**.తొట్టంబేడు, మే 27 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మరియు అదనపు ఎస్పీ రవిమనోహరాచారి ఆదేశాల మేరకు పట్టణ డిఎస్పీ నరసింహామూర్తి పర్యవేక్షణలో ఈనెల 26న శ్రీకాళహస్తి టుటౌన్ సిఐ డి.నాగార్జునరెడ్డికి అందిన రహస్య సమాచారం మేరకు ఒరిస్సా రాష్ట్రం నుంచి తమిళనాడు రాష్ట్రం, అంబత్తూరు ప్రాంతానికి గంజాయి తరలిస్తున్న ముఠా సభ్యులు శ్రీకాళహస్తి శివార్లలో ఉన్న ఎంజిఎం ఆస్పత్రి సర్కిల్ వద్ద చెన్నై బస్సు కోసం ఎదురు చూస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ తెలిపారు. దీంతో మంగవారం పోలీస్‌సేష్టన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిఎస్పీ నరసింహామూర్తి వివరాలను వెల్లడించారు. గంజాయి అక్రమరవాణా సమాచారం అందుకున్న సిఐ నాగార్జునరెడ్డి వారి సిబ్బందితో వెంటనే అక్కడకు వెళ్ళి తమిళనాడుకు వెళ్ళేందుకు సిద్దంగా ఉన్న ముగ్గురు యువకులను అరెస్టుచేసి వీరి నుంచి 13 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అరెస్టు చేయబడిన వారిలో సోలాపూర్, అంబత్తూరు చెన్నైకు చెందిన ఎం.మురళీ(22), చెన్నైలోని వెంకటాచలం వీధి అంబత్తూరు చెన్నైకు చెందిన జె.శ్యాంరాజ్(21), గంగై అమ్మన్ కోవిల్ వీధి సోలాపురం, అంబత్తూరు, చెన్నైకుచెందిన ఎం.సంజయ్‌కుమార్(22)లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి గంజాయిని స్వాధీనం చేసుకుని సంబందిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ వివరించారు. మరో ఇద్దరు నిందితులు పరారయ్యారని వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈకేసులో ప్రత్యేక శ్రద్ద కనపర్చిన సిఐ డి.నాగార్జునరెడ్డి, ఎస్ఐ పార్ధసారధి, సిబ్బంది బాలకృష్ణ, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, నందకుమార్, ప్రవీణ్, సుధాకర్, రేగాన్‌లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అభినందించారు.



గంజాయి నిందితులను చూపుతున్న డిఎస్పీ, సిఐలు

# నేటి నుంచి సీమాంధ్ర మీదుగా తూర్పునకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 27,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ సీమాంధ్ర మీదుగా తూర్పుకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి నారంగీ(గౌహతి) వెళ్లే నెంబర్ 06559ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27నుంచి జూన్ 24వరకు ప్రతి మంగళవారం రాత్రి 11.40గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి, శుక్రవారం తెల్లవారుజామున 5గంటలకు నారంగీ(గౌహతి) చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నారంగి నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06560ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31నుంచి జూన్ 28 శనివారం తెల్లవారుజామున 5.30గంటలకు నారంగి(గౌహతి) నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 9.45గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యలో రాష్ట్రంలో రేణిగుంట, గూడూరు, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలసలతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

హుబ్లీ-కతిహార్ ప్రత్యేక రైళ్లు :- హుబ్లీ నుంచి కతిహార్ వెళ్లే నెంబర్ 07325ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 28నుంచిజూన్ 18వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు హుబ్లీ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 2గంటలకు కతిహార్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కతిహార్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07326ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 31నుంచి జూన్ 21వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.30గంటలకు కతిహార్ నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.50గంటలకు హుబ్లీ చేరుకుంటుంది.

# రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో ఒకేసారి 10773 మందికి ఆన్‌లైన్ సర్టిఫికెట్లు

**విజయవాడ మే 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని ట్రిపుల్‌ఐటీల్లో చదువుతున్న విద్యార్థులు ఒకేసారి 10773 ఆన్‌లైన్ సర్టిఫికేషన్లు సాధించి రికార్డు నెలకొల్పారు. జనవరి - ఏప్రిల్ రెండో సెమిస్టర్‌లో భాగంగా ఎన్‌పీటీఎల్ ఆన్‌లైన్ కోర్సులకు విద్యార్థులు హాజరై, ఈ సర్టిఫికేషన్లు సాధించారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులను ఆర్జీయూకేటీ ప్రోత్సహిస్తోంది. ఇంజినీరింగ్ మూడో ఏడాదిలో 2 ఎలెక్టివ్ కోర్సులు, నాలుగో ఏడాదిలో ఒక ఎలెక్టివ్ కోర్సును విద్యార్థులు పూర్తి చేశారు. నాలుగు ట్రిపుల్ ఐటీల నుంచి పలు కోర్సులకు మొత్తం 11755 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 10773 మంది సర్టిఫికేషన్లు సాధించారు. సర్టిఫైడ్ విద్యార్థుల్లో 80 శాతం మంది ఎలైట్, ఉన్నత స్థాయి సర్టిఫికెట్లు పొందారు. ఈ సర్టిఫికేషన్ కోర్సులను పూర్తి చేయడం వల్ల విద్యార్థులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆర్జీయూకేటీ కులపతి మధుమూర్తి రిజిస్ట్రార్ సండ్ర అమరేంద్రకుమార్ తెలిపారు.

# 'చిరుత'ను బంధించకుంటే ప్రమాదమే!

## - కాలినడక మార్గాలు, ఘాట్‌లో సంచారంపై భక్తుల్లో భయం

**తిరుమల,మే 27ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో శేషాచలంఅటవీప్రాంతం వీడి చిరుతలు దారితప్పి కాలినడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై సంచారంతో ప్రమాదకరంగా మారాయి. చిరుతలు ఎప్పుడైనా దారితప్పి జనావాసాల్లోకి వచ్చి ఒకసారి మనిషి రక్తం రుచిచూస్తే మళ్ళీ దాడిచేయడానికి సిద్ధంగా ఉండి మనిషి రక్తంకోసం వేటాడుతుందనేది అనుభవం ఉన్న అటవీశాఖ అధికారుల సమాచారం. ఇప్పుడు ఘాట్‌రోడ్లపై చిరుతలు సంచారంతో మళ్ళీ ఎటువైపు నుండి ఎప్పుడు ఎలా దాడిచేస్తుందనే భయం భక్తులను వణికిస్తోంది. సోమవారం రాత్రి 8గంటల ప్రాంతంలో దిగువఘాట్‌లో వినాయకుడిగుడి వద్ద ఏకంగా రైలింగ్‌గోడపై చిరుతకూర్చుని ఉండటం, వాహనాల వెలుగులకు, శబ్దాలకు చిరుత భయపడి గోడపై పరుగులుతీయడం జరిగింది. ఘాట్‌లో ఒంటరి చిరుతనా.లేక రెండు చిరుతలు సంచారం ఉందాఅనేది భక్తులను భయపెడుతోంది. గతంలోనే చిరుతలు కాలినడక మార్గాల్లో చిన్నారిని బలిగొనడం, మరో చిన్నారిబాబుపై దాడిచేయడం వంటి విషాధఘటనలు జరిగాయి. చిరుతలు కాలినడక మార్గాల్లోకి రాకుండా, ఘాట్‌లో సంచారంపై 7వ మైలునుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు హైఅలెర్ట్‌జోన్‌గా ప్రకటించారు. 500 సిసి కెమెరాలతో బాటు డ్రోన్ కెమెరాలను వినియోగించి వాటి కదలికలను గమనిస్తున్నారు. ఇప్పుడు కొద్దిరోజులుగా ఒంటరి చిరుత కాలినడకమార్గంలో, ఘాట్‌లో సంచరిస్తుండటంతో చిరుతను బందించడం తప్ప మరో మార్గం లేదనేది భక్తులు ఆందోళన చెందుతున్నారు. భక్తులు గుంపుగా వెళ్ళేలా ,వీలైతే సాయంత్రం 6గంటల తరువాత ఘాట్‌లో ద్విచక్రవాహనదారులను నిలువరించాలని టిటిడి అధికారులు భావిస్తున్నారు. చిరుతపులులు, వన్యమృగాలు సంచారం తగ్గి, పరిస్థితులు చక్కబడే వరకు ఈ నిర్ణయాలు తీసుకోవాలనే చర్చ మొదలైంది.

# పనితీరు మెరుగుపరిచే దిశగా బదలీలు: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ..,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన సాధారణ బదిలీ ప్రక్రియను అవినీతికి అడ్డుకట్ట వేయడంతో పాటు అత్యున్నత వైద్యుల పనితీరు మెరుగుపరిచే దిశగా వినియోగించడానికి వైద్యారోగ్య శాఖ నిర్ణయించింది. ఈ దిశగా బదిలీలకు సంబంధించి కొన్ని ప్రత్యేక సడలింపులకు ముఖ్యమంత్రి ఆమోదాన్ని పొందిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు.వైద్యారోగ్య శాఖలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు విధులు నిర్వహించడం, ఇందుకు సంబంధించిన కొన్ని క్లిష్టమైన అంశాలు, మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రత్యేక అవసరాల నేపథ్యంలో ఈనెల 15న బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ జారీ చేసిన విధివిధానాల్లో శాఖ అవసరాల మేరకు 10 సడలింపులకు సంబంధించి తాము నేరుగా చేసిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారున్నారుప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు అన్ని విభాగాధిపతులతో బదిలీలకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం ఈ సడలింపుల ప్రతిపాదన చేసినట్లు వివరించారు. రెండేళ్ల క్రితం సాధారణ బదిలీలకు సంబంధించి గత ప్రభుత్వం విడుదల చేసిన విధివిధానాల్ని సమగ్రంగా సమీక్షించి ఆశించిన ఫలితాలను సాధించే దిశగా ప్రస్తుత బదిలీల విషయంలో వినూత్న చర్యల్ని మంత్రిత్వ శాఖ చేపట్టనున్నట్లు వివరించవారు క్షేత్ర స్థాయిలో రీజనల్ డైరెక్టర్లు, డిఎంహెచ్వోలు, డిసిహెచ్‌యస్‌ల కార్యాలయాలతో పాటు ప్రిన్సిపాళ్లు, ఆసుపత్రుల సూపరింటెండెంట్ల కార్యాలయాల్లో పలు సంవత్సరాలుగా పనిచేస్తున్న కింది స్థాయి పాలనా సిబ్బందిపై పలు అవినీతి, అక్రమాల ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దీన్ని అరికట్టడానికి వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రధానమైన నిర్ణయాన్ని తీసుకున్నట్లు వివరించారు.. ఆర్థిక శాఖ విధానాల ప్రకారం ఒకే చోట ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలన్న నిబంధనను సడలిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన పాలనా సిబ్బందిని బదిలీ చేయాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ రకమైన చర్య చేపట్టడం ఇదే మొదటిసారి అని ఉన్నతాధికారులు తెలిపారు. జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు వంటి పాలనా సహాయక సిబ్బంది స్థాన బలిమితో పలు సంవత్సరాలుగా పలు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. నియమాల మేరకు వారు పనిచేయడంలేదని, వారి అలసత్వంతో పలు పాలనాపరమైన సమస్యలెదురవుతున్నాయని, ప్రతి పనికీ ధరను నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారని, ప్రధానమైన కోర్టు వ్యవహారాల్లో కూడ నిర్లక్ష్యంతో వ్యవహరించి ఇబ్బందికర పరిస్థితుల్ని కల్పిస్తున్నారని, సీనియర్ల ఆదేశాల్ని సైతం పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారుల్ని పలు విషయాల్లో తప్పుదోవ పట్టిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారిని బదిలీ చేస్తూ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా స్పష్టమైన సందేశాన్ని ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ ప్రస్తుత బదిలీ ప్రక్రియను వినియోగించనుంది. ఇటువంటి అక్రమాలతో పాలనా సామర్థం కుంటుపడడంతో పాటు మంత్రిత్వ శాఖ ప్రతిష్ట మసకబారే అవకాశమున్నందున ఈ చర్యను చేపట్టారు. వివిధ ఉద్యోగ సంఘాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న సిబ్బందిని అదే స్టేషన్లోనే వేరొక కార్యాలయానికి బదిలీ చేస్తారు. పనితీరు ఆధారంగా ఉన్నత స్థాయి వైద్యుల బదిలీలుంటాయన్నారు.ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, అనుబంధ బోధానాసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రభుత్వ స్పషాలిటీ ఆసుపత్రుల సూపరింటెండెంట్లతో కలిపి 37 మంది సీనియర్ డాక్టర్లు, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(ఎడిఎంఇ) స్థాయిలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు.

# ముందుగానే నైరుతి శుభపరిణామం : చంద్రబాబు

**విజయవాడ,మే27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాలు ముందుగానే రాష్ట్రం లోకి ప్రవేశించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని సిఎం చంద్రబాబు సోమవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. చాలా ఏళ్ళ తర్వాత మే నెలలోనే రాష్ట్రానికి నైరుతి పలకరింపు శుభపరిణామం. రానున్న రోజుల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ అంచనాలు నిజం కావాలని...రైతులకు,రాష్ట్రానికి మేలు జరగాలని కోరుకుంటున్నాను.వ్యవసాయాధారిత రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే రైతన్న బాగుంటాడు.అన్నదాత సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని సిఎం పేర్కొన్నారు.ఆపరేషన్ బుడమేరును వెంటనే అమలు చేయాలని,బుడమేరు ప్రక్షాళనకు యుద్ద ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 6.6.2025 శుక్రవారం ఉదయం 10 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం ఐలాపురం కన్వెన్షన్ హాలులో జరుగుతుందని సిపిఎం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ తెలిపారు. బెజవాడ దు:ఖదాయనిగా పేరుగాంచిన బుడమేరు 2024 ఆగస్టు 30,31 సెప్టెంబరు మొదటి వారం తుఫాను ప్రభావంతో క్లౌడ్ బరెస్ట్ అయ్యి ఒక ప్రక్క కృష్ణానది,మరో పక్క మున్నేరు,పాలేరు,ఇంకో పక్క బుడమేరు పొంగి ప్రవహించి వరద పోటెత్తి అనేక గ్రామాలను,లక్షలాది ఎకరాల పంటతో పాటు విజయవాడను జలదిగ్బంధనం చేసాయి. ఎక్కడో ఎ.కొండూరు మండలం దుర్గం కొండల్లో పుట్టిన బుడమేరు మైలవరం-జి కొండూరు-వెలగలేరు-విజయవాడ-ఎనికేపాడు-కంకిపాడు-నందివాడ-గుడివాడ-కొల్లేరు వరకు అతలాకుతలం చేసింది. మైలవరం నియోజక వర్గంలో అనేక గ్రామాలు కనీవినీ ఎరుగని రీతిలో వరదతాకిడికి గురయ్యాయి. విజయవాడ దిగువ భాగంలో డెల్టాలో విజయవాడ రూరల్,కంకిపాడు-ఉంగుటూరు-నందివాడ-గుడివాడ వరకు విలయతాండవం చేసింది. విజయవాడ నగరంలో 32 డివిజన్లు ముంపుకు గురై వారం రోజుల పాటు జనజీవనం స్థంభించిపోయి, ప్రజలు నానా ఇక్కట్లు పడ్డారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 36 మంది మృత్యువాత పడ్డారు. ఇంత జరిగినా ఇప్పటికీ వేగవంతంగా బుడమేరు ముంపు నివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధిష్ట ప్రణాళికలు రూపొందించక పోవడం భాధాకరం.ఇబ్రహీంపట్నం దగ్గరున్న డైవర్షన్ ఛానల్‌లో విటిపిఎస్ వేడినీరు ప్రవాహం కలుస్తుంది.



# అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవం

## ఏర్పాట్లు సమీక్షించిన స్పెషల్ సిఎస్ కృష్ణబాబు

**విశాఖపట్టణం, మే 27, ప్రభాతవార్త** విశాఖపట్టణం వేదికగా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా చేయాలని, చిన్నపాటి సమన్వయ లోపం కూడా తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లు, క్షేత్రస్థాయి పరిస్థితుల పరిశీలన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆయన మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సూచించారు. ఇటీవల జరిగిన నీతీ ఆయోగ్ సమావేశంలో కూడా ముఖ్యమంత్రి యోగా దినోత్సవం గురించి, నిర్వహణ, ప్రపంచ రికార్డు సాధించేందుకు అనుసరించే విధానాల గురించి వివరించారని కృష్ణబాబు గుర్తు చేశారు. దీన్నిబట్టి యోగా దినోత్సవ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, దానికి తగ్గట్టుగా సన్నద్ధం కావాలని హితవు పలికారు. ప్రతి కంపార్ట్మెంట్ వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వాలంటీర్ల సాయంతో కంపార్ట్మెంట్ లోపలికి వచ్చే వారిని సాంకతిక పరికరాలను ఉపయోగించి లెక్కించాలని, దానికి ముందుగా ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్లను అందజేయాలని సూచించారు. కంపార్ట్మెంట్ వద్ద సైచర్, మెడికల్ కిట్లను ఉంచాలని, ప్రతి రెండు, మూడు కంపార్ట్మెంట్లకు ఒకటి చొప్పున వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని సూచించారు. బారికేడింగ్, లైటింగ్ ఇతర ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. దీనికి ముందు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్, ఆయుష్ డైరెక్టర్ దినేశ్ కుమార్ లతో కలిసి ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు కార్యక్రమం జరిగే వివిధ ప్రాంతాలను పరిశీలించారు.జూన్ 19న ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం...జూన్ 19వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కృష్ణబాబు సూచించారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన అన్ని వర్గాల భాగస్వాములతో ఆ రోజు కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాల్లో ప్రతి రోజూ ఒక గంట యోగా ప్రాక్టీస్ చేయించాలని,

ఈ ప్రక్రియను పక్కాగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వైద్య విద్యార్థులను, నర్సింగ్ కళాశాల విద్యార్థులను, ఆయా శాఖలు, సంస్థల నుంచి ఉద్యోగులు, కార్మికులతో పాటు కుటుంబ సభ్యులను కూడా 21న జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారుల మధ్య వాగ్వాదం

**జగ్గయ్యపేట, మే 27, ప్రభాతవార్త :** మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలుశాఖల అధికారులతో ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వాగ్వాదపడ్డారు. ఇందుకు ప్రతిగా డిఇఇ కరీముల్లా కూడా తమ ఇంజనీరింగ్‌శాఖ పనితీరులను ఎలా విమర్శిస్తున్నారంటూ ప్రతిదాడికి దిగారు. తుదకు చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వాగ్వాదాలను సరిదిద్దారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. సభలో 78 అంశాలతో ప్రవేశపెట్టిన ఎజెండాపై దాదాపు గంటన్నరపాటు చర్చలు జరిగాయి. పలు అంశాలపై వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్, జనసేన నేత, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, టిడిపి కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకట్రామయ్య, జనసేన కౌన్సిలర్ కొలగాని రాము, పందుల రోశయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఖాదర్‌బాబు ప్రసంగించారు. ప్రతిపక్ష కౌన్సిలర్ మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని పాలకపక్షం ఏకపక్ష నిర్ణయాలు, సింగిల్ టెండర్ విధానాలతో కౌన్సిలర్లకు తెలియజేయకుండా నామినేషన్ పద్ధతిన టిడిపికాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని, వార్డుల్లో జరిగే పనులపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన లేకపోవటం వలన అవినీతి జరిగేందుకు అవకాశాలు కల్పించినట్లు అవుతుందని ఆరోపించారు. రెండు బోరు పంపుల రిపేర్లకు రూ.99 వేలకు టెండర్ పిలిచారని, కాంట్రాక్టర్ రూ.88 వేలకు చేస్తామనిటెండర్ వేశారని దీన్నిబట్టి మరమ్మతుల పేరుతో ఎంత మొత్తంలో అవినీతి జరుగుతుందో గమనించవచ్చునన్నారు. అలాగే రెండు నెలల క్రితం బడ్జెట్ సమావేశంలో రూ.9 కోట్ల ప్రతిపాదనలు కౌన్సిల్‌లో ఆమోదించటం జరిగిందని ఇంత వరకు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు.



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో డిఇఇతోగొడవపడుతున్న వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ వట్టెం మనోహర్, వివరిస్తున్న వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

# మోటారుబైక్ ఢీకొని తిరుపతమ్మ మృతి

**కావలి (నెల్లూరు), మే 27, ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ(55) మోటారుసైకిల్ ఢీకొని మృతిచెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు తిరుపతమ్మ ఈ నెల 24వ తేదీ ఉదయం తన ఇంటివద్ద నుండి అంగడికి నడుచుకుంటూ వెళుతుండగా ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన కొమ్మన శివకుమార్ తన మోటారుసైకిల్‌పై అతివేగంగా అజాగ్రత్తగా హారన్ కొట్టకుండా వచ్చి నడిచి వెళుతున్న తిరుపతమ్మను ఢీకొనగా ఈ ప్రమాదంలో తిరుపతమ్మకు బలమైన గాయాలు తగలడం జరిగిందని తెలియచేశారు. తిరుపతమ్మను చికిత్స నిమిత్తం కావలిలోని డాక్టర్ ఆనంద్ హాస్పిటల్‌కు అక్కడినుండి నుండి మెరుగైన చికిత్సకోసం నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌కు తిరిగి అక్కడినుంచి చెన్నైలోని బ్రెయిన్ అండ్ స్పైన్ హాస్పిటల్‌కు అక్కడి నుండి ఈ నెల 26వ తేది నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలియచేశారు. తిరుపతమ్మ పెద్ద కుమారుడైన వెంకట్రావు ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వే స్టేషన్‌లో మృతిచెందిన బాలుని కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.. డిఆర్‌ఎంకు సిపిఐ వినతి



డిఆర్ఎం గుప్తాకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఐ ప్రతినిధి బృందం

**గుంతకల్లు రైల్వే,మే 27,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాలుని కుటుంబానికి రైల్వే చట్టప్రకారం రావలసిన పరిహారాన్ని తక్షణమే మంజూరు చేయాలని సిపిఐ ప్రతినిధి బృందం డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాకు వినతిపత్రం సమర్పించింది. కర్నూలు నగరానికి చెందిన ఎన్ఆర్‌పేట నివాసితులు వెంకటేశ్వర్లు కుటుంబం రామేశ్వరంకు వెళ్లేందుకు గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో రైలు కోసం 7వ నంబర్ ప్లాట్ ఫాంపై వేచి ఉండగా వారి కుమారుడు మణికంఠ పడుకొని ఉన్న సమయంలో స్టేషన్ పై కప్పు పెచ్చులూడి బాలుని తలపైన పడడంతో మృతిచెందిన విషయమై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్,సిపిఐ ప్రతినిధి బృందం మంగళవారం సా ్థనిక డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను కలిసి ప్రయాణికుల, రైల్వే వినియోగదారుల సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లింది. బాలుని కుటుంబానికి రైల్వే చట్ట ప్రకారం రావాల్సిన రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు బాధిత కుటుంబంలో ఒకరికి రైల్వే ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవిందు,నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి,సహాయ కార్యదర్శి మహేష్,పట్టణ కార్యదర్శి గోపినాథ్,సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము,సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర,ప్రజానాట్య మండలి పట్టణ అధ్యక్షులు ప్రసాద్,ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్ నాయక్,నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు కృషి చేస్తాం : డిఆర్ఎం గుప్తా బాలుని మృతి దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. రైల్వే చట్ట ప్రకారం అందించవలసిన పరిహారం విషయాలపై రైల్వే బోర్డుకు నివేదికను పంపామని తెలిపారు.

# హెచ్‌సిఎ పెద్దల అక్రమాలు నిజమే

## గోల్‌మాల్‌పై సర్కారుకు అందిన విజిలెన్స్ నివేదిక

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలపై విచారణ జరిపిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తన నివేదికను మంగళవారం ప్రభుత్వానికి అందజేసింది. కాగా ఈ నివేదికలో ఐపిఎల్ జట్టు యాజమాన్యం హైదరాబాద్ సన్ రైజర్స్‌తో హెచ్‌సిఎ పెద్దలు కావాలనే విబేధాలు పెట్టుకుని బ్లాక్ మెయిల్‌కు పాల్పడినట్లు వున్నట్లు సమాచారం. హెచ్‌సిఎతో విబేధాలు రావడంతో హైదరాబాద్ సన్ రైజర్స్ యాజమాన్యం వున్న పళంగా హైదరాబాద్‌ను వీడి మరో నగరానికి వెళ్లేందుకు సిద్ధపడడం తెలిసిందే. ఈ మేరకు హెచ్‌సిఎ రాసిన లేఖ బయటకు రావడం సంచలనం రేపింది. హైదరాబాద్ సన్ రైజర్స్ యాజమాన్యం లేఖ బయటకు రావడంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రంగంలో దిగి ఈ జట్టును ఎపికి రావాలని కోరడం గమనార్హం. నిబంధనల మేరకు పది శాతం టికెట్లు (3900 టికెట్లు) హెచ్‌సిఎకు ఉచితంగా అందజేస్తున్నా మరో పది శాతం టికెట్లు కూడా ఉచితంగా ఇవ్వాలని హెచ్‌సిఎ పెద్దలు బ్లాక్ మెయిల్ చేశారని, ఈ విషయంలో హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు వ్యవహారశైలి తమను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిందని హైదరాబాద్ సన్ రైజర్స్ అధిపతి కావ్య మారన్ తన లేఖలో వెల్లడించారు. ఈ క్రమంలో ఉప్పల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఐపిఎల్ మా ్యచ్ సందర్భంగా విఐపి గ్యాలరీకి తాళం వేశారని, ఇది తమను తీవ్ర అసౌకర్యానికి గురిచేసిందని కావ్య మారన్ తెలిపారు. ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడంతో హెచ్‌సిఎ గోల్‌మాల్‌పై విచారణ చేయాలని సర్కారు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను ఆదేశించింది. సర్కారు రంగంలో దిగడంతో హెచ్‌సిఎ పెద్దలు వెంటనే దిద్దుబాటు చర్యలకు దిగి హైదరాబాద్ సన్‌రైజర్స్‌తో రాజీ కుదుర్చుకున్నారు. మరోవైపు సర్కారు ఆదేశాల దరిమిలా ఈ విభాగం డిజి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి హెచ్‌సిఎ అక్రమాలపై విచారణ చేసేందుకు ఉప్పల్ స్టేడియంను సందర్శించి, అక్కడి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సన్‌రైజర్స్ యాజమాన్యం తరపున కొందరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను కలిసి హెచ్‌సిఎ వల్ల తాము పడ్డ ఇబ్బందులను వివరించారు. వీటన్నింటి పై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కారుకు నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో ఏమున్నదనే విషయాలను అధికారులు వెల్లడించేందుకు నిరాకరించారు. అయి తే హెచ్‌సిఎ అక్రమాలపై అనేక అంశాలు ఇందులో వున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఐపిఎల్ ఫ్రాంచైజ్ హైదరాబాద్ సన్ రైజర్స్‌తో హెచ్‌సిఎ ప్రవర్తన సరిగ్గా లేదని అందులో వుందని తెలిసింది. హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు అక్రమాలకు పాల్పడినట్లు ఆ నివేదికలో వుందని తెలిసింది.ఈ నివేదికపై సర్కారు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

### గాలి జనార్దన్ రెడ్డి బెంగళూరుకు తరలింపు

**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:** ఓబుళాపూరం గనుల వ్యవహారంలో ఏడేళ్ల జైలు శిక్షకు గురైన కర్నాటక బిజెపి ఎంఎల్ఎ గాలి జనార్ధన్ రెడ్డిని బెంగళూ రుకు తరలించారు. బెంగళూరులో గాలి జనార్ధన్ రెడ్డిపై వున్న పెండింగ్ కేసుల విచారణ కోసం అక్కడి పోలీసులు మంగళవారం నాడు హైదరాబాద్‌కు వచ్చి పి టి వారంట్‌పై ఆయనను బెంగళూరుకు తరలించారు.

# జాగిలాల హ్యాండర్ల మొదటి మహిళగా..



సైన్యంలోనూ మహిళలు సత్తా చాటుతున్నారనడానికి నిదర్శనం అస్సాం రైఫిల్స్‌కు చెందిన పి.వి.శ్రీలక్ష్మి. సరిహద్దు వెంబడి చొరబాట్లను నిరోధించడం, విద్రోహ శక్తులను అంత మొందించడం అస్సాం రైఫిల్స్ ప్రధాన విధులు. ఈ పారామిలిటరీ దళంలో జాగిలాల హ్యాండ్లర్లుగా ఇప్పటిదాకా మగవాళ్లే ఉండగా, మొదటి మహిళగా శ్రీలక్ష్మి ఎంపికయ్యారు. శునకాల సైకాలజీ, క్షేత్రస్థాయిలో ఎత్తుగడల అడ్వాన్స్‌డ్ కోర్సులను పూర్తిచేసాకే ఈ బాధ్యతల్ని తీసుకున్నారీమె. ముమ్ముందు మరింత మంది శ్రీలక్ష్మి బాటలో నడవనున్నారని అధికారులు చెబుతున్నారు.

# అలసినప్పుడు 'న్యాపుచీనో'

మధ్యాహ్నం ఓ చిన్న కునుకు తీస్తే... రెట్టింపు ఉత్సాహంతో పనులు పూర్తిచేస్తాం. ఇంట్లో ఉంటే వాళ్లకైతే ఇది సాధ్యం. మరి ఉద్యోగాల్లో ఉన్నవారికి ఎలా? అలా అని ముంచుకొస్తున్న నిద్రను నియంత్రిస్తే... చేసే ధ్యాస లేక, ఒత్తిడి ఎక్కువై... పనిలో నాణ్యత తగ్గిపోతుంది. కొన్నిసార్లైతే అనుకున్న సమయానికి పూర్తిచేయలేం కూడా. అందుకే ఓ 'న్యాపుచీనో' వేస్తే మంచిదంటున్నారు నిపుణులు. అంటే కాఫీ, నిద్ర. నిద్రొచ్చేటప్పుడు కాఫీ తాగండి. తర్వాత 15-20 నిమిషాలు నిద్రపోండి. దీన్నే న్యాపుచీనో అంటారు. ఇది కూడా పవర్ న్యాప్ లాంటిదే.



కాకపోతే కాఫీ అదనం. మన శరీరంలోని అడెనోసిన్ అలసటకు కారణం. నిద్ర దీని స్థాయుల్ని తగ్గిస్తుంది. మెదడుకు విశ్రాంతి దొరుకుతుంది. అయితే నిద్రకు ముందే కాఫీ తాగుతాం... కాబట్టి లేచాక ఉంటే కెఫిన్ పనిచేయడం మొదలవుతుంది. ఇది తాజాదనాన్నిచ్చి... పని మరింత చురుగ్గా చేసేందుకు తోడ్పడుతుందట. దాంతో మీరు అలర్ట్, ఫోకస్ మోడ్‌లోకి వెళ్లిపోవచ్చు. మధ్యాహ్నం వేళ, చదువుకుని అలసిపోయినప్పుడు, డ్రైవింగ్‌కి ముందు ఓ న్యాపుచీనో వేస్తే... మరింత ఉత్సాహంతో పని చేయొచ్చుట. నచ్చితే ప్రయత్నించండి.

## చెలి చిట్కా

- బెండకాయకూర కరకరలాడు తుండా లంటే ముందురోజు రాత్రి బెండ కాయలను తరిగి వుంచు కొని మర్నాడు కూర చేయండి.
- ఉడకబెట్టిన పొట్టు తీసిన ఆలుగడ్డలు నల్లబడ కుండా వుండాలంటే నల్లటి ఉప్పు నీటిలో ఉంచండి.

# అందాల రాణి.. మహిళా సాధికారత కోసం..

హైదరాబాద్‌లో జరిగుతున్న 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్లో ట్రినిడాడ్‌టొబాగోకు ప్రాధాన్యతనిస్తోంది అనాలైతే నాన్టన్. వృత్తిరీత్యా జియోటెక్నికల్ సివిల్ ఇంజనీర్ అయిన 26 ఏళ్ల ఈ బ్యూటీ... తన లక్ష్యం సామాజిక సమస్యలపై పోరాటమని, ముఖ్యంగా మహిళల్లో ఆరోగ్య చైతన్యం తీసుకురావాలనుకుంటున్నా అని చెబుతోంది. . అందాల పోటీలనగానే అందరూ శారీరక సౌందర్యం గురించి మాట్లాడతారు. కానీ, అంతకుమించి తెలివితేటలు, ఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యం, అంతులేని దయ ఉండాలంటే మరచిపోతారు.



ఇది మమ్మల్ని మేము నిరూపించుకునే వేదిక మాత్రమే కాదు... వివిధ సామాజిక సమస్యల పోరాటంలో ఆలోచనలు పంచుకునేందుకు బలమైన నెట్‌వర్క్ కూడా. నా పరిధిని విస్తృతం చేసుకునేందుకు, వినూత్న ఆలోచనలను గుర్తించేందుకు ఇది చక్కగా ఉపయోగపడుతుంది. శాంటాక్రూజ్‌లోని పాక్స్‌వేల్ మా స్వస్థలం. మాది పెద్ద కుటుంబం. ఎనిమిది మంది పిల్లల్లో నేనే మొదటిదాన్ని. నాకంటే చిన్నవాళ్లయిన వారందరికీ నన్ను ఆదర్శంగా చూపించేవారు. అందుకే, చదువు, ఆటల్లోనే కాదు, సామాజిక సేవ, ఫిట్‌నెస్, కెరియర్... ఇలా అన్నింటిలోనూ మేటిగా నిలబడాలని భావించేదాన్ని. స్కూలింగ్ పూర్తిచేసుకున్నాక యూకేలో యూనివర్సిటీ ఆఫ్ బాత్ నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ అందుకున్నారు. ఎర్త్ ఇన్వెస్టిగేషన్ సిస్టమ్స్ లిమిటెడ్‌లో జియోటెక్నికల్ సివిల్ ఇంజినీరింగ్‌గా పనిచేస్తున్నది.

పురుషాధిక్యత కలిగిన స్టెమ్ రంగంలో, ముందుకు సాగడానికీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నా. వాటన్నింటినీ ఆత్మవిశ్వాసంతో అధిగమించా. మిస్ వరల్డ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రకటన అనుకోకుండా చూశా. ప్రతి దశలో ఉన్న పోటీలు, ఈ సంస్థ ఉద్దేశం తెలిశాక ప్రయత్నించకుండా ఉండలేకపోయా.

**మహిళలకు ఉచితం...**

స్వచ్ఛంద సేవతో సమాజానికి నావంతు తిరిగివ్వడాన్ని ఇష్టపడతా. అలా పెద్ద స్థాయిలో సేవ చేసే మార్గంగా ఈ ఆలోచనా. అందుకే, మనసులో ఎన్నో భయాలు ఉన్నా సరే... నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకొచ్చి ఈ పోటీల్లో పాల్గొన్నా.. ఆడిషన్‌కి వెళ్లినప్పుడు అక్కడ ఉన్నవారంతా హైహీల్స్. మేకప్ చాలా గ్లామర్ ఉన్నారు. నేను మాత్రం నేచురల్ హెయిర్, మేకప్‌తో హాజరయ్యా. అర్హత సాధిస్తానా అనుకున్నా కానీ, నా ప్రతిభతో ముందుకు దూసుకుపోయా. ఈ పోటీల్లో ఫిట్‌నెస్‌లో ఏరియల్స్ స్కిల్స్‌లో నా ప్రతిభ, 'సిస్టర్ స్ట్రాంగ్' పేరుతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ ప్రాజెక్ట్‌లు ప్రభావం చూపించాయి. ఇందులో భాగంగా మహిళలకు ఉచితంగా ఫిట్‌నెస్, క్రీడల్లో శిక్షణ, స్థానిక ప్రాథమిక పాఠశాలల్లో రగ్బీ కోచింగ్ సెషన్‌లు నిర్వహించా. ఓ పక్క ఉద్యోగం చేస్తూ, వారాంతంలో ఫిట్‌నెస్ సెషన్‌లు నిర్వహిస్తూనే మోడలింగ్‌లోనూ నైపుణ్యాలు అలవర్చుకుని మరీ మిస్‌వరల్డ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో కిరీటం అందిపుచ్చుకున్నా. ఇక, భవిష్యత్తులోనూ మా దేశంలో మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపించేలా చైతన్యం తీసుకురావాలనుకుంటున్నా. బ్యూటీవిత్ ఎ పర్పస్‌లో భాగంగా 'ది రిప్పల్ ఫెక్ట్' పేరుతో ఆటల ద్వారా సస్టెయినబిలిటీనీ, మహిళా సాధికారతనీ ప్రోత్సహిస్తున్నాను. ఈ పోటీలకోసం తెలంగాణ సందర్శించడం ఓ అద్భుతమైన అనుభూతి. చార్మినార్, చౌమొహల్లా ప్యాలెస్ చూసి ఆశ్చర్యపోయా. ఇక్కడ చరిత్రాత్మక నిర్మాణాలు వాటి ఆర్కిటెక్చర్ నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి.

# అడుగేయడమే ఆట

వేసవి సెలవుల్లో పిల్లలకు ఆడింది ఆట, పాడింది పాట. ఎండరా... బయటికి వెళ్లొద్దన్నా వినకుండా ఆటలంటూ పరుగెడతారు. ఇంట్లోనే ఉంచాలంటే ఈ ఆటను ప్రయత్నించండి. మూడు వరుసల్లో పాదాలు, చేతి గుర్తులు మార్చి మార్చి ఉంటాయి. వాటి ఆధారంగా పిల్లలు ముందుకు సాగాలి. ఒక పాదం ఉండాల్సిన చోట రెండు పాదాలు పెట్టినా... కుడిచేతి స్థానంలో ఎడమ చేతిని ఉంచినా... ఇలా ఎక్కడ తప్పుచేసినా ఆట ఆగిపోతుంది. మళ్లీ మొదటినుంచి రావాలి. ఒక్కరు లేదా ఎందరున్నా దీన్ని ఆడొచ్చు. పొరపాటు చేయకుండా ఎవరు ముగిస్తే వాళ్లే విజేత చాక్పీస్, కాగితాలతో సొంతంగా ప్రయత్నించొచ్చు. అంత ఓపిక లేదంటే ఆన్‌లైన్‌లో వెతికేయండి... హ్యాండ్ అండ్ ఫీట్ మ్యాట్లు, కటింగ్స్ రెడీగా దొరికేస్తున్నాయి. వాటినైనా తెప్పించుకోవచ్చు. టైంపాస్ గానే భావించకండి. ఇదో మంచి వ్యాయామం కూడా: బ్యాలెన్సింగ్, మోటార్ స్కిల్స్, కళ్లు శరీరం సమన్వయం, ఫోకస్ పెరగడం వంటి ఎన్నో ప్రయోజనాలూ ఉన్నాయి. ఈ సెలవుల్లో ప్రయత్నించి చూడండి.





# ఆమ్‌చూర్ పౌడర్



కూరలు, చిరుతిళ్లలో ఆమ్‌చూర్ పౌడర్ వాడుతాం. కొన్నిసార్లు చారులో కూడా చింతపండు లేదా నిమ్మ రసానికి బదులు దీన్నే వేస్తాం. సమోసా చాట్, శాండ్విచ్లోనూ ఇదుండాల్సిందే! ఆ రుచి అలాంటిది. ఇంత ముఖ్యమైన ఆమ్‌చూర్ పౌడర్ కొనకుండా ఇంట్లోనే చేసుకుంటే ఇంకెంత బాగుంటుంది కదూ?! ఇదేదో పెద్ద ప్రహసనం అనుకుంటున్నారా.. ఊహూ, చాలా తేలిగ్గా చేసేయొచ్చు. దీనికి పచ్చి మామిడికాయలు, కాస్తంత ఉప్పు ఉంటే చాలు. కాయలు మాత్రం చాలా పుల్లగా ఉండేవాటిని ఎంచుకోవాలి. నాలుగు కాయలకు అర చెంచా ఉప్పు పడుతుంది. మామిడికాయలను కడిగి, చెక్కు తీసి.. ఒక అర గంటసేపు నీళ్లలో ఉంచాలి. లేకుంటే రంగు మారి, నల్లగా అవుతాయి. బయటకు తీసి, తుడిచి.. చిప్స్ కటర్‌తో స్లైసులుగా కోయాలి. అవి సన్నగా ఉండాలి. లేదంటే సరిగ్గా ఎండవు. అన్నీ అయ్యాక శుభ్రమైన వస్త్రం మీద పరచి... పగలు ఎండలో, రాత్రి లోనికి తెచ్చి ఫ్యాన్ కింద ఎండబెట్టాలి. ఇలా మూడు రోజులు చేయాలి. వీటికి ఉప్పు జతచేసి, గ్రైండ్ చేయాలి. చాలా మెత్తగా ఉండాలి కనుక.. జల్లెడపట్టి, మళ్లీ గ్రైండ్ చేయాలి. ఈ ఆమూర్ పౌడర్ తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రంచేస్తే.. ఆరు నెలలు నిల్వ ఉంటుంది.

# ఆఫీసులో మాట్లాడాలా వద్దా?

**ఒకరితో మరొకరు మాట్లాడటం, అభిప్రాయాలు పంచుకోవడం.. లాంటి సోషల్ ఇంటరాక్షన్ ఆఫీసులోనే కాదు,** రోజువారీ ప్రక్రియలోనూ అవసరమే. అయితే దానికీ కొన్ని పరిమితులు ఉంటాయి. కొత్తగా కాలేజీ నుంచి ఆఫీసులోకి అడుగుపెట్టారు. కాబట్టి, అక్కడి సీరియస్ వాతావరణం మీకు ఇంకా అలవాటు కాలేదేమో!



సాధారణంగా సంస్థలు తమ ఉద్యోగుల ఉత్పాదకత పెంచాలి అనుకుంటాయి. ఇక సీనియర్లు కొత్తతరం త్వరగా నేర్చుకుని పని అందుకోవాలని కోరుకుంటారు. ఇది ఎక్కడైనా సహజమే! పరిచయం పెంచుకోవాలన్న తాపత్రయంలో మరీ ఎక్కువ సమయం గడిపేస్తున్నారేమో గమనించుకోండి. అలాంటప్పుడు మీపై సమయం వృథా చేస్తోందన్న దురభిప్రాయం కలగడం మామూలే. రోజంతా సీట్లోనే ఉండమని ఎవరూ అనరు. అలాగని అస్తమానూ మాటలతో గడిపేస్తాను అన్నా ఊరుకోరు. కాబట్టి, అమ్మాయైనా అబ్బాయైనా ఎంతసేపు మాట్లాడుతున్నామన్న దానిపై పరిమితి పెట్టుకోవడం మేలు. ఇంకా కొత్త కాబట్టి, మీ ఉద్యోగ నైపుణ్యాలను పెంచుకోండి. పని వివరాలు తెలుసు కోవడం సందేహాలను నివృత్తి చేసు కోవడంపై ఎక్కువ దృష్టి పెట్టండి. ఎందుకంటే ఇప్పుడు మీరు ఉద్యోగి. ఆ ఉద్యోగ బాధ్యతలు, వాటిని నిర్వర్తించడవంలో మీ పాత్రను అర్థం చేసుకుంటూ సాగండి. అప్పుడు ఏ సమస్యా ఉండదు. కొద్ది సమయమే మాట్లాడుతున్నా అంటారా.. అయితే పని ప్రాంతంలో జోకులు, సొంత విషయాలను పక్కన పెట్టేస్తే సరి. ఇంతరులకూ ఇబ్బంది ఉండదు.

# స్టీలు పాత్రలు మెరవాలంటే..

స్టీలు గిన్నెలు శుభ్రంగా ఉన్నప్పుడు తళతళ లాడుతూ ఎంత మంచి రూపాన్ని ఇస్తాయో, వాటి మీద గీతలు పడినా లేదా వాటిని సరిగ్గా శుభ్రం చేయకపోయినా పాత వాటిలా కనిపిస్తాయి. ముఖ్యంగా మనం రోజువారీ ఉపయోగించే స్టీలు గిన్నెలను శుభ్రం చేసే విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ వాటిని శుభ్రం చేయడమే కాకుండా కొత్తవాటిలా మెరిపించేం దుకు ఉపకరించే కొన్ని చిట్కాలు మీకోసం.. గోరువెచ్చని



**సోప్వాటర్‌తో..** రోజువారీ ఉపయోగించే వస్తువులను శుభ్రం చేయడానికి కూడా ఓ పద్ధతి ఉంది. దీని ప్రకారం ముందుగా చల్లని నీళ్లతో ఆ పాత్రపై ఎలాంటి పదార్థాలు లేకుండా పైపైన కడిగేయాలి. తర్వాత మెత్తని స్పాంజ్‌తో గోరువెచ్చని నీళ్లలో కలిపిన సోప్ మిశ్రమాన్ని ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. ఒకవేళ స్టీల్‌పాత్రపై తొలగించేందుకు పదార్థాలు గట్టిగా అంటిపెట్టుకొని ఉంటే వాటిని స్టీల్ లేదా ఐరన్ స్క్రాబ్‌ను ఉపయోగించకూడదు. దీని కోసం నైలాన్ స్క్రాబ్ మాత్రమే ఉపయో గించాలి. ఫలితంగా పాత్రలపై ఎలాంటి గీతాలు పడకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే స్టీల్ గిన్నెలను శుభ్రం చేసిన తర్వాత వాటిని మెత్తని వస్త్రంతో తుడుచుకొని కాసేపు ఆరబెట్టాలి.


**టొమాటో కెచప్‌తో..** కొన్ని పాత్రలకు అడుగు భాగంలో రాగి పూత ఉంటుంది. ఇలాంటి పాత్రలకు ఒక్కటే కొత్తగా ఉంటే సరిపోదు.. రాగి కోటింగ్ కూడా కొత్తదానిలా మెరవాలి. వంటింట్లో అందుబాటులో ఉండే టొమాటో కెచప్ ఉపయోగిస్తే సరి. రాగి కోటింగ్ ఉన్న ప్రాంతంలో కెచప్‌ని అప్లై చేసి పది నిమిషాలు అలానే వదిలేయాలి. ఆ తర్వాత స్క్రాబ్‌తో వాటిని శుభ్రం చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి.

**మాడిపోయినప్పుడు..** సాధారణంగా స్టీల్ పాత్రలు మాడిపోయినప్పుడు బ్రౌన్ కలర్‌లో మరకలు పడడమే కాకుండా అవి పాత్రకు చాలా గట్టిగా అతుక్కుని ఉంటాయి. ఇలాంటి వాటిని తొలగించాలంటే ముందుగా ఆ పాత్రలో నీళ్లు పోసి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత రెండు చెంచాల బేకింగ్ సోడా వేయాలి. ఇలా చేయడం వల్ల పాత్రకు అంటుకున్న పదార్థాల అవశేషాలు సులభంగా తొలగిపోతాయి. తర్వాత నైలాన్ స్క్రాబ్తో మాడిపోయిన మరకలన్నీ పూర్తిగా వదిలిపోతాయి.

**వెనిగర్‌తో...** పాత్రల్లో పాలు నీళ్లు ఎక్కువగా మరిగించినప్పుడు లేదా పాలు ఎక్కువగా చేరడం వల్ల అడుగుభాగం అట్టకట్టినట్లుగా తయారవుతుంది. ఇలాంటప్పుడు మూడువంతుల నీళ్లలో 1/3 వంతు వెనిగర్ కలిపి ఆ మిశ్రమాన్ని పాత్రలో పోయాలి. తర్వాత కాసేపు కదపకుండా పక్కన పెట్టాలి. కొద్దిసేపటి తర్వాత వేడినీళ్లతో ఆ పాత్రని శుభ్రం చేయడం ద్వారా అడుగుభాగంలో చేరిన ఖనిజాలను పూర్తిగా తొలగించవచ్చు.

# మొహాన్ని మెరిపిస్తాయి !

చర్మం ప్రకాశవంతంగా మారడానికి.. ముఖవర్చస్సు మరింతగా ఇనుమడించడానికి ఫేషియల్స్ వేసుకోవడం సహజం అయితే వాటితో పాటు అప్పుడప్పుడూ ఫేస్ పీల్స్ కూడా వేసుకుంటూ ఉండాలి. అయితే ఫేస్ పీల్స్ అనగానే.. పార్లర్‌కే వెళ్లక్కర్లేదు. ఇంట్లో లభ్యమయ్యే పదార్థాలను ఉపయోగించే అద్భుతమైన ఫేస్ పీల్స్ తయారుచేసుకుని, ముఖానికి వేసుకోవచ్చు. మరి, ఆ పదార్థాలేంటి తెలుసుకుందాం..



**కీరాదోస..** అరకప్పు కీరాదోస గుజ్జు తీసుకుని అందులో కోడిగుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇందులో ఉన్న కీరాదోస.. పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంతో పాటు ముడతలు, సన్నని గీతలు వంటివి కూడా తగ్గుముఖం పట్టేలా చేస్తుంది.

**పైనాపిల్ /బొప్పాయి..** అరకప్పు పైనాపిల్ ముక్కలు, పావు కప్పు బొప్పాయి ముక్కలు తీసుకుని మెత్తని పేస్టులా చేసుకోవాలి. తర్వాత అందులో అరచెంచా ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకుని 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో ఓసారి, చల్లని నీటితో మరోసారి ముఖాన్ని శుభ్రం చేసుకుని పొడి వస్త్రంతో తుడుచుకోవాలి.



**ఓట్స్‌తో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమానినన ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉండే బ్లాక్‌హెడ్స్ సులభంగా తొలగిపోతాయి.

**అవకాడోతో..** బాగా గిలక్కొట్టిన కోడిగుడ్డులోని తెల్లసొనలో మెత్తగా చేసుకున్న అరచెంచా అవకాడో, రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయాలి. 20 నిమిసాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మాస్క్ చర్మంలోని తేమని అధిక సమయ నిలిపి ఉంచడానికి బాగా తోడ్పడుతుంది. ఫేస్ పీల్స్ వేసుకున్న తర్వాత ఎండలోకి వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ విధగా రాసుకోవాలి. లేదంటే ట్యాన్ సమస్య బారిన పడే అవకాశాలు ఎక్కువ.

# పిలిస్తే పలికే జగన్నాథుడు



పాండవులను అవమానించాలనుకున్న దుర్యోధనుడు వారి వద్దకు దుర్వాసమునిని పంపాడు. శిష్యులతో సహా వెళ్లిని ముని తాము ఆకలితో వచ్చామని చెప్పాడు. అది విన్న ధర్మజుడు మీరాకతో మా పర్ణశాల పావనమైంది. స్నానంచేసి రండి, భోజనం సిద్ధం చేస్తా అన్నాడు. ఇందరికి ఎలా వడ్డిస్తాడో చూద్దాం అనుకున్నాడు దుర్వాసముని. అక్షయపాత్ర నుంచి రోజుకొక్కసారే ఆహారం లభిస్తుంది. ఇప్పుడేం చెయ్యాలి? అనుకుంది ద్రౌపది. భక్తితో కృష్ణుణ్ణి స్మరించి నిండుసభలో నన్ను దుశ్శాసనుడు అవమానించగా ఆదుకున్నావు! ఇప్పుడు మహర్షి గుణానికి అతిథ్యమివ్వడంలో భంగం కలగనివ్వకు కృష్ణ అంటూ వేడుకుంది. శ్రీకృష్ణుడు క్షణాల్లో ప్రత్యక్షమై, బాగా ఆకలిగా ఉంది. తినడానికి ఏమైనా ఇవ్వమ్మా అన్నాడు. నువ్వు కూడా నన్ను పరీక్షిస్తున్నావా? అంటూ బిక్కమొహం పెట్టి సమస్యను వివరించింది ద్రౌపది. కృష్ణుడు నవ్వి అక్షయపాత్రను తెమ్మని చెప్పాడు. అక్షయపాత్ర అడుగున అతుక్కుని ఉన్న మెతుకును చూపి దీనిని పెట్టామన్నాడు. ద్రౌపతి అలానే చేసింది. అది తిని, దుర్వాసుడు ఆశీర్వదించి వెళ్లాడు, దిగులుపడకు అన్నాడు. ముని బృందానికి అక్షయపాత్రలోంచి వడ్డించగా అందరూ తృప్తిగా తిన్నారు. కృష్ణుడి మహత్తుకు ద్రౌపదితో బాటు పాండవులంతా సంతోషించారు. భక్తుల పట్ల భగవంతుడికి ఎంత కరుణో చూడండి. పిలిచిన క్షణమే వచ్చి ఆదుకున్నాడు అన్నాడు దుర్వాసుడు తన శిష్యులతో.

ఆధ్యాత్మికం

# చక్కటి ప్రణాళిక అవసరం



పట్టు చిక్కాలంటే ప్రణాళిక అవసరం ఈ తరం మహిళలు ఇంటి నిర్వహణే కాదు ఆఫీసు బాధ్యతల్నీ ఆత్మవిశ్వాసంతో అందిపుచ్చుకుంటున్నారు. అయితే, ఇక్కడ రాణించాలంటే కొంత నేర్పరితనం, మరికొన్ని మెలకువలనూ అలవరుచుకోవాలి. అవేంటంటే..

- పనులు సమర్థంగా పూర్తి చేయాలంటే దాని మీద కచ్చితమైన అవగాహన ఉండాలి. అప్పుడే వాటిల్లో దేనికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలో అర్థమవుతుంది. చక్కటి ప్రణాళిక తెలుసుకోగలుగుతారు. పని ఒత్తిడిని తగ్గించుకోగలరు.
- . పని ప్రదేశంలో సానుకూల వాతావరణం లేకపోతే అది ఉత్పాదకత మీద ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. అందరినీ కలుపుకొని పోవడం, ఉద్యోగుల సమస్యలపైనా దృష్టిపెట్టడం, వెనకబడిన వారికి చేయూతనివ్వడం వంటివన్నీ మీకు బలాన్ని చేకూరుస్తాయి. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లో అయినా మీతో కలిసి పనిచేయడానికి వారూ ఆసక్తి చూపుతారు. ఆ బృంద స్ఫూర్తి కెరియర్‌లో ముందుకు వెళ్లేందుకు సాయం చేస్తుంది.
- అందరికీ అన్నీ తెలిసి ఉండాలనేం లేదు. కానీ, ఎప్పటికప్పుడు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మీ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా మరింత వేగంగా, సమర్థంగా పనిచేయొచ్చు. అనుభవజ్ఞుల సలహాలు, సూచనలను పాటించడం ద్వారా పనిని మెరుగుపరుచుకోవచ్చు.




# టి20 సిరీస్ ఇంగ్లండ్ కైవసం

## 3-0 తేడాతో వెస్టిండీస్ క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ మహిళా జట్టు కెప్టెన్ నాట్ స్కైవర్ బ్రంట్ నేతృత్వంలో కొత్త శకాన్ని ప్రారంభించింది, ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌ను టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో 3-0 తేడాతో ఓడించింది. చెల్మ్స్‌ఫోర్డ్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో 17 పరుగుల తేడాతో ఆతిథ్య ఇంగ్లాండ్ మహిళాజట్టు విజయం సాధించింది. దీంతో టీ 20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. 145 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, ఇంగ్లాండ్ హోవ్‌లో జరిగిన సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి వెళ్లడంతో వెస్టిండీస్ ఓదార్పుకరమైన విజయాన్ని సాధించే దిశగా సాగింది. అయితే, ఎడమచేతి వాటం స్పిన్నర్ లిన్సే స్మిత్ 17వ ఓవర్‌లో షబికా గజ్నబి మరియు జహ్జారా క్లాక్సన్‌లను వరుస బంతుల్లో అవుట్ చేయడం ద్వారా పతనానికి కారణమయింది, వెస్టిండీస్ 3 వికెట్లకు 109 పరుగులు చేయగా, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 127 పరుగులు చేయగలిగింది. వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ 54 బంతుల్లో 71 పరుగులు చేయడం మాత్రమే ఆ జట్టు బ్యాట్స్‌మెన్ నుండి వచ్చిన ఏకైక సహకారం. అయితే విజయానికి ఇంకా 32 పరుగులు అవసరమైన 18వ ఓవర్‌లో ఆమె అవుట్ కావడంతో వెస్టిండీస్ ఓటమి చెందాల్సి వచ్చింది. మిగిలిన రియాలియానా గ్రిమ్మండ్ (15), కియానా జోసెఫ్ (0), సైదా జేమ్స్ (7), షబికా గజ్నబి (14), జహ్జారా కాక్సన్ (0), అలియా అల్లీన్ (9), జానిల్లియా గ్లాస్గో (1), అఫీ ఫ్లెచర్ (6), మాండీమంగ్రూ (1) విఫలమయ్యారు. అంతకుముందు, బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ హీథర్ నైట్ అజేయంగా 66 పరుగులు మరియు స్కైవర్ బ్రంట్ 40 బంతుల్లో 37 పరుగులు చేయడంతో స్కోరు బోర్డు వేగంగా కదలింది. మిగిలిన ఇంగ్లండ్ బ్యాటర్లు డానివ్యాట్‌హాడ్జ్ (0), సోఫియా డంక్లీ (3), అమీజోన్స్ (22), అలిస్‌కాప్సే (4), ఎమిలీ అర్లోట్ (2) పరిమితమయ్యారు. అయితే 5ఓవర్లలో 2వికెట్లకు 21 పరుగులకు తగ్గించబడిన తర్వాత ఐదు వికెట్లకు 144 పరుగులు చేసి వెస్టిండీస్ లక్ష్యాన్ని సునాయాసంగా అధిగమించింది.





# నార్వే చెస్ ఓపెనర్‌లో.. గుకేష్‌పై కార్ల్‌సెన్ విజయం

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ ఓపెనర్‌లో ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ గుకేష్‌పై వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సెన్ విజయం సాధించాడు. తన ఎండ్‌గేమ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి, టోర్నమెంట్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న మ్యాచ్‌లో కార్ల్‌సెన్ మూడు కీలకమైన పాయింట్లను సాధించాడు. నార్వేలో మంగళవారం నాలుగు గంటలకు పైగా జరిగిన ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లో, గుకేష్ నార్వేజియన్ ఛాంపియన్‌ను ఒత్తిడిలో ఉంచాడు. కానీ ఒక కీలకమైన తప్పిదం అతని 55 ఎత్తుగడలలో ఓటమికి దారితీసింది. కార్ల్‌సెన్ విజయం అతన్ని అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ మరియు ప్రపంచ నంబర్ 2 హికారు నకమురాతో సంయుక్తంగా ఆధిక్యంలో ఉంచింది, అతను గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాను ఓడించాడు. ముఖ్యంగా, రెండవ భారతీయ ఆటగాడు ఎరిగైసి అర్జున్ చైనా నంబర్ 1 వీ యిపై ఆర్మగెడాన్ గేమ్‌లో రాణించాడు. ఈ టోర్నమెంట్ ఒక ప్రత్యేకమైన స్కోరింగ్ విధానాన్ని అనుసరిస్తుంది, ఇది క్లాసికల్ విజయానికి మూడు పాయింట్లు ఇస్తుంది. డ్రా అయితే, అదనపు పాయింట్ల కోసం తదుపరి ఆర్మగెడాన్ మ్యాచ్ ఆడతారు. ఈ సంవత్సరం లైనప్‌లో పురుషులు మరియు మహిళల విభాగాలలో అగ్రశ్రేణి ప్రతిభ ఉంది, చెస్‌లో లింగ సమానత్వాన్ని నొక్కి చెబుతుంది.

# ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో స్వైటెక్, అల్కరాస్ శుభారంభం

**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ 2025లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇగా స్వైటెక్, కార్లోస్ అల్కరాస్ శుభారంభం చేశారు. వరుసగా నాలుగో టైటిల్‌పై కన్నేసిన స్వైటెక్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో పోలెండ్ స్టార్ స్వైటెక్ 63, 63తో రెబెకా స్రాంకోవా (స్లొవేకియా)ను ఓడించింది. గంటా 24 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో స్వైటెక్ 25 విన్నర్స్ కొట్టడంతో పాటు 17 అనవసర తప్పిదాలు చేసింది. ఒక ఏస్ మాత్రమే కొట్టిన స్వైటెక్‌కు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. రెండో సెట్‌లో ప్రత్యర్థి రెబెకా 31 ఆధిక్యంలోకి వెళ్ళింది. అయితే స్వైటెక్ వెంటనే పుంజుకొని వరుసగా 10 పాయింట్లు, ఆ తర్వాత ఐదు గేమ్‌లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. ఫ్రెంచ్ ఓపెన్‌లో స్వైటెక్‌కు వరుసగా ఇది 22వ





విజయం. తదుపరి రౌండ్ లో స్వైటెక్ 2021 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ ఎమ్మా రాడుకానుతో తలపడుతుంది. ఇతర మహిళల సింగిల్స్ ఫలితాల్లో పౌలా బడోసా (స్పెయిన్) 6-7 (1/7), 6-1, 6-4 తేడాతో నవోమి ఒసాకా (జపాన్)ను ఓడించింది. ఎమ్మా రదుకాను (గ్రేట్ బ్రిటన్) 7-5, 4-6, 6-3 తేడాతో వాంగ్ జిన్యు (చైనా)పై, జెస్సికా బౌజాస్ మనీరో (స్పెయిన్) 6-0, 6-1 ఎమ్మా నావారో (అమెరికా)పై, బెర్నార్డా పెరా (అమెరికా) 6-4, 6-4 తేడాతో కరోలిన్ గార్సియాపై, కేటీ బౌల్టర్ (గ్రేట్ బ్రిటన్) 6-7 (47), 6-1, 6-1 తేడాతో కరోల్ మోనెట్ (ఫ్రాన్స్)పై విజయం సాధించారు. కాగా పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ 6-3, 6-4, 6-2తో ఇటలీ ప్లేయర్ జెపెరిపై విజయం సాధించాడు. 1 గంట 56 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అల్కరాస్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. అల్కరాస్ ఈ మ్యాచ్‌లో 31 విన్నర్స్, 3 ఏస్‌లు కొట్టి, 23 అనవసర లోపాలు మాత్రమే చేశాడు.




ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# గుల్వీర్‌కు స్వర్ణం

## సెబాస్టియన్‌కు కాంస్య పతకం

**న్యూఢిల్లీ:** 26వ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో గుల్వీర్ సింగ్ భారతదేశానికి తొలి బంగారు పతకాన్ని, సెర్విన్ సెబాస్టియన్ కాంస్య పతకం సాధించాడు. రిపబ్లిక్ ఆఫ్ కొరియాలోని గుమిలో మంగళవారం ప్రారంభమైన పురుషుల 10,000 మీటర్ల ఈవెంట్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. హరి చంద్ (1975) మరియు జి. లక్ష్మణన్ (2017) తర్వాత తాజాగా గుల్వీర్ సింగ్ నేతృత్వంలో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో పురుషుల 10,000 మీటర్ల పరుగులో భారతదేశం సాధించిన మూడవ స్వర్ణం ఇది కావడం విశేషం. జాతీయ రికార్డు హోల్డర్ (27:00.22) స్థిరంగా ప్రారంభించిన గుల్వీర్ రేసులో ఎక్కువ భాగం ఐదుగురు వ్యక్తులపై ఆధిక్యాన్ని కొనసాగాడు. చివరి ల్యాప్‌లో అతను బహ్రెయిన్‌కు చెందిన ఆల్బర్ట్ కిబిచి రాప్‌ను అధిగమించి ముందుకు దూసుకెళ్లాడు. కిబిచి రాప్‌పై 28:38.63 సమయంలో గమ్యాన్ని చేరుకుని ఆధిక్యంతో ముగించాడు.



అగ్రస్థానంలో ఉన్న భారతదేశానికి చెందిన సావన్ బర్వాల్ 28:50.53 సమయంతో నాల్గవ స్థానంలో నిలిచాడు. ఇది గుల్వీర్ సింగ్‌కు రెండవ ఆసియా ఛాంపియన్‌షిప్ పతకం కావడం గమనార్హం. అంతకు ముందు 2023 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో అతనికి 5000 మీటర్లకు సంబంధించిన పోటీలో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో సెర్విన్ సెబాస్టియన్ కాంస్య పతకం సాధించాడు. పురుషుల 20 కిలోమీటర్ల రేస్ వాక్ ఈవెంట్‌లో సెబాస్టియన్ ఈ పతకాన్ని దక్కించుకున్నాడు. చైనా మరియు జపాన్‌కు చెందిన అగ్రశ్రేణి అథ్లెట్లతో పోటీ పడిన సెబాస్టియన్ వ్యక్తిగత అత్యుత్తమ సమయాన్ని నమోదు చేశాడు. ఈ అనుభవజ్ఞుడైన అథ్లెట్ 1:21:13.60 సమయంలో రేసును పూర్తి చేసి, చైనాకు చెందిన వాంగ్ జావోజావో మరియు జపాన్‌కు చెందిన కెంటో యోషికావా కంటే వెనుకబడి ఉన్నాడు. ఈ ఘనత సెబాస్టియన్ వ్యక్తిగత బెస్ట్ 1:21:23 కి దగ్గరగా ఉంది, ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ జాతీయ క్రీడలలో అతను స్వర్ణం సాధించినప్పుడు అతను ఈ రికార్డును నెలకొల్పాడు. ఇక తోటి భారత అథ్లెట్ అమిత్ 1:22:14.30 సమయంలో రేసును ముగించి గౌరవప్రదమైన ఐదవ స్థానాన్ని పొందాడు.





# సింగపూర్ ఓపెన్‌లో.. భారత్‌కు మిశ్రమ ఫలితాలు

## రెండో రౌండ్‌లో సింధు, ప్రణయ్.. ఓడిన అన్మోల్, మాళవిక ఓటమి

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ టోర్నమెంట్ తొలిరౌండ్ పోరులో పివి సింధు, హెచ్ఎస్ ప్రణయ్ విజయం సాధించారు. టోర్నీలో భాగంగామంగళవారం జరిగిన ఓపెనర్‌లో వెన్ యు జాంగ్‌ను ఓడించి సింగపూర్ ఓపెన్ 2025 లో పివి సింధు రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత తన కెనడా ప్రత్యర్థిని సింగపూర్ ఇండోర్ స్టేడియంలో కేవలం 31 నిమిషాల్లో 21-14, 21-9 తేడాతో ఓడించింది. అలాగే పురుషుల సింగిల్స్‌లో హెచ్ఎస్ ప్రణయ్ డెన్మార్క్‌కు చెందిన రాస్మస్ గెమ్కేపై 19-21, 21-16, 21-14 తేడాతో విజయం సాధించి రౌండ్ ఆఫ్ 16 లోకి ప్రవేశించాడు. టోక్యో ఒలింపిక్ బంగారు పతక విజేత చెన్ యు ఫీతో జరిగిన తొలి రౌండ్‌లో అన్మోల్ ఖర్బ్ కఠినమైన డ్రాను ఎదుర్కొంది. ఆమె రెండవ గేమ్‌లో తీవ్రంగా పోరాడింది కానీ 11-21, 22-24 తేడాతో ఓడిపోయింది. ఇక మాళవిక బన్సోడ్ మొదటి గేమ్‌ను సుపానిద కతేథాంగ్‌తో తలపడింది, కానీ నిలదొక్కుకోలేకపోయింది, చివరికి 21-14, 18-21, 11-21 తేడాతో ఓడిపోయింది. మరో భారత్ అథ్లెట్ రక్షిత రామ్‌రాజ్‌ను 30 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో కోడై నరోకా 14-21, 8-21 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించింది. కాగా మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో జంట తొలి రౌండ్‌లోనే చైనాకు చెందిన చెంగ్ జింగ్-జాంగ్ చి చేతిలో 18-21, 13-21 తేడాతో ఓడిపోయారు. మరో భారత మిక్స్‌డ్ డబుల్స్ జట్టు ఆశిత్ సూర్య-అమృత ప్రముత్తేష్ జోడీ 11-21, 17-21తో జపాన్‌కు చెందిన యుచి షిమోగామి-సయాకా హోబారా చేతిలో ఓడిపోయింది. ప్రియాంషు రాజావత్ మరియు కిరణ్ జార్జ్ కూడా రెండో రౌండ్‌కు చేరుకోలేకపోయారు. కిరణ్ 19-21, 17-21 తేడాతో వెంగ్ హాంగ్ యాంగ్ చేతిలో వరుస గేమ్‌లలో ఓడిపోయాడు. ప్రియాంషు జపాన్‌కు చెందిన కొడై నరోకాపై మొదటి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు, కానీ నరోకా 14-21, 21-10, 21-14 తేడాతో విజయం సాధించాడు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 27:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో మన సూచీలు తీవ్ర ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1300 పాయింట్ల మేర లాభనష్టాల మధ్య చలించింది. ముఖ్యంగా ఆటో, ఐటీ, ఎఫ్ఎంసీజీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో సూచీల రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ మళ్లీ 24,850 స్థాయికి చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,038.20 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమై కాసేపటికే భారీ నష్టాల్లోకి జారుకుంది. కొద్దిసేపటికి లాభాల్లోకి వచ్చిన సూచీ 82,410.52 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మదుపర్లు ఆనందపడే లోపే మళ్లీ నష్టాల్లోకి వెళ్లిన సూచీ.. ఇంట్రాడేలో 81,121 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 624 పాయింట్ల నష్టంతో 81,551.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 174.95 పాయింట్ల నష్టంతో 24,826.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 27 పైసలు క్షీణించి 85.37గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, నెస్లే ఇండియా,



ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.87 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3294 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# 3వేల ఉద్యోగులకు వోల్వో ఉద్వాసన

**ముంబై, మే 27:** స్వీడన్‌కు చెందిన వోల్వో కార్స్ ఖర్చు ఆదా ప్రణాళికలో భాగంగా సుమారు 3వేల ఆఫీస్ ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. కంపెనీ పెరుగుతున్న ఖర్చులు, ఎలక్ట్రిక్ వాహనాల బలహీనమైన డిమాండ్, వాణిజ్య అనిశ్చితిని ఎదుర్కొంటున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్‌కు సంబంధించిన నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. కంపెనీ మాజీ సిఇఒ హకన్ శామ్యూల్సన్ తిరిగి వోల్వోకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన కొన్ని వారాల్లోనే ఈ మేరకు నిర్ణం తీసుకోవడం విశేషం. కంపెనీ చేసే దాదాపు 18 బిలియన్ స్వీడిష్ క్రౌన్లు అంటే దాదాపు 1.9 బిలియన్ డాలర్లు తగ్గించే ప్రణాళికలను సిఇఒ ఏప్రిల్‌లో ప్రకటించారు. అందుకు అనుగుణంగానే ప్రస్తుతం లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు కూడా తెలిపింది. కంపెనీ మొత్తం సిబ్బందిలో 40శాతం వాటా కలిగిన వైట్ కాలర్ ఉద్యోగులకు లేఆఫ్స్ ఇవ్వడం ద్వారా ఖర్చు తగ్గించుకోవాలని కంపెనీ యోచిస్తున్నట్లు పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థకు యూరప్‌లో 29వేల మంది,



ఆసియాలో 10వేల మంది, అమెరికాలో 3వేల మంది ఉద్యోగులు ఉన్నారు. తాజాగా ప్రకటించిన లేఆఫ్స్ రీసెర్చ్ హ్యూమన్ రిసోర్సెస్, కమ్యూనికేషన్ వంటి వివిధ విభాగాల్లో ఉంటాయని శామ్యూల్సన్ తెలిపారు. వోల్వో కార్ కొత్త ఫైనాన్స్ చీఫ్ ఫ్రెడ్రిక్ హాన్సన్ మాట్లాడు తూ, ఈ లేఆఫ్స్ వల్ల వ్యాపారం తాత్కాలికంగా ప్రభావితం చెందినా భవిష్యత్తులో మెరుగ్గా ఉంటుందని చెప్పారు. ఉద్యోగ తొలగింపులు ఎక్కువగా స్వీడన్‌లోని గోథెన్ బర్గ్‌లో ఉంటాయని చెప్పారు.

# ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్ల పతనం..

**ముంబై, మే 27:** విద్యుత్తు బస్సుల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో వీటి విలువ ఏకంగా 14 శాతం క్షీణించి రూ.1,160 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి కంపెనీకి వచ్చిన ఆర్డరు రద్దైన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. మార్కెట్ ప్రారంభంలో పెద్ద ఎత్తున నష్టపోయిన ఈషేర్లు ప్రస్తుతం కాస్త కోలుకున్నాయి. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ షేర్లు 6.42 శాతం నష్టంతో రూ.1,259 వద్ద ట్రేడయ్యాయి. కంపెనీకి ఇచ్చిన ఆర్డర్లను రద్దుచేసుకుంటున్నట్లు మహారాష్ట్ర రవాణామంత్రి ప్రతాప్ సర్నాయక్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. మే 22 నాటికి కంపెనీ 1000 బస్సులను డెలివరీ చేయాల్సి ఉండగా, ఒక్కటి కూడా అందించలేదన్నారు. అయితే ఆయన తన పోస్ట్‌లో కంపెనీ పేరు ప్రస్తావించలేదు. అధికారుల సూచన మేరకు 5,150 ఎలక్ట్రిక్ బస్సుల కోసం గతంలో ఇచ్చిన టెండర్‌ను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. **నష్టాల్లో ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేర్లు** ఇండిగో మాతృ సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌లో 3.4శాతం వాటాను ప్రమోటర్ రాకేశ్ గంగ్వాల్, అతని కుటుంబ ట్రస్ట్ రూ.6,831 కోట్లకు విక్రయించనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దాని షేర్లు క్షీణిస్తున్నాయి. 2 శాతం




నష్టంతో రూ.5,310 వద్ద ట్రేడయ్యాయి. అయితే, వాటా విక్రయాలకు సంబంధించి సంస్థ అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. బోరానా వేవ్స్ ఎంట్రీ గుజరాత్‌లోని ప్రముఖ టెక్స్‌టైల్ తయారీ సంస్థ బోరానా వీవ్స్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. 12.5 శాతం ప్రీమియంతో మార్కెట్లోకి అరంగేట్రం చేశాయి. ఇష్యూ ధర రూ.216తో పోలిస్తే ఎన్ఎస్ఈలో రూ.243 వద్ద ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. లిస్టింగ్ తర్వాత షేర్లు రాణిస్తున్నాయి.

# జియో ఫైనాన్షియల్ మ్యూచువల్ ఫండ్‌కు సెబి గ్రీన్‌సిగ్నల్

**ముంబై, మే 27:** దేశంలో మ్యూచువల్ ఫండ్ కార్యకలాపాలు నిర్వహించేందుకు తమ అనుబంధ సంస్థకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నుంచి అనుమతి లభించిందని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ మంగళవారం వెల్లడించింది. జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ పేరిట సేవలందించేందుకు అనుమతిచ్చింది. ఈ మేరకు సర్టిఫికేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్‌ను జారీ చేస్తున్నట్లు జియో బ్లాక్ రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ కంపెనీకి మే 26 సెబి లేఖ రాసినట్లు జేఎస్ఎఫ్ఎల్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. జియో ఫైనాన్షియల్, అమెరికాకు చెందిన బ్లాక్‌రాక్ కలిసి జియో బ్లాక్‌రాక్ అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, జియో బ్లాక్‌రాక్ ట్రస్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. తలో 50 శాతం వాటాతో ఈ జేవీని ఏర్పాటు చేశాయి. ఇరు సంస్థలు కలిసి మ్యూచువల్ ఫండ్ కంపెనీలో రూ.117 కోట్లు పెట్టుబడిగా పెడుతున్నట్లు జియో ఫైనాన్స్ ఈఏడాది జనవరిలో వెల్లడించింది. 2023 అక్టోబర్‌లోనే మ్యూచువల్ ఫండ్స్ బిజినెస్ నిర్వహణకు అనుమతికోరుతూ జియో ఫైనాన్షియల్, బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ కంపెనీ దరఖాస్తు చేశాయి. తాజాగా అనుమతులు లభించడంతో మ్యూచువల్ ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించడానికి మార్గం సుగమయింది.




# వాణిజ్యం


# స్విగ్గీ ఇకపై ఓన్లీ ఇన్‌స్టామార్ట్

**న్యూఢిల్లీ, మే 27:** స్విగ్గీ ఇన్‌స్టా మార్ట్ పేరు మారింది. ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీకి చెందిన ఈ క్విక్ కామర్స్ సంస్థ తనకంటూ ప్రత్యేక బ్రాండ్‌గా గుర్తింపు పొందే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తన మాతృ సంస్థ స్విగ్గీ పేరును తొలగించింది. మరో ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో ఇప్పటికే ఎటర్నల్‌గా పేరు మార్చుకున్న సంగతి తెలిసిందే. బ్లింకిట్ పేరిట క్విక్ కామర్స్‌ను, జొమాటో పేరుతో ఫుడ్ డెలివరీ సేవలను అందిస్తోంది. ఈ నేపథ్యంలో స్విగ్గీ నుంచి ఈ నిర్ణయం వెలువడింది. తమ ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని ఇన్‌స్టా మార్ట్ ఎప్పటికైనా అధిగమిస్తుందని స్విగ్గీ గ్రూప్ సీఈఓ శ్రీహర్ష మజేటి పలు సందర్భాల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఇన్‌స్టామార్ట్‌కంటూ ప్రత్యేక బ్రాండ్‌గా గుర్తింపు తీసుకురావాలని ఆ కంపెనీ భావిస్తోంది. తొలుత తమ యాప్‌లోనే ఇన్‌స్టామార్ట్ బటన్‌ను ప్రత్యేకంగా అందించిన స్విగ్గీ.. తర్వాత ఇన్‌స్టామార్ట్ కోసం ప్రత్యేకంగా స్టాండలోన్ యాప్‌ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. తాజా మార్పులో భాగంగా ఇన్‌స్టామార్ట్ కొత్త లోగోను ఆవిష్కరించింది. పేరులో స్విగ్గీని తొలగించినప్పటికీ.. స్విగ్గీ ఎస్‌పిన్ ఐకాన్‌ను మాత్రం కొనసాగించింది. విజువల్‌గానే ఈ మార్పు అని, తర్వాత స్విగ్గీ నమ్మకం అలానే కొనసాగుతుందని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. యాప్‌లో లోగోను మార్చిన ఆ కంపెనీ.. ప్యాకింగ్, డెలివరీ బ్యాగ్, కమ్యూనికేషన్, క్యాంపెయిన్ వంటి విషయాల్లో త్వరలో ఈ మార్పు కనిపిస్తుందని చెప్పింది.




# ఫ్లిప్‌కార్ట్‌లో 5వేల కొలువులు

**వాషింగ్టన్, మే 27:** వాల్‌మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ పెద్ద ఎత్తున నియామకాలు చేపట్టనుంది. ఈ ఏడాది 5,000 మందిని నియమించుకొనేందుకు సిద్ధమవుతోంది. క్విక్ కామర్స్, ఫిన్‌టెక్, కృత్రిమ మేధ రంగాల్లో విస్తరణపై దృష్టి సారించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా కంపెనీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్లిప్‌కార్ట్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ సీమా నాయర్ ఈ నియామక ప్రణాళికలను ప్రకటించారు. మినిట్స్ పేరిట క్విక్ కామర్స్ సేవలు అందిస్తున్న ఫ్లిప్‌కార్ట్ తన వ్యాపారాన్ని వేగంగా విస్తరిస్తోంది. దీని ద్వారా వినియోగదారులకు వేగవంతమైన డెలివరీ సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ పేమెంట్స్ జరిపేందుకు సూపర్.మనీ పేరుతో తీసుకొచ్చిన అప్లికేషన్‌పై దృష్టి సారించింది. ఈ విభాగాల్లో డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నూతన నియామకాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఈ చర్య కంపెనీ అభివృద్ధికి దోహదం చేస్తుందని భావిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ సంస్థ భారత మార్కెట్లో తన స్థానాన్ని బలోపేతం చేసుకొనేందుకు వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తోంది. ఫ్యాషన్ రంగంలోనూ తన సత్తా చాటుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లోనూ దూకుడుగా పెట్టుబడుల్ని పెడుతోంది. ఈ ఏడాదిలో ఎఐపై పెట్టుబడులు ఆరు రెట్లు పెరిగాయి. మరోవైపు పబ్లిక్ ఇష్యూ కోసం సిద్ధమవుతున్న ఫ్లిప్‌కార్ట్ తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించాలని భావిస్తోంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.